అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్లు కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885


# తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక


B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, వీడియో ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



హైదరాబాద్ సంపుటి:05 సంచిక :268 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ బుధవారం- 08 - ఏప్రిల్ - 2026


## తిరుమలలో తగ్గిన భక్తుల రద్దీ... శ్రీవారి సర్వదర్శనానికి 6 గంటలే!



ముందు రోజుతో పోలిస్తే రద్దీ కాస్త తగ్గడంతో భక్తులు త్వరగా స్వామివారిని దర్శించుకోగలుగుతున్నారు.

ఒక్కరోజే శ్రీవారి హుండీకి కానుకల రూపంలో రూ. 4.75 కోట్ల ఆదాయం వచ్చినట్లు అధికారులు ప్రకటించారు.

తిరుమల పుణ్యక్షేత్రంలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. శ్రీవారి సర్వదర్శనానికి కేవలం 6 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు. ముందు రోజుతో పోలిస్తే రద్దీ కాస్త తగ్గడంతో భక్తులు త్వరగా స్వామివారిని దర్శించుకోగలుగుతున్నారు. టీటీడీ వెల్లడించిన వివరాల ప్రకారం, నిన్న సోమవారం (ఏప్రిల్ 6) శ్రీ వేంకటేశ్వర స్వామిని మొత్తం 77,294 మంది భక్తులు దర్శించుకున్నారు. మిగతా..2లో

## హైదరాబాద్‌లో రూ.64.35 లక్షల డ్రగ్స్ స్వాధీనం



హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో భారీ మొత్తంలో డ్రగ్స్ పట్టుకున్నారు. చిలకలగూడ, ఆదిభట్ల, సనత్ నగర్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి, రూ.64.35 లక్షల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసు వివరాలను టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో డ్రగ్స్‌తో పాటు రూ.50,000 నగదు, ద్విచక్ర వాతహనం, మొబైల్ ఫోన్లను సీజ్ చేసినట్లు తెలిపారు. నిందితులు గతంలో ఉద్యోగాలు చేశారని, ఆ తర్వాత టైల్స్ వ్యాపారం నిర్వహించినట్లు చెప్పారు. ఈ వ్యాపారంలో నష్టం రావడంతో ఆ తర్వాత డ్రగ్స్ వ్యాపారంలోకి వచ్చారని చెప్పారు.

### మళ్లీ అధికారంలోకి రావాలంటే..

## సైనికుల్లా పని చేయాలి




- తెలంగాణలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే సైనికుల్లా పని చేయాలని పార్టీ కార్యకర్తలకు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు.
- తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీలు అధికారంలోకి రావని ఆయన జోస్యం చెప్పారు.
- బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కావాలని బావా బామ్మర్దులు హరీశ్ రావు, కేటీఆర్ కొట్లాడుకుంటున్నారని

### మీ డాష్ కామెంట్‌కు

# నేను రాష్ కామెంట్ చేయబోను

### పినరయి విజయన్ కు రేవంత్ రెడ్డి కౌంటర్

- “మీ డాష్ కామెంట్‌కు నేను రాష్ కామెంట్ చేయబోను“ అంటూ చురక అంటించిన ఆయన, మీరు మా రాష్ట్రానికి వచ్చినప్పుడు అతిథికి ఇవ్వాల్సిన పూర్తి గౌరవం ఇస్తానని హామీ ఇచ్చారు.
- తమ ప్రభుత్వ పనితీరును కొత్త గణాంకాలతో అంచనా వేయాలని ఆయన సవాలు విసిరారు.
- ‘తెలంగాణ రైజింగ్‘ తమ లక్ష్యమని రేవంత్ పేర్కొన్నారు. దశాబ్దంలో రాష్ట్రాన్ని ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే ధ్యేయమన్నారు.




హైదరాబాద్: తెలంగాణ, కేరళ రాష్ట్రాల మధ్య అభివృద్ధిపై మొదలైన మాటల యుద్ధం మరింత ముదిరింది. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఘాటైన పదజాలంతో, స్పష్టమైన గణాంకాలతో బదులిస్తూ ఒక బహిరంగ లేఖ రాశారు. తాను గౌరవప్రదంగా విమర్శలు చేసినప్పటికీ, విజయన్ మాత్రం అమర్యాదకరమైన భాషను ఉపయోగించారని రేవంత్ ఆక్షేపించారు. “మీ డాష్ కామెంట్‌కు నేను రాష్ కామెంట్ చేయబోను“ అంటూ చురక అంటించిన ఆయన, మీరు మా రాష్ట్రానికి వచ్చినప్పుడు అతిథికి ఇవ్వాల్సిన పూర్తి గౌరవం ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు, ఇదే నా చివరి స్పందన అంటూ రేవంత్ రెడ్డి తన లేఖను ఎక్స్ లో పంచుకున్నారు.

**పాత లెక్కలు కాదు... కొత్తవి చూడండి**

తెలంగాణ ప్రస్తుత పనితీరుపై తీర్పు ఇవ్వడానికి పినరయి విజయన్ 2023-24 నాటి నీతి ఆయోగ్ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సూచీని ఉటంకించడంపై

### బీఆర్ఎస్ నేతలను నిర్బంధించడంపై

## కేటీఆర్ ఫైర్..

- తమకు అరెస్టులు కొత్త కాదని వ్యాఖ్య!
- బీఆర్ఎస్ నేతల అరెస్టులు, గృహనిర్బంధాలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.
- “అరెస్టులు, జైళ్లు, అక్రమ కేసులు బీఆర్ఎస్ నాయకులకు కొత్తేమీ కాదు. తెలంగాణ ఉద్యమ కాలం నుండి ఇలాంటి ఎన్నో ఆంక్షలను ఎదుర్కొన్నాం.



హైదరాబాద్: పరిగి భూసేకరణ బాధితులను పరామర్శించేందుకు వెళు న్న బీఆర్ఎస్ నేతల అరెస్టులు, గృహనిర్బంధాలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను ఆయన ‘పిరికిపంద చర్యలు‘గా అభివర్ణించారు. పరిగి నియోజకవర్గంలో తమ భూములను కాపాడుకోవడానికి పోరాడుతున్న రైతులకు మద్దతు తెలపడం నేరమా? అని కేటీఆర్ ప్రశ్నించారు. మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రా రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మహేశ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ వంటి నేతలను మిగతా..2లో

### ఓటర్ల జాబితా నుంచి పేర్లను

## తలలో ‘పేలు‘ మాదిరిగా ఏరిపారేశారు

- మతువా, మైనారిటీలకు చెందిన ఓట్లను ఈసీ తొలగించింది
- సుప్రీంకోర్టులో వాదనలు వినిపించడంతో 32 లక్షల పేర్లను తిరిగి జాబితాలో చేర్చింది
- బంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ కీలక వ్యాఖ్యలు



ఢిల్లి : ఓట్ల తొలగింపుపై బంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ తీవ్రస్థాయిలో స్పందించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐఆర్) తర్వాత మతువా, మైనారిటీలకు చెందిన ఓట్లను ఈసీ తొలగించిందని ఆరోపించారు. ముర్షిదాబాద్, మాల్దా, ఉత్తర దినాజ్‌పూర్ వంటి గణనీయమైన మైనారిటీ జనాభా ఉన్న జిల్లాల్లో ఓటర్ల జాబితా నుంచి పేర్లను తలలో పేల మాదిరిగా ఏరివేస్తున్నారని మమతా ఆరోపించారు. అయితే, ఓటరు జాబితా నుంచి పేర్లు తొలగించిన వారి పక్షాన టీఎంసీ న్యాయ పోరాటం చేస్తుందని ఆమె తెలిపారు. ఈ విషయంపై తాము సుప్రీంకోర్టులో బలంగా వాదనలు వినిపించడంతో దాదాపు 32 లక్షల పేర్లను ఈసీ ఓటరు జాబితాలో తిరిగి చేర్చిందని చెప్పారు. అలాగే, జాబితాలో పేర్లు లేని వారు ట్రిబ్యునల్ ఎదుట హాజరవ్వాలని సూచించారు. మిగతా..2లో

### బంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలుసు




- పాకిస్థాన్ రెండు భాగాలుగా విడిపోయినప్పుడు వారు పర్యవసానాలను అనుభవించారని రాజ్ నాథ్ ఎద్దేవా
- రెండు పొరుగుదేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచే ప్రకటనలు చేయవద్దని ఇస్లామాబాద్‌కు వార్నింగ్

ఢిల్లి : కోల్‌కతాపై దాడి చేస్తామంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ కు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పాకిస్థాన్ రెండు భాగాలుగా విడిపోయినప్పుడు

### రాహుల్ బాబా విను- బీజేపీ అధికారంలోకి రాగానే

## దేశం నుంచి చొరబాటుదారులను వెనక్కి పంపిస్తాం: అమిత్ షా

- బంగాల్ , అసోం, త్రిపురల్లో చొరబాటుదారులు పెరిగేందుకు కాంగ్రెస్ సహకారం
- బీజేపీ అధికారంలోకి రాగానే వాళ్లను పంపించేస్తాం- స్పష్టం చేసిన అమిత్ షా



ఢిల్లి : అసోం ఎన్నికల ప్రచారంలో ఉన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కాంగ్రెస్ పై, రాహుల్ గాంధీపై విమర్శల వర్షం కురిపించారు. అసోంను చొరబాటుదారుల ఆధిపత్య ప్రాంతంగా మారనివ్వమని ఆయన తేల్చిచెప్పారు. అసోంలోని పథర్‌కండిలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న అమిత్ షా, ప్రతిపక్షాలపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. “రాహుల్ బాబా ఇది స్పష్టంగా విను. అసోంను చొరబాటుదారుల అడ్డాగా మారనివ్వం. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం విపక్షాలు ఇన్నాళ్లు చొరబాటుదారుల పట్ల ఉదాసీనంగా ఉన్నాయి. ఇప్పటికే చొరబాటుదారులను గుర్తించాం. బీజేపీ అధికారంలోకి రాగానే వారిని ఒక్కొక్కరిగా ఏరిపారేస్తాం.“

– అమిత్ షా, కేంద్ర హోంమంత్రి

**చొరబాటుదారులకు కాంగ్రెస్ రక్షణ!**

‘సీఏఏ గురించి మాట్లాడినప్పుడల్లా కాంగ్రెస్ అడ్డుకుంటోంది. కుట్రపూరితంగా ఈ ప్రాంతాన్ని చొరబాటు దారుల జోన్ గా మార్చాలని వారు చూశారు. 1950 నాటి వలసదారుల బహిష్కరణ చట్టాన్ని రద్దు చేసి, 1983లో ఐఎండీటీ చట్టాన్ని తీసుకువచ్చారు. తద్వారా చొరబాటు దారులకు రక్షణ కల్పించారు. అసోం, బంగాల్, త్రిపురల్లో బీజేపీ-ఎన్ డీఏ ప్రభుత్వాలు ఉంటేనే ఈ అక్రమ చొరబాటులు పూర్తిగా ఆగుతాయి. మిగతా..2లో

### దాడులు చేసి మీడియాను బెదిరించాలనుకోవడం సరైంది కాదు..





- హైదరాబాద్‌లో ఏబీఎన్- ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ నేతలు దాడి ప్రయత్నాన్ని మంత్రి టీజీ భరత్, ఎంపీలు సానా సతీశ్, విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ తీవ్రంగా ఖండించారు.
- వైసీపీ నేతలు ఇప్పటికైనా వారి తీరు మార్చుకోవాలని హితవు పలికారు.

అమరావతి, విశాఖపట్నం, ఢిల్లీ, ఏప్రిల్ : హైదరాబాద్‌లో ఏబీఎన్- ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ నేతల దాడి ప్రయత్నాన్ని మంత్రి టీజీ భరత్, ఎంపీలు సానా సతీశ్, విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ తీవ్రంగా ఖండించారు. వైసీపీ నేతలు ఇప్పటికైనా వారి తీరు మార్చుకోవాలని హితవు పలికారు.

### 31 ప్రాజెక్టులకు SIPB ఆమోదం - అమరావతి క్వాంటం వ్యాలీలో

## 3 సంస్థల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

- ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో 16వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం
- రూ.39,436 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం
- ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా 1,11,278 మందికి ఉద్యోగ అవకాశాలు



అమరావతి : రాష్ట్రంలో రూ. 39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టుల ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 16వ పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా 1,11,278 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. అమరావతి క్వాంటం వ్యాలీలో 3 సంస్థల ఏర్పాటుకు ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా రాయలసీమను తీర్చిదిద్దాలని సీఎం ఆదేశించారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ట్రాన్స్‌మిషన్ లైన్స్ ఉండాలని సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 325 గిగావాట్ల సౌరవిద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఉత్పత్తి అయిన విద్యుత్ ను స్టేట్ గ్రిడ్, సెంట్రల్ గ్రిడ్ కు కనెక్ట్ చేసేలా చూడాలని మంత్రి లోకేశ్ సూచించారు. ప్రస్తుతం రాజస్థాన్ లో సౌర విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్నా పూర్తి స్థాయిలో వినియోగించుకోలేని పరిస్థితి ఉందని, అలాంటి పరిస్థితి తలెత్తకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేసుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో కంజ్యూమర్ ప్రొడక్ట్స్ తయారీలో ఏపీ కీలకంగా మారాలని ముఖ్యమంత్రి సూచించారు. మిగతా..2లో

### ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు

## 100 రోజుల పాటు ‘జల సంరక్షణ‘ డ్రైవ్‘




- ★ విజయవాడ కానూరులో గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రత్యేక కార్యశాల
- ★ ముఖ్య అతిథిగా హాజరైన ఉప ముఖ్యమంత్రి - అనంతపురం కలెక్టర్‌పై ప్రశంసల జల్లు
- ★ 20 వేల బోరుబావుల రీఛార్జ్ అద్భుతమన్న పవన్

అమరావతి : “నీరు లేనిదే జీవం లేదు. జల వనరులను కాపాడుకోవడం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు. అది మనందరి సామాజిక బాధ్యత“ అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. నీటి సంరక్షణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇవాళ్టి నుంచి జులై 14 వరకు 100 రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్‌ను చేపడుతున్నట్లు ఆయన ప్రకటించారు. గ్రామీణ తాగునీటి వ్యవస్థలపై అధికారులకు ఆయన కీలక దిశానిర్దేశం చేశారు. కానూరులో కీలక వర్క్‌షాప్ : విజయవాడ నగర శివారు కానూరులో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్ మెంట్

## మొదటి పేజి తరువాయి

## మీ డాష్ కామెంట్‌కు నేను రాష్ కామెంట్ చేయబోను

రేవంత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ సూచీ పదేళ్ల బీఆర్ఎస్-బీజేపీ పాలన చివరి రోజులను ప్రతిబింబిస్తుందని, 28 నెలల క్రితం 2023 డిసెంబరులో ఆ పాలన ముగిసిందని గుర్తుచేశారు. తమ ప్రభుత్వ పనితీరును కొత్త గణాంకాలతో అంచనా వేయాలని ఆయన సవాలు విసిరారు. “2024-25 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ జీఎస్‌డీపీ రూ. 16.12 లక్షల కోట్లకు చేరింది. జాతీయ సగటు 9.9 శాతం ఉండగా, తెలంగాణ వృద్ధి రేటు 10.1 శాతంగా నమోదైంది. ఆర్బీఐ స్టాటిస్టిక్స్ 2024-25 నివేదిక ప్రకారం, రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 3.87 లక్షలకు పెరిగింది. ఈ విషయంలో కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, చివరకు కేరళను కూడా అధిగమించి దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది“ అని రేవంత్ రెడ్డి తన లేఖలో స్పష్టంగా వివరించారు. కేరళ సాధించిన విజయాలు కొన్ని దశాబ్దాల కృషి ఫలితమని అంగీకరిస్తూనే, ప్రత్యేకంగా విజయన్ హయాంలో ఏం జరిగిందో అక్కడి ప్రజలకు వివరించాలని హితవు పలికారు.

### పేదరిక నిర్మూలన, అవినీతిపై సూటి ప్రశ్నలు

2025 చివరి నాటికి కేరళ తీవ్ర పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించిన తొలి రాష్ట్రంగా అవతరిస్తుందని విజయన్ చేసిన ప్రకటనను రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. “ఇప్పుడు ఏప్రిల్ 2026 నడుస్తోంది. ఇంకా 64,006 కుటుంబాలకు మైక్రో-ప్లాన్‌లు అందుతున్నాయని మీరే లేఖలో చెబుతున్నారు. మరి తీవ్ర పేదరికం నిజంగా నిర్మూలించబడిందా? నవంబర్ 1, 2025 నాటి మీ ప్రకటనను ఏదైనా స్వతంత్ర సంస్థ ధృవీకరించిందా?“ అని నిలదీశారు. నీతి ఆయోగ్ అవినీతి ర్యాంకింగ్స్‌ను తాను గౌరవిస్తానని, కానీ కేరళ నిజంగానే అవినీతి రహిత రాష్ట్రమైతే ముఖ్యమంత్రి కార్యాలయంతో సంబంధాలున్నాయని ఆరోపణలు ఎదుర్కొంటున్న గోల్డ్ స్మగ్లింగ్ కేసు ఎందుకు పరిష్కారం కాలేదని ప్రశ్నించారు. అలాగే, శబరిమల అయ్యప్ప ఆలయం నుంచి మాయమైనట్లు ఆరోపణలున్న 4.5 కిలోల బంగారం లెక్క తేలలేదని గుర్తుచేశారు.

### మాది ‘తెలంగాణ రైజింగ్‘ విజన్

తమ ప్రభుత్వ దార్శనికతను వివరిస్తూ.. ‘తెలంగాణ రైజింగ్‘ తమ లక్ష్యమని రేవంత్ పేర్కొన్నారు. దశాబ్దంలో రాష్ట్రాన్ని ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే ధ్యేయమన్నారు. హైదరాబాద్ సమీపంలో ‘ఫ్యూచర్ సిటీ‘, జహీరాబాద్‌లో ‘నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్‘ ఈ లక్ష్య సాధనకు మూలస్తంభాలుగా నిలుస్తాయని తెలిపారు. కేరళలో రాబోయే కొత్త ప్రభుత్వం ‘నవ కేరళం‘ విజన్‌ను అమలు చేస్తుందని తాను విశ్వసిస్తున్నానని, త్వరలోనే అక్కడి ప్రజలు సరైన నిర్ణయం తీసుకుంటారంటూ విజయన్‌కు చురకలు అంటించారు.

## తిరుమలలో తగ్గిన భక్తుల రద్దీ...

## శ్రీవారి సర్వదర్శనానికి 6 గంటలే!

వీరిలో 26,796 మంది తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఒక్కరోజే శ్రీవారి హుండీకి కానుకల రూపంలో రూ. 4.75 కోట్ల ఆదాయం వచ్చినట్లు అధికారులు ప్రకటించారు. ప్రస్తుతం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 7 కంపార్ట్‌మెంట్లలో భక్తులు స్వామివారి దర్శనం కోసం వేచి ఉన్నారు. టైమ్‌స్లాట్ టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు దర్శనానికి సుమారు 6 గంటల సమయం పడుతుందని అంచనా వేస్తున్నారు. రద్దీ తగ్గడంతో సామాన్య భక్తులకు దర్శనం వేగంగా జరుగుతోంది

## బీఆర్ఎస్ నేతలను నిర్బంధించడంపై కేటీఆర్ ఫైర్..

అక్రమంగా నిర్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన అన్నారు. రైతుల ఆవేదనను వినాల్సింది పోయి, వారికి మద్దతుగా వస్తున్న విపక్ష నేతలపై ఆంక్షలు విధించడం ద్వారా ప్రభుత్వం తన బలహీనతను బయటపెట్టుకుంటోందని కేటీఆర్ విమర్శించారు. “అరెస్టులు, జైళ్లు, అక్రమ కేసులు బీఆర్ఎస్ నాయకులకు కొత్తేమీ కాదు. తెలంగాణ ఉద్యమ కాలం నుండి ఇలాంటి ఎన్నో ఆంక్షలను ఎదుర్కొన్నాం. ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలబడతాం“ అని స్పష్టం చేశారు. పరిగిలో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రైతుల అనుమతి లేకుండా సాగిస్తున్న బలవంతపు భూసేకరణను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ ఎంతటి పోరాటానికైనా సిద్ధమని, బాధితులకు అండగా ఉంటామని చెప్పారు. అక్రమంగా నిర్బంధించిన నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## మళ్లీ అధికారంలోకి రావాలంటే..

## సైనికుల్లా పని చేయాలి

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 07: తెలంగాణలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే సైనికుల్లా పని చేయాలని పార్టీ కార్యకర్తలకు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీలు అధికారంలోకి రావని ఆయన జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కావాలని బావా బామ్మర్దులు హరీశ్ రావు, కేటీఆర్ కొట్లాడుకుంటున్నారని విమర్శించారు. మంగళవారం నాగర్ కర్నూల్‌లో కొత్తగా ఏర్పాటైన జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పేదలకు చేసింది ఏమి లేదన్నారు. అలాంటి పార్టీ రాష్ట్రంలో ఎలా అధికారంలోకి వస్తుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ గుండెకాయ గ్రామాల్లో ఉందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గ్రామాల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండంటూ కేడర్‌కు ఈ సందర్భంగా ఆయన సూచించారు. కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా పని చేసే కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని కేడర్‌కు స్పష్టం చేశారు. పార్టీలో అందరికీ అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి.. లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని కేంద్రాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ.. తన పాదయాత్రలో అన్ని విషయాలను తెలుసుకున్నారని వివరించారు. అందుకే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని పీసీసీ చీఫ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి రేషన్ కార్డు మంజూరు చేశామని టీ పీసీసీ చీఫ్ చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళు, సన్న బియ్యం, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందన్నారు. పార్టీ అగ్రనేత సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో ఎన్ని నిధులు ఇచ్చారు? ఎన్ని నియామకాలు చేశారు? అంటూ ఆ పార్టీ నేతలకు టీ పీసీసీ చీఫ్ సూటిగా ప్రశ్నలు సంధించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్లు అప్పులు చేసి పోయిందని.. ఆ అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం తీరుస్తుందని ఆయన తెలిపారు. ఇచ్చిన హామీలను సైతం కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు రాజేశ్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సావర్కర్, కార్యదర్శి వంశీ చంద్ రెడ్డితోపాటు పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాడులు చేసి మీడియాను బెదిరించాలనుకోవడం సరైంది కాదు.. వైసీపీపై మంత్రి టీజీ భరత్ ధ్వజం



హైదరాబాద్‌లో ఏబీఎన్-ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ నేతల దాడిని ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా తీవ్రంగా ఖండించారు. వార్తలు నచ్చకపోతే ప్రజాస్వామ్య పద్ధతిలో ఎదుర్కోవాలని అన్నారు. దాడులు చేసి మీడియాను బెదిరించాలనుకోవడం సరైంది కాదని చెప్పుకొచ్చారు. వైసీపీ నాయకులు ఇకనైనా ధోరణి మార్చుకోవాలని హితవు పలికారు.

### నిజాన్ని నిర్భయంగా చెబుతున్నందుకే ఏబీఎన్‌పై దాడులు: ఎంపీ సానా సతీశ్

హైదరాబాద్‌లోని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ శ్రేణులు దాడి చేయడం దుర్మార్గమని టీడీపీ ఎంపీ సానా సతీశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో సానా సతీశ్ మీడియాతో మాట్లాడారు. పత్రికా స్వేచ్ఛపై దాడి.. ఏబీఎన్ ఆఫీస్‌పై గూండాగిరీని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులే దగ్గరుండి రౌడీ మూకలతో దాడులు చేయించడం సిగ్గుచేటన్నారు. నిజాన్ని నిర్భయంగా చెబుతున్నందుకే ఆంధ్రజ్యోతిని లక్ష్యంగా చేసుకొని వైసీపీ నేతలు దాడులకు తెగబడ్డారని ఆగ్రహించారు. అమరావతి కుట్రలను ఆధారాలతో ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక భౌతిక దాడులు చేస్తారా అని ఫైర్ అయ్యారు. ఏబీఎన్ ఎండీ వేమూరి రాధాకృష్ణకి అండగా ప్రజాస్వామ్యవాదులంతా ఉన్నారని.. ఎన్ని అణిచివేతలు ఉన్నా నిజం ఆగదని అన్నారు. ప్రజాస్వామ్యంలో గూండాగిరీకి తావులేదని.. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పత్రికా స్వేచ్ఛను హరిస్తున్న వైసీపీ.. భౌతిక దాడులతో నిజాలను అణచివేయలేరని ఎంపీ సానా సతీశ్ హెచ్చరించారు.

### వైసీపీ నేతలు ఇప్పటికైనా మారాలి: ఎంపీ శ్రీభరత్

జగన్ అండ్ కోపై తెలుగుదేశం విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఏబీఎన్- ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ నేతల దాడిని తీవ్రంగా ఖండించారు. ఈరోజు విశాఖపట్నంలో మీడియాతో ఎంపీ శ్రీభరత్ మాట్లాడారు. 39 శాతం ఓటు బ్యాంకు ఉండి, ప్రతిపక్షమని చెప్పుకునే వైసీపీ నేతలు ఇలాగే మాట్లాడితే ప్రజలు హర్షించరని అన్నారు. వైసీపీ నేతలు ఇప్పటికైనా మారాలని హితవు పలికారు. మొన్న ఏపీలో ఆపహాస్యం అయ్యారని, ఇప్పుడు దేశ వ్యాప్తంగా జగన్ అండ్ కో అపహాస్యం అయ్యారని ఎంపీ శ్రీభరత్ ఎద్దేవా చేశారు.

## 31 ప్రాజెక్టులకు SIPB ఆమోదం - అమరావతి క్వాంటం వ్యాలీలో 3 సంస్థల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

### మొదటి పేజి తరువాయి

శ్రీసిటీ, కొప్పర్తి, అనంతపురంలలో ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్ పరిశ్రమలు ఏర్పాటు అయ్యేలా పెట్టుబడుల్ని ఆకర్షించాలన్నారు. రాష్ట్రంలో జీసీసీల ఏర్పాటుపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. ఏపీ జీసీసీలకు కేంద్రంగా మారాలన్నారు. వ్యవసాయం, ఉద్యాన, ఆక్వా కల్చర్ రంగాల్లో వస్తున్న వ్యర్థాలను సద్వినియోగం చేసుకునేలా ప్రాజెక్టులను ఆహ్వానించాలని స్పష్టం చేశారు. ఈ రంగాల్లో కాలుష్య కారకాలు లేకుండా ఇథనాల్ తరహా బై ప్రొడక్టులు వచ్చేలా చూడాలని దీనికి సంబంధించిన అంశాలపై అధ్యయనం చేయాలన్నారు. దీనిపై కేంద్రం నుంచి సహకారం కూడా తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో వివిధ పెట్టుబడి ప్రతిపాదనలతో వస్తున్న పరిశ్రమల్లో ఆధునిక భద్రతా ప్రమాణాలను ఏర్పాటు చేసుకోవటంపై కూడా దృష్టి సారించాలని చంద్రబాబు సూచించారు. ప్రమాణాలను పాటించే విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదు: భవిష్యత్తులో ఉత్పన్నమయ్యే ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేలా ఈ సేఫ్టీ స్టాండర్డ్స్ ను నిర్దేశించాలన్నారు. ఫార్మా, స్టీల్, గ్రీన్ ఎనర్జీ, బీఈఎస్ లాంటి ప్రాజెక్టులు ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో భద్రతా ప్రమాణాలపై ప్రత్యేకంగా ఓ ఎస్‌ఓపీని సిద్ధం చేయాలని సూచించారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ నిబంధనలకు అనుగుణంగా ఈ భద్రతా ప్రమాణాలను పారిశ్రామిక యూనిట్లు కలిగి ఉండాలని తేల్చి చెప్పారు. ఇటీవల రాష్ట్రంలోని బాణసంచా తయారీ యూనిట్లలో జరిగిన ప్రమాదాల



నేపథ్యంలో ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. బాణసంచా తయారీ యూనిట్లు, మిల్క్ డెయిరీలు లాంటి అంశాల్లో ఉల్లంఘనలు లేకుండా ప్రామాణిక విధానాలు జారీ చేయాలని సూచించారు. నిర్దేశిత ప్రమణాలను పాటించే విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అమరావతి క్వాంటం టవర్స్ ను త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. భూములు కేటాయించిన పర్యాటక ప్రాజెక్టులు నిర్దేశిత గడువులోగా కార్యకలాపాలు ప్రారంభించేలా చూడాలని ఈ విషయంలో ఎలాంటి మినహాయింపు లేదన్నారు. ఐటీ, ఈ అండ్ సీ : మొత్తం 11 పెట్టుబడులు రూ.18,210.36 కోట్ల పెట్టుబడులు, 36,411 ఉద్యోగాలు

**రవిప్రియ హాస్పిటాలిటీస్ ఎల్ఎల్‌పీ ఒంగోలు**

**రూ.82.49 కోట్ల పెట్టుబడి 120 ఉద్యోగాలు**

ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఉత్పత్తి సామర్థ్యం పెరగాలి: రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో ఆమోదం పొందిన ప్రాజెక్టులు త్వరితగతిన ప్రారంభం అయ్యేలా చూడాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వీటితో పాటు భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాలు కూడా సాకారమయ్యేలా చర్యలు చేపట్టాలని ప్రత్యేకించి ఆయా ప్రభుత్వ శాఖలు వీటిపై దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఆయా ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేలా చర్యలు చేపట్టాల్సి ఉందని స్పష్టం చేశారు. భారీ ప్రాజెక్టులపై ప్రతీ ఎస్ఐపీబీ సమావేశంలోనూ సమీక్షిద్దామని సీఎం అధికారులకు తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఉత్పత్తి సామర్థ్యం పెరగాలన్నారు. పామాయిల్, కోకో లాంటి ఉద్యాన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేలా చూడాలని సూచించారు. ఉద్యాన ఉత్పత్తులు 200 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 400 లక్షల మెట్రిక్ టన్నులకు పెరగాలని, దీనికి తగినట్టుగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు కూడా పెరిగితే రైతులకు ప్రయోజనం చేకూరుతుందని స్పష్టం చేశారు. ప్రొడక్టు పర్ఫెక్షన్ పై కూడా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంఎస్ఎంఈ పార్కుల్లో పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటు వేగంగా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు అవుతున్న ప్రాజెక్టులు, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచాలని సూచించారు.

## ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు - 100 రోజుల పాటు ‘జల సంరక్షణ‘ డ్రైవ్‘

### మొదటి పేజి తరువాయి

కార్యాలయం ఉంది. ఈ కార్యాలయంలో ఒక కీలక వర్క్‌షాప్ జరిగింది. ‘గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థలో జలవనరుల స్థిరత్వం‘ అనే అంశంపై ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారులు, నిపుణులు, సంబంధిత విభాగాల ప్రతినిధులు ఈ కార్యశాలలో పాలుపంచుకున్నారు.

**‘ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు - 100 రోజుల పాటు ‘జల సంరక్షణ‘ డ్రైవ్‘**

ఈ సందర్భంగా అనంతపురం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌ను పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతపురం జిల్లాలో నీటి ఎద్దడి ఎక్కువ. అక్కడ ఏకంగా 20 వేల బోరుబావులు నిరుపయోగంగా పడి ఉన్నాయి. కలెక్టర్ నిశాంత్ కుమార్ చొరవ తీసుకుని ఆ బోరుబావులన్నింటినీ రీఛార్జ్ చేయించారు. తద్వారా అక్కడ భూగర్భ జలమట్టం గణనీయంగా పెరిగింది. ఇది చాలా గొప్ప విషయమని పవన్ కల్యాణ్ కొనియాడారు. ఈ చర్య వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై చాలా సానుకూల ప్రభావం పడిందన్నారు. ఇలాంటి వినూత్న పద్ధతులను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలు చేయాలని అధికారులకు ఆయన సూచించారు. కాలుష్యంపై తీవ్ర ఆందోళన : రాష్ట్రంలో నదులు, కాలువలు కలుషితం కావడంపై పవన్ కల్యాణ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మన జల వనరుల్లో 70 నుండి 80 శాతం కాలుష్యానికి ప్రధాన కారణాలు మూడు ఉన్నాయని చెప్పారు. అవి మురుగునీరు, పారిశ్రామిక వ్యర్థాలు, ఆక్వాకల్చర్ కార్యకలాపాలు. వీటి వల్లే నీరు ఎక్కువగా కలుషితం అవుతోందని ఆయన పేర్కొన్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. దానికితోడు సరైన పర్యవేక్షణ లేదు. ఈ సవాళ్లను అధిగమించడానికి తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను పవన్ ఆదేశించారు. 100 రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ : “నీటి సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇవాళ్టి నుంచి జూలై 14 వరకు వంద రోజుల పాటు జల సంరక్షణపై ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నాం. ఈ మహాకార్యంలో ప్రజలందరూ పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలి. నీటి సరఫరా వ్యవస్థల ఏర్పాటులో పాత పద్ధతులు కాకుండా శాస్త్రీయ పద్ధతులను పాటించాలి. ఆధునిక సాంకేతికతను తప్పనిసరిగా వాడాలి“ అని పవన్ కల్యాణ్ తెలిపారు. గ్రామాల్లోని ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పవన్ స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధనలో అలసత్వం వహించే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యశాలలో నిపుణులు ఇచ్చే ప్రతి సలహాను,



రూపొందించే ప్రతి కార్యాచరణను ప్రభుత్వం చాలా తీవ్రంగా పరిగణిస్తుందని చెప్పారు. అంతేకాదు, వీటి అమలును క్షేత్రస్థాయిలో తాను స్వయంగా పర్యవేక్షిస్తానని పవన్ కల్యాణ్ అధికారులకు, ప్రజలకు హామీ ఇచ్చారు. “నీటి వనరుల సంరక్షణ ప్రజలందరి బాధ్యత. అనంతపురం జిల్లాలో నిరుపయోగంగా ఉన్న 20 వేల బోరుబావులను రీఛార్జ్ చేసి, భూగర్భ నీటిమట్టాన్ని పెంచడంలో కీలకపాత్ర పోషించిన కలెక్టర్ నిశాంత్ కుమార్‌కు నా ప్రత్యేక అభినందనలు. ఇలాంటి వినూత్న పద్ధతులను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలి

## బంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలుసు : రాజ్ నాథ్ సింగ్

### మొదటి పేజి తరువాయి

వారు పర్యవసానాలను అనుభవించారని ఎద్దేవా చేశారు. కాబట్టి ఆయన అలాంటి రెచ్చగొట్టే ప్రకటనలు చేయకూడదని సూచించారు. వారు బంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని భాగాలుగా విడిపోతుందో ఆ దేవుడికే తెలుసని వ్యాఖ్యానించారు. “పాకిస్థాన్ రక్షణ మంత్రి అలాంటి రెచ్చగొట్టే ప్రకటన చేసి ఉండకూడదు. 55 ఏళ్ల క్రితం పాకిస్థాన్ రెండు భాగాలుగా విడిపోయినప్పుడు వారు దాని పర్యవసానాలను అనుభవించారు. వారు ఇప్పుడు బంగాల్ పై కన్నేస్తే, ఈసారి పాకిస్థాన్ ఎన్ని భాగాలుగా విడిపోతుందో దేవుడికే తెలియాలి.“

**--రాజ్‌నాథ్ సింగ్, రక్షణమంత్రి**

ఈ క్రమంలోనే 55 ఏళ్ల క్రితం పాకిస్థాన్ రెండుగా విడిపోయిన విషయాన్ని రాజ్ నాథ్ ప్రస్తావించారు. 1971లో జరిగిన యుద్ధంలో తూర్పు పాకిస్థాన్ నుంచి విడిపోయి బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా ఏర్పడింది. ఆ సమయంలో బంగ్లాదేశ్‌కు భారత సైన్యం అండగా నిలిచింది. అప్పట్లో పాక్ ఎన్నో పర్యవసానాలు ఎదుర్కొందని రాజ్‌నాథ్ గుర్తుచేశారు. ఈ సందర్భంగా రెండు పొరుగుదేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచే ప్రకటనలు చేయవద్దని ఇస్లామాబాద్‌కు వార్నింగ్ ఇచ్చారు.

### కేంద్రంపై టీఎంసీ ఫైర్

మరోవైపు ఈ ఘటనపై టీఎంసీ కూడా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేసింది. కోల్‌కతాపై దాడి చేస్తామని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ బహిరంగంగా బెదిరించడాన్ని ఖండించే ధైర్యం లేదని ఆరోపించింది. ఎన్నికల సభలో మాట్లాడిన ఎంపీ అభిషేక్ బెనర్జీ, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. “56 అంగుళాల ఛాతీ గల ప్రధానమంత్రి, ఆయన హోం మంత్రి ఓట్ల ప్రచారంలో ఎంతగా మునిగిపోయారంటే బంగాల్‌పై జరుగుతున్న ప్రత్యక్ష దురాక్రమణ బెదిరింపులకు స్పందించడానికి వారికి సమయం లేదు. పాకిస్థాన్ రక్షణ మంత్రి కోల్‌కతాపై దాడి చేస్తామని బహిరంగంగా బెదిరించారు. అయినా భారత యూనియన్‌లోని ఒక రాష్ట్రంపై, సార్వభౌమాధికారంపై జరిగిన ఈ ఘోరమైన దాడిని ఖండించే ధైర్యాన్ని నరేంద్ర మోదీకీ, అమిత్ షా గానీ లేదు. వారికి బంగాల్ ప్రజల ప్రాణాలు ఏమాత్రం లెక్కలేనట్టుగా ఉన్నాయి. వీరిద్దరు చాలా పిరికివాళ్లు. వారికి కనీసం కొద్దిపాటి ధైర్యం ఉన్నా, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి కేంద్ర బలగాలకు, బీఎస్ఎఫ్‌కు, భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛనివ్వాలి. నరేంద్ర మోదీకి ఆ ధైర్యం ఉందా? అమిత్ షాకు ఆ ధైర్యం ఉందా? రాజ్‌నాథ్ సింగ్‌కు ఆ ధైర్యం ఉందా?“ అని ఆయన ప్రశ్నించారు.

### పాకిస్థాన్ రక్షణ మంత్రి పిచ్చి ప్రేలాపనలు

కాగా కొద్ది రోజుల క్రితం భారత్‌పై పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మరోసారి నోరుపారేసుకున్నారు. భవిష్యత్తులో భారత్ ఏదైనా దాడులకు పాల్పడితే కోల్‌కతానూ లక్ష్యంగా చేసుకుంటామని పిచ్చి ప్రేలాపనలు చేశారు. ప్రతిదాడులను ఆ ప్రాంతం వరకూ తీసుకెళ్తామంటూ వ్యాఖ్యానించారు. ఎక్కడైనా కొంతమంది మృతదేహాలను పడేసి వారు ఉగ్రవాదులేనని నమ్మించేలా భారత్ బూటకపు ఆపరేషన్ రూపొందించినట్లు నివేదికలు ఉన్నాయంటూ అక్కసు వెళ్లగక్కారు. అయితే, తన వాదనలకు బలం చేకూర్చేలా ఖవాజా, ఎటువంటి ఆధారాలూ ఇవ్వకపోవడం గమనార్హం. ఇదిలా ఉండగా ఇరాన్ యుద్ధాన్ని అవకాశంగా తీసుకొని పొరుగు దేశం ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని ఇటీవల రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. ఈ హెచ్చరికలపై ఖవాజా ఇప్పటికే తన అక్కసు వెళ్లగక్కారు. పహల్గాం ఘటన జరిగి ఏడాది కావస్తున్న నేపథ్యంలో భారత్ బెదిరింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. తమపై జరిగే దాడులను

## ఓటర్ల జాబితా నుంచి పేర్లను తలలో ‘పేలు‘ మాదిరిగా ఏరిపారేశారు

### మొదటి పేజి తరువాయి

నాదియా జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మమతా ఈ మేరకు వ్యాఖ్యానించారు. అలాగే, చొరబాట్లపై కేంద్ర వైఖరిని మమతా ప్రశ్నించారు. దేశ సరిహద్దులను రక్షించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని మమత స్పష్టం చేశారు. ఈ విషయంలో కేంద్రం, తమ ప్రభుత్వాన్ని నిందించడం సరికాదని విమర్శించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ సహా హక్కులను కాపాడుకునేందుకు బంగాల్ పౌరులంతా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. అలాగే త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలు బంగాల్ ప్రజల గౌరవాన్ని, గుర్తింపును కాపాడే పోరాటమని అభివర్ణించారు.

### దాదాపు 91 లక్షల మంది ఓటర్లను తొలగించారు!

ఓటర్ల జాబితా నుంచి దాదాపు 91 లక్షల మంది ఓటర్లను తొలగించారు. అయితే, రాష్ట్రానికి సంబంధించి తుది జాబితా ఇంకా ప్రకటించాల్సి ఉంది. అయితే, ఈ విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని, నిర్దిష్ట వర్గాలను లక్ష్యంగా చేసుకుని ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగిస్తున్నారని మమతా ఆరోపించారు. ఎలక్షన్ కమిషన్ విడుదల చేసిన డేటా ప్రకారం, గత ఏడాది అక్టోబర్ చివరి



నాటికి గుర్తించిన 7.66 కోట్ల మంది ఓటర్ల సంఖ్యను ప్రామాణికంగా తీసుకుంటే, ప్రస్తుతానికి రాష్ట్రంలో జరిగిన మొత్తం తొలగింపుల శాతం 11.85 శాతానికి పైగా ఉన్నాయి. అలాగే, ఎస్ ఐఆర్ ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన మొత్తం తొలగింపుల సంఖ్య 90.83 లక్షలకు పైగా ఉంది. పరిశీలనలో ఉన్న 60.06 లక్షల మంది ఓటర్లలో దాదాపు 27.16 లక్షల మందిని జాబితా నుంచి తొలగించినట్లు ఈసీ గణాంకాలు వెల్లడించాయి. మరోవైపు, ముస్లిం జనాభా అధికంగా ఉన్న ముర్షిదాబాద్ జిల్లాలో అత్యధిక తొలగింపులు నమోదైనట్లు గణాంకాలు తెలిపాయి. ఈ జిల్లాలో న్యాయపరమైన పరిశీలనలో ఉన్న 11.01 లక్షల పేర్లలో 4.55 లక్షలకు పైగా పేర్లను జాబితా నుంచి తొలగించారు. దీనితో ఆ జిల్లాలో పరిశీలనలో ఉన్న ఓటర్ల తొలగింపు శాతం సుమారు 41.33 శాతానికి చేరింది. అలాగే, బంగ్లాదేశ్ సరిహద్దులో ఉన్న ఉత్తర 24 పరగణాల జిల్లాలో కూడా గణనీయమైన తొలగింపులు నమోదయ్యాయి. ఇక్కడ పరిశీలనలో ఉన్న 5.91 లక్షల మంది ఓటర్లలో 3.25 లక్షలకు పైగా ఓటర్లు ఓటు వేయడానికి అర్హులు కాదని తేలింది. అలాగే మాల్దా జిల్లాలో న్యాయపరమైన సమీక్షలో ఉన్న 8.28 లక్షల మంది ఓటర్లలో 2.39 లక్షలకు పైగా ఓటర్లను జాబితా నుండి తొలగించారు. అలాగే, న్యాయపరమైన పరిశీలన ప్రక్రియ పూర్తయిన అనంతరం దక్షిణ 24 పరగణాల జిల్లాలో తొలగింపుల సంఖ్య దాదాపు 2.23 లక్షలు, తూర్పు బర్ధమాన్ జిల్లాలో 2.09 లక్షలు, నాదియా జిల్లాలో 2.98 లక్షలుగా నమోదైనట్లు ఎన్నికల సంఘం గణాంకాలు పేర్కొన్నాయి. ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి చెందిన భవానిపుర్ అసెంబ్లీ నియోజకవర్గం ఉన్న కోల్‌కతా సౌత్‌లో 28,000 మందికి పైగా ఓటర్లను తొలగించారు. కోల్‌కతా నార్త్‌లో పరిశీలనలో ఉన్న సుమారు 39,000 మంది ఓటర్లు ఓటు వేయడానికి అర్హులు కాదని తేలింది. 294 అసెంబ్లీ స్థానాలకు గానూ రెండు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. మొదటి దశలో ఏప్రిల్ 23న 152 స్థానాలకు, మిగిలిన 142 స్థానాలకు ఏప్రిల్ 29న రెండో దశలో పోలింగ్ జరగనుంది.

## రాహుల్ బాబా విను- బీజేపీ అధికారంలోకి రాగానే దేశం నుంచి చొరబాటుదారులను వెనక్కి పంపిస్తాం: అమిత్ షా

తద్వారా స్థానికులకు ఉద్యోగాలు, రేషన్ , జీవనోపాధి కలుగుతాయి‘ అని అమిత్ షా అన్నారు.

### మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలపై ఆగ్రహం

మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇటీవల గుజరాత్ ను నిరక్షరాస్యుల ప్రాంతంగా అభివర్ణించడాన్ని అమిత్ షా తీవ్రంగా ఖండించారు. “దయానంద సరస్వతి, మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభ బాయి పటేల్ , విక్రమ్ సారాభాయ్ , ప్రధాని నరేంద్ర మోదీ లాంటి మహానుభావులను అందించిన గుజరాత్ ను నిరక్షరాస్యులని పిలవడానికి మీకు ఎంత ధైర్యం? ఇలా అన్నందుకు కాంగ్రెస్ నేతలు సిగ్గుపడాలి“ అని అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ‘ఆర్ ఎస్ ఎస్ ను, బీజేపీలను పాములు అని, వాటిని చంపాలి‘ అని ఖర్గే చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. ‘ఖర్గే, ఈ వేదికపై వచ్చి చుట్టూ చూడండి. వేలాది మంది బీజేపీ, ఆర్ ఎస్ ఎస్ సభ్యులు మీ ముందే ఉంటారు‘ అని పేర్కొన్నారు. మరోవైపు రాహుల్ గాంధీ కాంగ్రెస్ నాయకత్వం చేపట్టినప్పటి నుంచి, ఆ పార్టీ నేతల బహిరంగ ప్రసంగాలు, ప్రమాణాలు పడిపోయాయని షా అన్నారు.

### బంగాల్ లో పరివర్తన ఖాయం

ఇక బంగాల్ లో ఈసారి ‘పరివర్తన‘ (మార్పు) అనివార్యమని అమిత్ షా పేర్కొన్నారు. ఆ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే, చొరబాటుదారులందరినీ, వారి దేశాలకు తిరిగి పంపిస్తామని ఆయన ప్రకటించారు. అసోంలోని పాతార్ కండిలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. అసోం బరాక్ వ్యాలీలో కాంగ్రెస్ అక్రమ వలసదారులకు ఆశ్రయం కల్పించిందని, తద్వారా శ్రీభూమి, సిల్చార్ , కాచార్ జిల్లాలలో వారి ప్రాబల్యం పెరిగేలా చేసిందని ఆయన ఆరోపించారు. పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) అమలులోకి వస్తే, అక్రమ చొరబాటుదారులు ఎవ్వరూ రాష్ట్రంలో ఉండలేరని తెలిసి, కాంగ్రెస్ దానిని వ్యతిరేకిస్తోందని ఆయన విమర్శించారు. ఇక అసోంలోని ‘జాతి‘ (సమాజం), ‘మాటి‘ (భూమి), ‘భేటీ‘ (పునాది)లను రక్షించడానికి బీజేపీ కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. రాహుల్ గాంధీపై విమర్శలు చేస్తూ, ప్రాంతీయ భావాలపై ఆయనకు ఉన్న అవగాహనను అమిత్ షా ప్రశ్నించారు. కరీంగంజ్ పేరును బీజేపీ శ్రీభూమిగా మార్చిందని ఆయన గుర్తు చేస్తూ, ఇటలీ మూలాలు ఉన్నవారికి ఈ పేరు మార్పు ప్రాముఖ్యత గురించి ఎలా తెలుస్తుందని ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ అస్సామీ, బంగాలీ భాషలకు క్లాసికల్ లాంగ్వేజ్ హోదా కల్పించారని ఆయన పేర్కొన్నారు. కాగా, అసోం అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 9న ఒకే దశలో జరగనున్నాయి. ఎన్నికల ఫలితాలు 2026 మే 4న వెలువరించనున్నారు.

# ఘనంగా వీరభద్రేశ్వర స్వామివారి పల్లకి ఊరేగింపు మహోత్సవం





**విజేత,రాయికోడ్ :** తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో కొలువుదీరిన శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వర జాతర మహోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వరస్వామికి మహారుద్రాభిషేకం, పూజాకార్యక్రమాలను నిర్వహించిన అనంతరం డప్పుచప్పుళ్లతో,కళాకారుల పద్యాలు,వీరభద్ర దండకలతో వీరభద్రేశ్వర మందిరం నుండి బసవేశ్వర మందిరం వరకు పల్లకి ఊరేగింపు నిర్వహించి అగ్నిగుండానికి పూజాకార్యక్రమం నిర్వహించి భగవంతుని నామస్మరణ తో భక్తులు అగ్నిగుండం తొక్కడం జరిగింది,ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్సై చైతన్య కిరణ్ పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు.మన రాష్ట్రం నుండే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

# ఉత్సహంతో రక్తదానం చేసిన పెద్దలు,యువకులు






**విజేత,రాయికోడ్ :** సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో కొలువుదీరిన శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి జాతర మహోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం వీరభద్రేశ్వర యూత్ ఆధ్వర్యంలో వీరభద్రేశ్వర ఫంక్షన్ హాల్ నందు మహా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది, ఈ రక్తదాన శిబిరానికి పెద్దలు,యువకులు విచ్చేసి ఉత్సహంతో తమ రక్తాన్ని ఇచ్చారు,ముందుగా డాక్టర్ లు రక్తదానం చేసేవారికి ఆరోగ్యపరీక్షలు నిర్వహించి, ఆరోగ్య స్థితిని తెలుసుకుని రక్తాన్ని తీసుకున్నారు, సేకరించిన రక్తాన్ని సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రక్తదాన కేంద్రంకు అందించడం జరిగిందని వీరభద్రేశ్వర యూత్ సభ్యులు తెలిపారు అలాగే రక్తదానం చేసిన వారికి ప్రశంసపత్రాన్ని అందించారు.

# ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్‌కు గౌరవ డాక్టరేట్

శుభాకాంక్షలు తెలిపిన ఐఎన్టీయుసి నేత తీగల క్రాంతి కుమార్.

కార్మిక ఉద్యమానికి విశిష్ట సేవలకు గుర్తింపు.



**విజేత, సత్తుపల్లి :** తెలంగాణ రాష్ట్ర కార్మిక రంగంలో విశేష సేవలు అందిస్తున్న ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం కార్మిక లోకంలో ఆనందాన్ని కలిగించింది. న్యూఢిల్లీలో జిహెచ్ఆర్టి ఇండియా వెబ్బిక్ యూనివర్సిటీల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఘన కార్యక్రమంలో కేంద్ర మంత్రి పాల్గొని జనక్ ప్రసాద్‌కు డాక్టరేట్ పట్టాను అందజేశారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ నేత తీగల క్రాంతి కుమార్ జనక్ ప్రసాద్‌ను అభినందిస్తూ, ఆయన దశాబ్దాలుగా కార్మిక రంగంలో చేస్తున్న సేవలను కొనియాడారు. ట్రేడ్ యూనియన్ నాయకుడిగా, శాశ్వత వేజ్ బోర్డ్ సభ్యుడిగా జనక్ ప్రసాద్ కార్మికుల హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. కార్మికుల జీతభత్యాలు, సంక్షేమ పథకాలు, కార్మిక చట్టాల అమలులో ఆయనకు ఉన్న అనుభవం అపారమని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని, ఆయనకు లభించిన ఈ గౌరవం ఐఎన్టీయూసీకి మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న కార్మికులందరికీ గర్వకారణమని క్రాంతి కుమార్ అభిప్రాయపడ్డారు. ఈ గౌరవ డాక్టరేట్ ప్రదానం సందర్భంగా సత్తుపల్లి ప్రాంతానికి చెందిన ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, డిఎల్ఆర్ కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తూ జనక్ ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన భవిష్యత్తులో కూడా కార్మికుల సంక్షేమం కోసం మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు కార్మిక నేతలు మాట్లాడుతూ, జనక్ ప్రసాద్ వంటి నాయకులు ఉండడం వల్లే కార్మిక హక్కులు బలోపేతం అవుతున్నాయని, ఆయన సేవలు యువ నాయకులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయి..

మొగుళ్ళపల్లి ఎస్ఐ ముప్పు సురేష్



**విజేత:మొగుళ్ళపల్లి :** ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకోవడమే పోలీసుల కర్తవ్యమని, వారి రక్షణ కోసం 24 గంటల పాటు విధులను నిర్వహించే ఏకైక ఉద్యోగం కూడా పోలీసులదేనని మొగుళ్ళపల్లి ఎస్ఐ ముప్పు సురేష్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఇటీవల కాలంగా నిరుపయోగంగా ఉన్న 24 సీసీ కెమెరాలకు ఎస్ఐ ముప్పు సురేష్ స్వయంగా చొరవ తీసుకొని, ప్రత్యేక శ్రద్ధతో మరమ్మత్తులు చేయించి, సీసీ కెమెరాలు పనిచేసేలా పునరుద్ధరణ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని, నిరుపయోగంగా ఉన్న 24 సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో మండల కేంద్రంలో భద్రతా వ్యవస్థ కొంతమేర బలహీన పడిన పరిస్థితి నెలకొందన్నారు. ప్రస్తుతం ఆ సీసీ కెమెరాలను పునరుద్ధరించడంతో మండల కేంద్రంలో భద్రతను మరింత పటిష్టం చేయడంతో పాటు, నేరాల నియంత్రణకు దోహదపడడమే కాకుండా, అనుమానస్పద సంఘటనలను పర్యవేక్షించేందుకు మరియు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు పోలీసులకు సహకారం లభిస్తుందన్నారు. దీంతో మండలం ప్రజలకు భద్రతపై నమ్మకం పెరిగి..పోలీసులపై విశ్వాసం మరింత బలపడుతుందన్నారు. ప్రజల రక్షణే లక్ష్యంగా..గ్రామాల భద్రతే ధ్యేయంగా..మండలంలో నేరాలను నియంత్రించేందుకు.. దొంగతనాలను అరికట్టేందుకు ఎస్ఐ తీసుకుంటున్న చర్యలు అమోఘనీయమని మండల అధికారులు, ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# నాణ్యత, ప్రమాణాలతోనే వృత్తిలో రాణింపు

ఐ.జే.యు.సెక్రటరీ జనరల్

డి. సోమసుందర్



**విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** పదవులను బాధ్యతగా భావిం చి సభ్యుల హక్కులకోసం, సంక్షేమం కోసం కృషి చేయడం యూనియన్ నాయకుల కర్తవ్యమని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) సెక్రటరీ జనరల్ దూసనపూడి సోమసుందర్ అన్నారు. ఏరియా తాపీ, వడ్రంగి, సెంటరింగ్, రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పెద్ద సంఖ్యలో మంగళవారం ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సోమసుందర్ కార్మిక నేతలకు ధన్యవాదాలు తెలిపారు. ఆయన మాట్లాడు తూ ప్రతివ్యక్తీ తాము పనిచేస్తు న్న వృత్తిలో రాణించాలని, చేసే పనిలో నాణ్యత, ప్రమాణాల ద్వారానే ఎవరికైనా గుర్తింపు వస్తుందని అన్నారు. అందరూ కుటుంబ విలువలను కూడా కాపాడుకోవాలని సూచించారు. మిగిలిన సమయాన్ని సమాజం లో తోటివారి సంక్షేమం కోసం వినియోగించాలని కోరారు. యూనియన్లో పదవులను బాధ్యతగా స్వీకరించి కృషి చేయాలని అన్నారు. జర్నలిస్టు యూనియన్లో తన బాధ్యతలు నెరవేర్చుతూనే, స్థానిక కార్మిక సంఘాలకు అందుబాటులో ఉంటానని సోమసుందర్ హామీ ఇచ్చారు. కార్మికసంఘాల నాయకులతో కార్యకర్తలతో తన అనుబంధం చిరకాలం కొనసాగాలని కోరుకుంటు న్నానని అన్నారు.భవననిర్మాణ కార్మికసంఘం సీనియర్ నాయకులు పాలూరి లక్ష్మణ రావు మాట్లాడుతూ గత యాభై సంవత్సరాలుగా సోమసుందర్ పత్రికారంగానికి, యూనియన్ కు అందించిన సేవలను గుర్తించి జాతీయ స్థాయిలో సెక్రటరీ జనరల్ గా ఎన్నుకోవడం సంతోషకరమ న్నారు. ప్రజలకోసం పనిచేయడం అనే లక్షణం ఆయనకు కుటుంబ వారసత్వంగా లభించిందని, దాన్ని ఆయన బాధ్యతగా స్వీకరించారని చెప్పారు. ఆయన ఒక కష్టజీవి అనీ, అనేక రంగాల్లో ఆయన సేవలు అందించడం రోజూ చూస్తూనే ఉన్నామనిన్నారు. భవననిర్మాణ కార్మికసంఘం నాయకుడు దువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం లో మనమధ్య అత్యంత సాదాసీదాగా నడుచుకుంటూ తిరిగే సోమసుందర్ జర్నలిస్టు యూనియన్ కు జాతీయ స్థాయిలో సెక్రటరీ జనరల్ కావడం గొప్ప విశేషమని అన్నారు. విలేఖరుల జీవన స్థితిగతులు , వేతనాలు, అంత దయనీయంగా ఉంటాయని సోమసుందర్ చెప్పేవరకూ తమకు తెలియలేదని, వారి కోసం సంఘం ద్వారా ఆయన మరింత కృషి చేస్తారని ఆశిస్తున్నానని అన్నారు. ఏరియా తాపీ, వడ్రంగి, సెంటరింగ్, రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులకోసం నిరంతరం అంకితభావంతో పనిచేసే సోమసుందర్ విలేఖరుల కోసం కూడా ఎంతో సమయం ఇచ్చి బాధ్యతగా పనిచేయడాన్ని తాము రోజూ చూస్తున్నామని అన్నారు. ఎఐటియుసి అనుబంధ సంఘాల కార్యకర్తలతో చిన్నా పెద్దా భేదం లేకుండా అందరితో కలిసిపోయి పనిచేస్తారని , అందర్నీ గౌరవంగా చూసుకుంటారని , ఆయనకు దక్కిన గుర్తింపు మన పట్టణానికి దక్కిన గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. యూనియన్ జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ మాట్లాడుతూ రాష్ట్ర జాతీయ స్థాయిలో పనిచేసే సోమసుందర్ గారి సహచర్యంలో స్థానికంగా పనిచేయడం తమకు గర్వకారణమని అన్నారు. ఆయన నుండి కార్యకర్తలు పనిచేసే విధానం అలవర్చుకోవాలని అన్నారు. యూనియన్ కోశాధికారి మాదు శ్రీనివాస్ మాట్లాడుతూ సోమసుందర్ పట్టణానికి ఒక వజ్రంలాంటి మనిషని, అన్నివర్గాల ప్రజలూ, పెద్దలూ ఆయన్ని గౌరవిస్తారని అన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు సోమసుందర్ కు మొక్కలను బహూకరించారు.

# రైతు వ్యతిరేక ప్రభుత్వంగా 'ప్రజా ప్రభుత్వం'.. పంటల కొనుగోలులో కాంగ్రెస్ వైఫల్యంపై బీఆర్ఎస్ ధ్వజం



ధాన్యం క్వింటాకు రూ. 600,౦

మొక్కజొన్నకు రూ. 900 నష్టపోతున్న రైతు.

40% కోతలు పూర్తయినా తెరవని కొనుగోలు కేంద్రాలు.

1000 ఎకరాలు సాగైన ప్రతి గ్రామంలో మొక్కజొన్న కేంద్రం ఏర్పాటు చేయాలి.

హరీష్ రావు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం – మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, లింగాల కమల్ రాజు.



**విజేత ఖమ్మం జిల్లా ప్రతినిధి :-** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల పూర్తిగా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని, పంటల కొనుగోలులో విఫలమై రైతులను నట్టేట ముంచుతోందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు తీవ్రంగా విమర్శించారు. మంగళవారం తెలంగాణ భవన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం, ఖమ్మం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, "గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో పంట చేతికి రాకముందే కొనుగోలు కేంద్రాలు, బస్తాలు, నిధులు సిద్ధంగా ఉండేవని, కానీ నేడు మార్చి 15 నాటికే కేంద్రాలు తెరవాలని ఉన్నా, ఏప్రిల్ వచ్చినా కొనుగోలు ప్రక్రియ మొక్కుబడిగా సాగుతోందని సండ్ర మండిపడ్డారు. వరికి మద్దతు ధర రూ. 2,389 ఉంటే, కేంద్రాలు లేక రైతులు బయట రూ. 1,800 కే అమ్ముకుంటున్నారు. అంటే క్వింటాకు రూ. 600 నష్టం వాటిల్లుతోంది. మొక్కజొన్నకు రూ. 2,400 మద్దతు ధర ఉండగా రూ. 1,500 కే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల రైతు క్వింటాకు రూ. 900 నష్టపోతున్నాడు. స్థానిక ధాన్యాన్ని కొనేందుకు మిల్లర్లు సిండికేట్ అయ్యారని, సత్తుపల్లి వంటి ప్రాంతాలకు నెల్లూరు నుండి ధాన్యం వస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవట్లేదని ఆరోపించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన రూ. 500 బోనస్ ఊసేలేదని, ఇప్పటికే 40 శాతం ధాన్యం ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకున్నాక ప్రభుత్వం ఎవరికి బోనస్ ఇస్తుందని ప్రశ్నించారు. రైతు భరోసా, రైతు బీమాను ఈ ప్రభుత్వం ఎత్తేసిందని విమర్శించారు.మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ, "పారిశ్రామికాభివృద్ధి పేరుతో రైతుల భూములు లాక్కుంటున్నారని, దీనిని అడ్డుకోవడానికి వెళ్తున్న మాజీ మంత్రి హరీష్ రావును అక్రమంగా అరెస్టు చేయడాన్ని లింగాల కమల్ రాజు తీవ్రంగా ఖండించారు. చింతకాని మండలంలో ఒక గ్రామంలోనే 50 వేల క్వింటాళ్ల దిగుబడి వస్తుంటే, ప్రభుత్వం కేవలం 22 వేల బస్తాలు మాత్రమే సరఫరా చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రైతులు రోడ్లపై పంటను ఆరబెట్టుకుని వర్షానికి తడిసిపోతుంటే జిల్లా మంత్రులు ఎందుకు సమీక్ష చేయడం లేదని ప్రశ్నించారు. పెళ్లిళ్లకు తులం బంగారం ఇస్తామన్న హామీని ఐదేళ్లలో ఎప్పుడో అమలు చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు చెప్పడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. 1000 ఎకరాలకు పైగా సాగైన ప్రతి గ్రామంలో తక్షణమే మొక్కజొన్న, వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, అవసరమైన గన్నీ బ్యాగులు, లారీలు, సిబ్బందిని వెంటనే కేటాయించాలని, మద్దతు ధరతో పాటు ప్రకటించిన రూ. 500 బోనస్‌ను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతాంగంతో కలిసి అన్ని మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పిలుపు మేరకు పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మండల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, వాచేపల్లి లక్ష్మారెడ్డి, కనగాల వెంకట్రావు, ఉద్యమకారులు పగడాల నరేందర్, నాయకులు మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, ముత్యాల వెంకటప్పారావు, మంకెన్ రమేష్, బొడ్డు వెంకట రామారావు, మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లోని ఎ బి ఎన్ ఆంధ్రజ్యోతి ఆఫీస్ పై వైసీపీ దాడిని ఖండిస్తున్నాము

వడ్డేశీ.విజయ్ టిడిపి నగర కమిటీ ఖమ్మం



**విజేత విజేత ఖమ్మం ప్రతినిధి :-** అమరావతిపై జగన్ వైఖరిని ప్రశ్నించినందుకు ఏబీఎన్ ఆఫీసుపై దాడి చేయటం హేయమైన చర్య అని తెలుగుదేశం పార్టీ ఖమ్మం హడాహాక్ కమిటీ సభ్యులు వడ్డేశీ. విజయ్ ఒక ప్రకటన లో తీవ్రంగా ఖండించారు నిజాలను నిర్భయంగా రాసే న్యూస్ పేపర్ల పై జర్నలిస్ట్ లపై వైసీపీ రౌడీమూకలు దాడి చేయటం సబబు కాదని గతంలో ఈ నాడు సంస్థ లపై కూడ దాడి చేసారని ఇలాంటి చర్యలు వైసీపీ అల్లరి మూకలు మాను కోవాలని లేదంటే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు దాడి చేసిన వారిని అరెస్ట్ చేసి శిక్షించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేసారుమరియు ఇలాంటి సంఘటనలు మరల పునరావతం కావద్దని తెలుగుదేశం పార్టీ ఎప్పుడు నిజాలు నిబ్బరంగా తెలియజేసే జర్నలిస్టులకు అండగా ఉంటుందని తెలియజేశారు

# ప్రశాంత్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించిన జెర్కోని రాజు





**విజేత, ఇబ్రహీంపట్నం :-** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు జెర్కొని రాజు ఆధ్వర్యంలో మంగళవారం దేవేందర్ నగర్, ఇంద్రారెడ్డి నగర్ వద్ద గుడిసెలలో నివసిస్తున్న సుమారు 100 మందికి నిత్యావసర సరుకుల పంపిణి చేశారు. ఇబ్రహీంపట్నం కట్టమైసమ్మ తల్లి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, వినోభానగర్ లోని మాతపితరుల సేవ సదన్ లో కేక్ కట్ చేసి, వారితో ప్రత్యేక ప్రార్థనలు చేసి అన్నదానం ఏర్పాటు చేశారు. వినోభానగర్ లోని స్ఫూర్తి జ్యోతి ఫాండేషన్ అందుల ఆశ్రమంలో కేక్ కట్ చేసి, అన్నదానం ఏర్పాటు చేసి, అనంతరం పండ్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొండిగారి త్రిలోక్, కొంద్రు ప్రవీణ్, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఏనుగు భరత్ రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి.రాజ్ కుమార్, నాయకులు నూకల అశోక్, దయాచారి, కరుణాకర్, ముత్యాల వినోద్, బొర్ర రమేష్ , కొంద్రు మహేష్, యాచారం సురేష్, చేనమోని శివ, ఉదయ్, జలేందర్ నాయక్ , మల్లేష్, రవి, సతీష్, యుగేందర్, నాని రెడ్డి, సన్నీ, అజయ్, మహేష్, లడ్డూ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారెడ్డి గూడలో పశువులకు గాలికుంటు టీకాలు



**విజేత, ఇబ్రహీంపట్నం :-** చెన్నారెడ్డి గూడలో పశువుల కు గాలికుంటు టీకాలు వేశారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం చెన్నారెడ్డి గూడలో మంగళవారం చెన్నారెడ్డి గూడ లో 65 పశువులకు పశువైద్య అధికారులు గాలికుంటు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పగడాల విజయ, ఆరుట్ల పశువైద్యాధికారి డా.వనజ కుమారి, వి.ఎల్.ఓ మల్లీశ్వరి దేవి, సిబ్బంది జశ్వంత్, మలేష్ పాల్గొన్నారు.

# మానవత్వానికి మారుపేరు చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

10వ తరగతి టాపర్ లకు ప్రోత్సాహకం

10వ తరగతి టాపర్లకు 2500 రూపాయల చెక్కులు అందజేత



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** ప్రతి సంవత్సరం చేవెళ్ళ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా పార్లమెంటు లోని ప్రతి గవర్నమెంట్ స్కూల్ లో చదువుతున్న 10వ తరగతి టాపర్ లకు ప్రోత్సాహకంగా 2500 రూపాయల చెక్కులను ప్రతి సంవత్సరం అందజేస్తున్నారు. మంగళవారం మైలార్ దేవరంపల్లి గ్రామంలో 10వ తరగతి 2024-25లో 473 మార్కు లతో టాపర్ గా వొచ్చిన మోదుగుపురం పల్లవి తండ్రి మోదుగుపురం కిష్టయ్యకు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా మైలారం దేవరంపల్లి ఉప సర్పంచ్ మాడపు వసంత బసవలింగం మాట్లాడుతూ, చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీ నియోజకవర్గంలోని పదవ తరగతి చదువుతూ టాపర్గా నిలిచిన వారికి 2500 రూపాయలు అందజేయడం సంతోషకరమైన విషయమని అన్నారు. ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమ్మని అనంతయ్య, ఉప సర్పంచ్ మాడపు వసంత బస్వలింగం, హెడ్ మాస్టర్ రాఘవేందర్ , ఉపాధ్యాయులు, బూత్ అధ్యక్షుడు పాండు రంగా రెడ్డి, మండల నాయకుడు అర్థ రాఘవేందర్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ దీపక్ తివారి





**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** జిల్లాలో పరిపాలన సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు జిల్లా పరిషత్ భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు.మంగళవారం జిల్లా పరిషత్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవనం నిర్మాణం ద్వారా అన్ని విభాగాలను ఒకే చోట సమీకరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని,నిర్మాణ పనుల పురోగతిని సమీక్షిస్తూ, పనులు నాణ్యతతో పాటు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.భవనంలో ఆధునిక సౌకర్యాలు, సమావేశ మందిరాలు, కార్యాలయ గదులు ఏర్పాటు చేస్తున్నట్లు,భవనం నిర్మాణంలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని,అవసరమైన మౌలిక సదుపాయాలు విద్యుత్, నీటి సరఫరా, పార్కింగ్ వసతులు కల్పించాలని అన్నారు.ఈ భవనం పూర్తయిన తరువాత ప్రజలకు పరిపాలనా సేవలు వేగవంతంగా, సులభంగా అందుతాయని అన్నారు. మొదటి అంతస్తు పనులు పూర్తి అయిన వాటికీ పేంటింగ్ పనులు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ గారి తో పాటు జడ్ పి సి ఇ ఓ సుదీర్, ఉమేష్ కుమార్, డిప్యూటీ ఇ ఇ శ్రీనివాస్, సంబంధిత అధికారులు ఉన్నారు.

# రాష్ట్రస్థాయి ఉత్తమ గైనకాలజిస్ట్‌గా డాక్టర్ అన్నపూర్ణకు పురస్కారం




### వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా అవార్డు ప్రదానం

**విజేత గజ్వేల్ :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య ఆరోగ్య రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన వారికి అందజేసే రాష్ట్రస్థాయి పురస్కారాలలో భాగంగా గజ్వేల్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ఉత్తమ గైనకాలజిస్ట్ అవార్డు ను ఆమె ఈ పురస్కారాన్ని స్వీకరించారు. డాక్టర్ అన్నపూర్ణ గజ్వేల్ డిస్ట్రిక్ట్ హాస్పిటల్ సూపరింటెండెంట్‌గా సేవలు అందిస్తూ రికార్డు స్థాయిలో అత్యధిక సంఖ్యలో ప్రసవాలు (డెలివరీసు) నిర్వహించినందుకు గాను ఉత్తమ గైనకాలజిస్ట్ గా ఎంపికయ్యారు. అలాగే సిద్దిపేట జిల్లాలో డి.సి.హెచ్.ఎస్ మెడికల్ సూపరింటెండెంట్‌గా ఆమె అందించిన అత్యుత్తమ సేవలను గుర్తిస్తూ ప్రభుత్వం ఈ పురస్కారాన్ని అందించింది. ఈ సందర్భంగా డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ పురస్కారం కేవలం నా ఒక్కరి కృషి వల్ల సాధ్యం కాలేదని ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు నర్సింగ్ ఆఫీసర్స్ ల్యాబ్ టెక్నీషియన్లు ఫార్మసిస్టులు పారామెడికల్ సిబ్బంది శానిటేషన్ సిబ్బంది ఇలా ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు సమిష్టి కృషి వల్లే ఈ గుర్తింపు లభించిందన్నారు. వారందరికీ ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. రాష్ట్రస్థాయి అవార్డు రావడం వల్ల తనపై బాధ్యత మరింత పెరిగిందన్నారు. భవిష్యత్తులో మరింత కష్టపడి పనిచేస్తానని, సిద్దిపేట జిల్లాను వైద్య ఆరోగ్య రంగంలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు.

# దాహార్తిని తీరుస్తున్న చలివేంద్రం



**విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** స్థానిక శ్రీకృష్ణదేవరాయ సర్కిల్ ఓవర్ బ్రిడ్జ్ సెంటర్ వద్ద శ్రీ కృష్ణదేవరాయ సేవాసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం సంఘ గౌరవ అధ్యక్షులు నంద్యాల కృష్ణమూర్తి (ఎన్ కె) ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లుగా ప్రతి ఏటా వేసవిలో బాటసారుల సౌకర్యార్థం ప్యూరిఫైడ్ మినరల్ వాటర్ అందిస్తున్నట్లు తెలిపారు. తాటిఆకుల పాకలో, పరిశుభ్రమైన వాతావరణంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రా న్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంఘ అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరా వు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ నాయకులు నరిసే సోమేశ్వర రావు పాల్గొని సంఘ సభ్యుల సేవా దృక్పథాన్ని అభినందిం చారు. గార్లపాటి వీరకుమార్, గంథం రాజశేఖర్, రాకుర్తి సత్యనారాయణ, పాలూరి విశ్వేశ్వరరావు, సత్యనారా యణ, బాకా వెంకటేశ్వరరావు, ఆకన నరసింహమూర్తి, జంగా రామ్ రాయ్, మేడిశెట్టి శ్రీనివాస్, ఆచంట వెంకటకోటేష్, నిమ్మల వినాయకరావు, పాయల రాజశేఖర్, ఆదూరి కాళీకృష్ణ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య పరిరక్షణలో ఆశా కార్యకర్తల సేవలు అమూల్యమైనవని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..



**విజేత:టేకుమట్ల :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆశా కార్యకర్తలకు ఆశా డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11వ తేదీ వరకు ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వాటిని పక్కద్బందీగా అమలు చేయాలని వైద్య సిబ్బందికి ఆయన సూచించారు. ఆశా కార్యకర్తలు గ్రామ, మండల స్థాయిలో గర్భిణిలు సుఖ ప్రసవాలు జరిగేలా, ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ మాతా శిశు మరణాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి ఆసుపత్రిలో ఎంతమందికి వైద్య సేవలు అందిస్తున్నారు, ఏ ఏ ప్రాంతాల నుండి వైద్య సేవలకు వస్తున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు 70 మంది వరకు వైద్య సేవలకు వస్తున్నారని వైద్యులు తెలుపగా ఓపి సేవలు పెంచాలని సూచించారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పోషణ లోపం ఉన్న చిన్నారులు ఎంత మంది ఉన్నారు అని అడిగి తెలుసుకున్నారు. పోషణ లోపం ఉన్న చిన్నారులు లేరని తెలుపగా అభినందించారు. గ్రామం, మండలం వారిగా పోషణ లోపం ఉన్న చిన్నారుల జాభితా తయారు చేయాలని సూచించారు. బాల్యం నుండి ఆరోగ్యవంతమైన సమాజం తయారు కావాలని స్పష్టం చేసారు. ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగహన కల్పించాలని సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబొరేటరీని పరిశీలించి, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, పరీక్షల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ స్వరూప రాణి, ఎంపీడీవో అనిత, వైద్యులు డాక్టర్ నాగరాణి, హారిక, సర్పంచ్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా వీడ్కోలు సభ




**విజేత, చేవెళ్ల :** చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సభను ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర . సమత వెంకట్ రెడ్డి కౌన్సిలార్లు . కౌన్సిలర్లు శ్రీనివాస్, కృష్ణా నాయక్, మధుసూదన్ రెడ్డి, మణిషా రెడ్డి, బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అనంతరెడ్డి హాజరయ్యారు. ప్రిన్సిపాల్ డా. సి. కాంచనలత అధ్యక్షతన, వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం. రమేష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో డా. ఎం.ఏ. మాలిక్, శ్రీమతి ఎ. కవిత తదితర అధ్యాపకులు హాజరయ్యారు. సాంస్కృతిక కార్యక్రమాలు, భావోద్వేగ ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. అధ్యాపకులు విద్యార్థులకు క్రమశిక్షణ, సమయపాలనతో చదివి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు.

# 50 గిరిజన కుటుంబాలు టిడిపి చేరిక

### మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



**విజేత మెంటాడ :** మెంటాడ మండలం పిట్టాడ పంచాయతీ వాణిజ గిరిజన గ్రామం పరిధిలోని 50 గిరిజన కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ చేరిక కార్యక్రమం రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పలువురు టిడిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గిరిజనులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి మంత్రి గుమ్మిడి సంధ్యారాణి గారు కండువాలు కప్పి, వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ, “టిడిపి ప్రభుత్వం ప్రజలకు మంచి పాలన అందించేందుకు కట్టుబడి ఉంది. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, యువత భవిష్యత్ బాగుండేలా నిర్ణయాలు తీసుకోవడమే మా లక్ష్యం అని. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రజలు గట్టి నమ్మకంతో టిడిపిలో చేరుతున్నారు అని అన్నారు.

# ఉపాధి హామీ పనులలో నీరు నీడ తప్పనిసరి



**విజేత మెంటాడ :** మెంటాడ గ్రామపంచాయతీలో గల సన్యాసినాయుడు చెరువులో జరుగుతున్న పనులను ఈసి విక్రమ్, టెక్నికల్ అసిస్టెంట్ వెంకట్రావు పరిశీలించడం జరిగింది. సన్యాసినాయుడు చెరువులో మీట్లకు ఎన్ ఎం ఎం ఎస్ గురించి వివరించడం జరిగింది మరియు నిర్దేశించిన పనివేళలు తప్పనిసరిగా పాటించాలని ఉదయం ఐదున్నర గంటలకు చెరువులో ఉండాలని 10 గంటల వరకు పనిచేయాలని మరియు సాయంత్రం నాలుగు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పనిచేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ ఇచ్చిన ముందస్తు కొలతలు ప్రకారంగా పని చేయాలని ప్రతిరోజ 307 వచ్చే విధంగా పనిచేయాలని చెప్పారు మరియు పని ప్రదేశంలో నీరు నీడ ఉండాలని ఉపాధి వేతన దారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సువ్వాడ గౌర్నాయుడు మరియు మెట్లు వేతన్దారులు ఉన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ ఎప్పుడు రైతుల పక్షమే

### ప్రతిపక్షాల గొంతు నొక్కడం పిరికిపంద చర్య
### భయబ్రాంతులకు గురిచేసిన భయపడేది లేదు
### మాజీ మంత్రులను, మాజీ ఎమ్మెల్యేలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం
### బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కే. వేణుగోపాల్ రెడ్డి




**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా పరిగి మండలం కడ్లాపూర్, రాపోల్ గ్రామాలలో ఇండస్ట్రియల్ కొరకు 1200 ఎకరాల భూమి, దాదాపు 200 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, రైతుల నుండి ప్రభుత్వం బలవంతంగా సేకరించి నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందేనని బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోస్నం వేణుగోపాల్ రెడ్డి అన్నారు. గ్రామ రైతులు పెద్ద ఎత్తున దాదాపు నెల రోజుల నుండి నిరసనలు నిరాహార దీక్షలు ధర్నాలు రాస్తారోకోలు చేసిన ప్రభుత్వంలో చలనం లేదని ఆవేదనను వ్యక్తం చేశారు.వారికి మద్దతుగా సోమవారం హరీష్ రావు పర్యటనలో భాగంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని, మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డిని, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనందును బిఆర్ఎస్ నాయకులను అక్రమ అరెస్టులు చేస్తూ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కడం పిరికిపంద చర్య అని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.అక్రమ అరెస్టులు చేసిన ఎన్ని భయభ్రాంతులకు గురిచేసిన, ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదనీ ఖరాఖండిగా తెలియజేశారు. రైతులకు అండగా పోరాటం చేసి ప్రభుత్వ రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని అడ్డుకోవడం జరుగుతుందనీ ఉన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా బలవంతంగా భూములు గుంజుకోవడం మానేసి రైతులకు అండగ నిలబడాలని హితవు పలికారు.

# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి



**విజేత చొప్పదండి :** చొప్పదండి శాసన సభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు చొప్పదండి ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయం నందు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యం లో మండలం లోని 46 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి(సిఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేసారు, ఇట్టి కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్, కొలిమి కుంట సర్పంచ్ చొక్కాల తిరుపతి, చిట్యాల పల్లి సర్పంచ్,వార్డ్ కౌన్సిలర్స్ ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, కనుమల్ల రాజశేఖర్, ఒలుగొత్తుల సురేష్, ఉప సర్పంచ్ రాగం పెట్ రవీందర్ రెడ్డి,నాయకులు గుర్రం రమేష్, సింహాచలం ప్రభాకర్,ఎండీ ఖాజు, ఆకుల సురేష్ బోడిగె తిరుపతి,మార్కెట్ డైరెక్టర్లు ఈర్ల స్వామి, పెరుమాండ్ల రవీందర్,గ్రామ శాఖ అధ్యక్షులు సత్తు శ్రీనివాస్, దొంగరి రమేష్, సామిడి శ్రీనివాస్ కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రేలకుంటలో అభివృద్ధి పనులకు శ్రీకారం తిరుపతిరెడ్డి



**విజేత నల్లబెల్లి :** ప్రతి గ్రామ సమగ్ర అభివృద్ధి ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి తెలిపారు.మండలంలోని రేలకుంట గ్రామంలో స్థానిక సర్పంచ్ హేమలత శ్రీధర్ అధ్యక్షతన ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను మంగళవారం తిరుపతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలోని గ్రామాలు అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నాయని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, పక్కా రోడ్ల నిర్మాణమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థ పాలనలో సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు అవుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎర్రవెల్లి రఘుపతిరావు, మాలోతు చరణ్ సింగ్, కుసుంబ రఘుపతి, వైనాల పవన్, అర్షం యాకయ్య, వెంగల్దాస్ రమేష్, ఎలబోయిన రఘుపతి, జునూరు సురేష్, బత్తిని మల్లయ్య, అరిగెల చంద్రచారి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మున్సిపల్ చైర్ పర్సన్ జన్మదిన వేడుకలు



**విజేత చొప్పదండి :** చొప్పదండి ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయం నందు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యం లో కేక్ కట్టింగ్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఇట్టి కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్, కొలిమి కుంట సర్పంచ్ చొక్కాల తిరుపతి, చిట్యాల పల్లి సర్పంచ్,వార్డ్ కౌన్సిలర్స్ ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, కనుమల్ల రాజశేఖర్, ఒలుగొత్తుల సురేష్, ఉప సర్పంచ్ రాగం పెట్ రవీందర్ రెడ్డి,నాయకులు గుర్రం రమేష్, సింహాచలం ప్రభాకర్,ఎండీ ఖాజు, ఆకుల సురేష్ బోడిగె తిరుపతి,మార్కెట్ డైరెక్టర్లు ఈర్ల స్వామి, పెరుమాండ్ల రవీందర్,గ్రామ శాఖ అధ్యక్షులు సత్తు శ్రీనివాస్, దొంగరి రమేష్, సామిడి శ్రీనివాస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య.



**విజేత షాద్నగర్ :** కొందుర్గు మండలంలోని మహాదేవ్ పూర్, భైరంపల్లి, ఉత్తరాసిపల్లి, ముట్ పూర్ గ్రామాల్లో బిజెపి మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ,అందే బాబయ్య ముఖ్య అతిథులుగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ స్థాపించినప్పుడు కేవలం రెండు ఎంపీ సీట్లతో ప్రారంభం అయ్యి నేడు కేంద్రంలో వరుసగా మూడు పర్యాయాలు బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగిందన్నారు. కష్టపడే కార్తకర్తను బిజెపి పార్టీ గుర్తిస్తుందని అని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, తెలంగాణలో వచ్చేది ఇక బిజెపి ప్రభుత్వమే అని అన్నారు. అందే బాబయ్య మాట్లాడుతూ, పార్టీలో కష్టపడి పని చేసేవారికి పార్టీలో గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు, చౌదరిగూడ మండలాల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి, ఎదిర రాజు, నాయకులు కార్తీక్ యాదవ్, రామచంద్రయ్య, గోపి నర్సింలు, ఆవుల శ్రీనివాస్, పాలాది ఆంజనేయులు, మంగలి నరసింహులు, కృష్ణారెడ్డి, శ్రీకాంత్, గడ్డమీది రవి, చిన్నమయ్య, బీర్ల కృష్ణ, గడ్డమీది యాదయ్య, కేశగూడెం మల్లేష్, విట్యాల నరసింహులు, సుధాకర్ రెడ్డి, గిరి, విక్రశీ, అంజయ్య, శ్రావణ్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# దీర్ఘకాలిక వ్యాధుల తో పోరాడుతున్న వారికి అండగా ఉంటాం..!



**విజేత మామడ :** ప్రజా పాలన -ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో హెచ్ఐవి,టిబి మరియు ఐ సి టి సి సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీర్ఘకాలిక వ్యాధులతో పోరాడుతున్న వారికి అండగా ఉంటామని ప్రభుత్వం అందించే సేవలను వినియోగించుకోవాలని ఐసిటిసి కౌన్సిలర్ వి రామచందర్ తెలియజేశారు కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డా.ప్రియాంక , ఎల్ టి.విజయలక్ష్మి స్టాఫ్ నర్స్ గంగామణి, చరిష్మా, మామి మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వ్యాస రచన పోటీ నిర్వహణ

### ఎన్ ఎస్ యు ఐ చేవెళ్ల మండల కమిటీ సభ్యుడు ఎండీ. సమీరుద్దీన్





**విజేత చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని చైతన్య డిగ్రీ కళాశాలలో, ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీ నిర్వహించబడింది. ఈ పోటీలో విద్యార్థులు భారీ సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల మండల ఎన్ ఎస్ యు ఐ కమిటీ సభ్యులు ఎండీ . సమీరుద్దీన్ మాట్లాడుతూ, నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా’ అనేది భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి చెందిన విద్యార్థి విభాగమని తెలిపారు. ఏప్రిల్ 9, 1971న స్థాపించబడిన ఈ సంస్థ, దేశంలోని ప్రముఖ విద్యార్థి సంఘాలలో ఒకటిగా నిలుస్తూ, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతోంది మరియు వారి విద్యా హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తోంది. ఇది కళాశాల ప్రాంగణాలలో ప్రజాస్వామ్య మరియు లౌకిక విలువలను పెంపొందిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ యెడవల్లి వెంకట్ స్వామి నేషనల్ లీగల్ సెల్ కో - కన్వీనర్ అక్బర్ మరియు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శ్రీ దేవలపల్లి కర్ణాకర్ గౌడ్, సుమన్, ఎన్ ఎస్ యు ఐ చేవెళ్ల మండల కామెట్టే సబ్బులు ఇర్ఫాన్, రాఫాథ, సుదర్కర్, సాయి, తదితరులు పాల్గొన్నారు

# వరంగల్ జర్నలిస్టుల ఉగాది డైరీని ఆవిష్కరించిన

### రాష్ట్ర మీడియా అకాడమిక్ చైర్మన్ శ్రీనివాస రెడ్డి



**విజేత వరంగల్ ప్రతినిధి :** టియుడబ్ల్యుజె( ఐజేయు) వరంగల్ జిల్లా శాఖ ప్రప్రథమంగా రూపొందించిన 2026 ఉగాది డైరీని హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర మీడీయా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ రామచందర్, ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్, కోశాధికారి కోదాటి గోపాలకృష్ణ, జాతీయ కార్యవర్గ సభ్యులు మిద్దెల రంగనాథ్, ఎలక్ట్రానిక్ మీడియా వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందులశ్రీధర్, సీనియర్ జర్నలిస్ట్ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ర్యాలీ



**విజేత చొప్పదండి :** చొప్పదండి పట్టణం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగాఅవగాహనా ర్యాలీని ప్రారంభించారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యం కోసం కుటుంబ ఆరోగ్యం కోసం, సామాజిక ఆరోగ్య కోసం ప్రతి ఒక్కరు కూడా అందుబాటులో ఉన్న సాంకేతిక నైపుణ్యాన్ని విజ్ఞాన శాస్త్రాన్ని ఉపయోగించుకొని వైద్య ఆరోగ్య సేవలు వినియోగించుకోవాలని, ప్రతి ఒక్కరు కూడా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకీర్తన వైద్యాధికారులు, డాక్టర్ సురేందర్, వెంకటస్వామి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ , శ్రీదేవి పర్యవేక్షకురాలు, జాకీర్ హుస్సేన్ పర్యవేక్షకులు ఏఎన్ఎంలు ఆశాలు తదితరులు పాల్గొన్నారు

## సైనిక్ పాఠశాల ఇంటర్మీడియట్ ప్రవేశాలకై దరఖాస్తుల స్వీకరణ



**విజేత చొప్పదండి :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రవేశలకు విద్యాలయాల సంస్థ, హైదరాబాద్ విద్యా సంవత్సరం 2026-27 కొరకు సిఒఇలు, రెగ్యులర్ జూనియర్ కాలేజీలు, వృత్తివిద్య, సైనిక కళాశాలలలో ఇంటర్మీడియెట్లో మొదటి సంవత్సరం ప్రవేశం కై దరఖాస్తులు తీసుకుంటున్నామని చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ లో గల సైనిక పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ దరఖాస్తుల స్వీకరణ తేదీ6-4-2026 నుండి 25-4-2026 ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరిస్తామని అన్నారు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలయిన సిఒఇలు, రెగ్యులర్ జూనియర్ కాలేజీలు, వృత్తివిద్య, సైనిక కళాశాలలలో జూనియర్ ఇంటర్మీడియెట్లో ప్రవేశాలకై ప్రవేశ పరీక్ష (టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఆర్ జె సి సి ఈ టి 2026) నిమిత్తం అర్హులైన, ఆసక్తిగల అభ్యర్థుల నుండి ఆన్-లైన్ దరఖాస్తులు కోరుతున్నామని ఇట్టి ప్రవేశ పరీక్ష 13-5-2026 (బుధవారం) ఉ.10.00 గం. నుండి మ.1.00 గం. వరకు నిర్వహించబడుతుంది. ప్రాస్పెక్టస్ ఇతర వివరాల కొరకు http://rjcet.telangana.gov.in (2) http://tgswreis.telangana.gov.in ఇతర వివరాల కొరకు దరఖాస్తుదారులు సమీప టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ జూనియర్ కళాశాలలలో సంప్రదించ వలెనని తెలిపారు

## మృతిని కుటుంబాన్ని పరామర్శించిన

### గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి

### మర్కూక్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని కాశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బండారు ఎల్లం అకస్మాత్తుగా మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి మర్కూక్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డితో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని చెప్పి మనోధైర్యాన్ని కల్పిస్తూ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎల్లం పవిత్రాత్మకు భగవంతుడు శాంతిని చేకూర్చాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిటిసి కృష్ణ యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సింగం సత్తయ్యగ్రామ సర్పంచ్ భాస్కర్ మాజీ సర్పంచ్ మల్లేశం నాయకులు గ్రామస్తులు తదితరులున్నారు.

## తాటి రామన్నగూడెం రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలనుపరామర్శించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**విజేత జీలుగుమిల్లి :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం తాటి రామన్నగూడెం గ్రామానికి చెందిన మడకం. సంతోష్, పండు. సందీప్లు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే. ఈ ఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది. ఈ నేపథ్యంలో పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు బాధిత కుటుంబాలను పరామర్శించడానికి గ్రామానికి చేరుకున్నారు. మృతుల కుటుంబ సభ్యులను కలుసుకుని వారి పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం ఎంతో దురదృష్టకరమని పేర్కొంటూ, ప్రభుత్వం తరఫున అందుబాటులో ఉన్న సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, ఈ కష్టకాలంలో ప్రభుత్వం మరియు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు,కూటమి నాయకులు గూడెల్లి.లక్ష్మీనారాయణ, బండారు అనిల్ కుమార్, కుంజా రమేష్ తదితరులు పాల్గున్నారు

## శ్రీ పెద్దమ్మ తల్లి పోచమ్మ తల్లి ఆలయ అభివృద్ధికీ విరాళం అందజేత

### ఆలయాల అభివృద్ధి మన అందరి బాధ్యత రమేష్

**విజేత గజ్వేల్ :** ఆలయాల అభివృద్ధి బాధ్యత అందరిదీ అని తన్నీరు రమేష్ అన్నారు.మంగళవారం జగదేవపూర్ మండలం లోని పలుగుగడ్డ గ్రామం లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పెద్దమ్మ తల్లి పోచమ్మ తల్లి ఆలయ అభివృద్ధికీ తన వంతు సహాయంగా రూ.5000/- విరాళాన్ని గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలకు అందజేశారు. ఆలయ అభివృద్ధికీ సహకారం అందించిన రమేష్ ముదిరాజ్ కి పలుగుగడ్డ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తన్నీరు రమేష్ మాట్లాడుతూ గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ పెద్దమ్మ తల్లి పోచమ్మ తల్లి అమ్మవారి ఆలయాల అభివృద్ధి మన అందరి బాధ్యత అని చెప్పారు.ఆలయాలు అభివృద్ధి జరిగితే గ్రామం కూడా అభివృద్ధి తో పాటు అమ్మవారి ఆశీస్సులు కూడా అందరి పై ఉంటాయి అని ఆయన అన్నారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో పడి పంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ,గ్రామ పెద్ద మనిషి నర్ర ఇస్తారీ,ఉప పెద్ద మనిషి లింగాల రామచంద్రం గ్రామ సర్పంచ్ కనకయ్య,పలుగుగడ్డ గ్రామ ఉప సర్పంచ్ కళ్యాణి రాజ్ కుమార్,పిట్టల అంజయ్య,ఎల్మ వెంకటేష్ ,నర్రా నర్సింలు,పెద్ద కనకయ్య,లింగాల కనకయ్య , గువ్వ రమేష్,కనకయ్య, జహంగీర్,కనకయ్య,తదితరులు పాల్గొన్నారు.



## గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

### రక్తదాన శిబిరం ద్వారా 32 యూనిట్ల సేకరణ

### ఆర్.ఎం.వో డాక్టర్ రాము




**విజేత గజ్వేల్ :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా గజ్వేల్ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఆసుపత్రి ఆర్.ఎం.వో డాక్టర్ రాము ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆర్.ఎం.వో డాక్టర్ రాము మాట్లాడుతూ రక్తదానం మహాదానమని అన్ని దానాల కంటే ప్రాణదానం మిన్న అని పేర్కొన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు శస్త్రచికిత్సల సమయంలో మరియు ప్రసవ సమయాల్లో రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని అటువంటి వారిని కాపాడటానికి ఇలాంటి శిబిరాలు ఎంతో దోహదపడతాయని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేమని కేవలం రక్త దానం ద్వారానే సేకరించగలమని చెబుతూ రక్తదానం సురక్షితమైనదని ఆరోగ్యకరమైనదని ఆయన అవగాహన కల్పించారు. నేటి శిబిరంలో మొత్తం 32 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కుమార్ స్వామి మాట్లాడుతూ ప్రజల్లో రక్తదానంపై ఇంకా అవగాహన పెరగాలని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ తరఫున రక్తదాతలకు పండ్లు, జ్యూస్ పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.వో-2 డాక్టర్ ప్రణీత, బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ డాక్టర్ భవాని జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సుమన్ హెల్త్ ఇన్స్పెక్టర్ లక్ష్మి హెడ్ నర్సులు ఉమామహేశ్వరి రోజులిన్ బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ దేవేందర్ నర్సింగ్ ఆఫీసర్లు బాలకిషన్, శ్రీనివాస్ నవీన్ ల్యాబ్ టెక్నీషియన్లు రాజు, కరుణాకర్ గౌతమ్ మహేందర్ నజీర్ అహ్మద్ హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్ ఆరోగ్యమిత్ర సురేందర్ జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గాడిపల్లి అనూప్ గజ్వేల్ యువజన సంఘం అధ్యక్షులు తలకొక్కుల ప్రేమ్ కుమార్ అపర్ణ హస్తం ప్రధాన కార్యదర్శి కటుకం శ్రీనివాస్ లయన్స్ క్లబ్ ప్రతినిధులు దొంతుల సత్యనారాయణ దూబకుంట లచ్చాలు శానిటేషన్ సూపర్వైజర్ శేఖర్, ఇతర పారామెడికల్, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ఇంటింటికి సిపిఐ




### ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలి ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్

**విజేత, సత్తుపల్లి :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం "ఇంటింటికి సిపిఐ" కార్యక్రమాన్ని బలోపేతం చేయాలని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సిపిఐ సత్తుపల్లి టౌన్, మండల కమిటీల సమావేశం సాకలి ఐలమ్మ భవన్లో పాలకుర్తి వీరయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ, దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. యుద్ధాల పేరుతో ప్రజలపై భారాలు మోపుతూ వారి జీవనోపాధిని దెబ్బతీస్తున్నారని అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి పేదల జీవనాన్ని కష్టతరం చేస్తున్నారని ఆరోపించారు. పట్టణ ప్రాంతాల్లో అనేక సమస్యలు నెలకొన్నప్పటికీ, వాటి పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని పేర్కొన్నారు. మోదీ విధానాల కారణంగా పేదలు మరింత పేదలుగా, ధనవంతులు మరింత ధనవంతులుగా మారుతున్నారని, రైతులు, కూలీలు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలపై మరింత దృష్టి సారించి, ప్రజలకు చేరువ కావాలని, ఇచ్చిన హామీలను త్వరితగతిన అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు మాట్లాడుతూ, దేశంలో కమ్యూనిస్టుల అవసరం పెరిగిందని, ప్రజా సమస్యల పరిష్కారంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని చెప్పారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని సూచించారు. మరో జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ మాట్లాడుతూ, సత్తుపల్లి నియోజకవర్గంలో ఇళ్ల స్థలాలు లేని పేదలు అధిక సంఖ్యలో ఉన్నారని, వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, శిఖం భూములను పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ టౌన్ కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ, సహాయ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య, మండల కమిటీ సభ్యులు దండు జగన్, రామారావు, కోలేటి వెంకటేశ్వరరావు, నాగరాజు, ఎస్.కె. కాసింబి, ఎస్.కె. జాన్బి, సునీల్ గిరి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పెద్దమ్మ తల్లి పోచమ్మ తల్లి ఆలయ అభివృద్ధికీ విరాళం అందజేత

### ఆలయాల అభివృద్ధి మన అందరి బాధ్యత రమేష్



**విజేత గజ్వేల్:** ఆలయాల అభివృద్ధి బాధ్యత అందరిదీ అని తన్నీరు రమేష్ అన్నారు.మంగళవారం జగదేవపూర్ మండలం లోని పలుగుగడ్డ గ్రామం లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పెద్దమ్మ తల్లి పోచమ్మ తల్లి ఆలయ అభివృద్ధికీ తన వంతు సహాయంగా రూ.5000/- విరాళాన్ని గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలకు అందజేశారు. ఆలయ అభివృద్ధికీ సహకారం అందించిన రమేష్ ముదిరాజ్ కి పలుగుగడ్డ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తన్నీరు రమేష్ మాట్లాడుతూ గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ పెద్దమ్మ తల్లి పోచమ్మ తల్లి అమ్మవారి ఆలయాల అభివృద్ధి మన అందరి బాధ్యత అని చెప్పారు.ఆలయాలు అభివృద్ధి జరిగితే గ్రామం కూడా అభివృద్ధి తో పాటు అమ్మవారి ఆశీస్సులు కూడా అందరి పై ఉంటాయి అని ఆయన అన్నారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో పడి పంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ,గ్రామ పెద్ద మనిషి నర్ర ఇస్తారీ,ఉప పెద్ద మనిషి లింగాల రామచంద్రం గ్రామ సర్పంచ్ కనకయ్య,పలుగుగడ్డ గ్రామ ఉప సర్పంచ్ కళ్యాణి రాజ్ కుమార్,పిట్టల అంజయ్య,ఎల్మ వెంకటేష్ ,నర్రా నర్సింలు,పెద్ద కనకయ్య,లింగాల కనకయ్య , గువ్వ రమేష్,కనకయ్య, జహంగీర్,కనకయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహం



### వ్యాపారవేత్తలు, యువత ముందుకు రావాలి

### కలెక్టర్ చదలవాడ నాగరాణి





**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** తాడేపల్లిగూడెం నియోజక వర్గంలో పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, యువత ముందుకు రావాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి విజ్ఞప్తి చేశారు. జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ పాలసీపై తాడేపల్లిగూడెం నిట్ కాలేజీలో మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్తలు, భూస్వాములు, రైతులు, ప్రస్తుత పారిశ్రామికవేత్తలు, ఎంఎస్ఎంఈ రంగంలో ఆసక్తి ఉన్న వారితో ముఖాముఖి చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, స్థానిక శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ తాడేపల్లిగూడెం ప్రాంతం చాలా సంవత్సరాలు గా వ్యాపార చైతన్యానికి కేంద్రంగా ఉందన్నారు. ఉల్లి, పండ్ల వ్యాపారం వంటి రంగాల్లో ఈ ప్రాంతం రాష్ట్రవ్యాప్తంగా ప్రముఖ స్థానంలో ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఇతర రాష్ట్రాలు విదేశాల నుంచి కూడా వ్యాపార కార్యకలాపాలు ఇక్కడ జరుగుతున్నాయని వివరించారు. ప్రస్తుతం పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం అధికారులు విస్తృతంగా కృషి చేస్తున్నారని, పెద్ద స్థాయి పెట్టుబడులు రాష్ట్రానికి ఆకర్షించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా విశాఖపట్నం ప్రాంతంలో బిలియన్ డాలర్ల పెట్టుబడులు రాబోతున్నాయని చెప్పారు. ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. పరిశ్రమలు స్థాపించడానికి ముందుగా మార్కెట్ పరిస్థితులు, ఉత్పత్తి నాణ్యత, డిమాండ్పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని యువతకు అవకాశాలు కల్పించేందుకు స్థానిక శాసనసభ్యులు కృషి చేస్తున్నార తెలిపారు. స్థానికంగా క్రీడా, విద్యా వసతుల అభివృద్ధి కోసం స్విమ్మింగ్ పూల్, ఇండోర్ స్టేడియం, జిల్లా పరిషత్ హైస్కూల్ అభివృద్ధి వంటి కార్యక్రమాలు ప్రత్యేక శ్రద్ధతో చేపట్టి పూర్తి చేయడం అభినందనీయం అన్నారు. జిల్లాలో భూమి ధరలు అధికంగా ఉండటం పరిశ్రమల స్థాపనకు ఒక సవాలుగా ఉన్నప్పటికీ, పరిశ్రమలు పెరిగితే ఈ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అభిప్రాయపడ్డారు.హార్టికల్చర్, ఫ్లవర్ రంగాల్లో కూడా మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. వ్యాపార వేత్తలు తమ అనుభవాన్ని యువతతో పంచుకోవాలని కోరారు. శాసనసభ్యులు , ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం లో ఉన్న వ్యాపారవేత్తలు, యువత, పరిశ్రమల ప్రతినిధు లందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడం ఈ సమావేశం లక్ష్యం అన్నారు. కొత్త పరిశ్రమలు స్థాపించడానికి ముందు మార్కెట్ పరిస్థితులు, ఉత్పత్తి నాణ్యత, డిమాండ్ వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వ్యాపారవేత్తలు తమ అనుభ వాన్ని తదుపరి తరం యువత కు పంచి, వారిని ప్రోత్సహిం చాలని కోరారు. పరిశ్రమల స్థాపనకు భూమి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. తక్కువ ధరలకు భూమిని అందించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పిస్తా మని చెప్పారు. నియోజకవర్గాన్ని మరింత పారిశ్రామికంగా అభివృద్ధి చేయడం, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, పెట్టుబడులను ఆకర్షించడం ప్రధాన లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు ముందుకు సాగుతున్నార న్నారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూమి, మౌలిక వసతులపై స్వయంగా తాను ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. స్థానిక ఉత్పత్తుల తయారీకి ప్రోత్సాహం, వ్యాపారవేత్తలు యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వ్యాపారవేత్తలు సంపాదించిన నిధులను తిరిగి పెట్టుబడిగా మార్చి కొత్త పరిశ్రమలు స్థాపించాలని పిలుపునిచ్చారు.జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్థానికంగా పరిశ్రమలను ప్రోత్సహించి, పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా ప్రాంతీయ ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయాలన్నారు. తాడేపల్లి గూడెంలో పరిశ్రమల స్థాపనకు ఉన్న అవకాశాలను విపులంగా వివరించారు.ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్తలు, భూస్వాములు, రైతులు, ప్రస్తుత పారిశ్రామికవేత్తలు, ఎంఎస్ఎంఈ రంగంలో ఆసక్తి ఉన్న వారితో కలెక్టర్, జాయింట్ కలెక్టర్, పరిశ్రమల శాఖ అధికారులు ముఖాముఖి చర్చలు జరిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎంఎస్ఎంఈ ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ పాలసీ ముఖ్యాంశాలను వివరించారు. ప్రైవేట్ భూముల్లో ఇండస్ట్రియల్ పార్కుల స్థాపనకు ప్రోత్సాహకాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఆర్థిక సహాయం, విద్యుత్, నీరు, రహదారి వంటి సౌకర్యాల కల్పనలో ప్రభుత్వ మద్దతు, చిన్న మరియు సూక్ష్మ పరిశ్రమలకు ప్లాట్ల కేటాయింపు, ఉపాధి అవకాశాల సృష్టి, సబ్సిడీలు, అనుమతుల సులభీకరణ, సింగిల్ విండో క్లియరెన్స్ వంటి అంశాలను తెలియజేశారు. సమావేశంలో తాడేపల్లిగూడెం ఇంచార్జ్ ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, ఏపీఐఐసి జెడ్.ఎం అబ్దుల్ రహీం, డి ఆర్ డి ఏ పి.డి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సామంతపూడి శ్రీరామరాజు, తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, తహసిల్దార్ రాజరాజేశ్వరి, స్థానిక పారిశ్రామికవేత్తలు, ఔత్సాహిక వేత్తలు, రైతులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సాయిరాం మృతి పట్ల కుటుంబసభ్యుల ఆందోళన





**విజేత మామడ :** మండలంలోని దిమ్మదుర్తి గ్రామ సమీపంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సాయిరాం చనిపోలేదని, వాహనంతో ఢీ కొట్టి హత్య చేశారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ రహదారి పై ధర్నా చేశారు. ఈ సంఘటన స్థలాన్ని సోన్ సీఐ గోవర్ధన్ రెడ్డి, ఎస్సైలు, పోలీసులు చేరుకుని బాధితులతో మాట్లాడి, దీనికి కారకులైన వారిని పట్టుకొని శిక్షిస్తామని హామీ ఇచ్చి మరణానికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేశామని కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తామని స్పష్టం చేయడం తోటి కుటుంబసభ్యులు ఆందోళన విరమించారు.

## ప్రజలుతమ ఆరోగ్యం పట్లఅప్రమత్తంగా ఉండిసకాలంలో సరైన వైద్య సేవలు పొందాలి

### వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష



**విజేత ,గణపురం :** గణపురం మండల ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితి పట్ల అప్రమత్తంగా ఉండాలని సకాలంలోసరైన వైద్య సేవలు పొందాలనిగణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డాక్టర్ అనూష ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని నిరంతరం తెలుసుకోవాలని సూచించారు.రోజూ వ్యాయామం యోగా సాధన పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహిస్తుందని,ఈ సంవత్సరం ఆరోగ్యానికి కలిసి విజ్ఞానానికి మద్దతుగా నిలుద్దాం అనే అంశంతో ఆరోగ్య సేవల్లో విజ్ఞానశాస్త్ర ప్రాముఖ్యతను తెలియజేస్తున్నారని పేర్కొన్నారు.వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా వాటిని నివారించుకునే అవకాశం ఉంటుందని, అందరూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నిహారిక డాక్టర్ సుచరిత సూపర్వైజర్ రాజేశ్వరి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయం చేయమంటే దాడులు చేస్తున్నారు




సరిహద్దు రైతులు, పెద్దమనుషులు దౌర్జన్యం.

పంచాయతీకి అని పిలిచి దాడి చేశారు: బాధితుడు

నెల్లూరి రామ కృష్ణ ఆవేదన.

**విజేత ఖమ్మం జిల్లా ప్రతినిధి :-** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో గల రాజేశ్వరపురం గ్రామానికి చెందిన నెల్లూరీ రామకృష్ణ - వాణి దంపతులకు సంబంధించి రాజేశ్వరపురం రెవిన్యూ గ్రామంలో 346 సర్వే నంబర్ నందు 5 ఎకరాల 10 గుంటల వ్యవసాయ భూమి కలదు. డేట్ : 30/12/2025న ఎడి ఖమ్మం 346, 347, 378, 379 సర్వే నెంబర్లకు సంబంధించి సర్వే నిర్వహించి ఉమ్మడి సరిహద్దు రాయినీ సర్వే ద్వారా పాతించారు. మరుసటి రోజు అనగా 31/12/2025న పై సర్వే నంబర్లలో గల 378, 379 సర్వే నెంబర్లకు చెందిన రైతులు సర్వే చేసి పాతిన ఉమ్మడి సరిహద్దు రాయిని అక్రమంగా తొలగించారు. దీనిపైన నేను అనగా నెల్లూరి వాణి ఈ సమస్యపై నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ నందు అక్రమంగా రాయి పీకిన నలుగురిపై ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపైన పోలీసులు విచారణ చేసి ది. 26/03/2026న ఎఫ్ఐఆర్ కేసు నమోదు చేశారు. అక్రమంగా పీకిన సరిహద్దు రాయిని మళ్లీ ఏర్పాటు చేయించాల్సిందిగా పోలీసు వారిని కోరగా పోలీస్ శాఖకు సంబంధం లేదు రెవిన్యూ వారిని సంప్రదించాలని సూచించారు. 06.04.3026 రోజున నేలకొండపల్లి ఎస్సై సంతోష్ మా సరిహద్దు రాయి సమస్యను పరిష్కరిస్తానని తెలిపి చేను వద్దకు ఇద్దరు పెద్దమనుషులను తీసుకొని రమ్మన్నారు. అక్కడకు వెళ్లిన తర్వాత ఎడి ఖమ్మం నిర్వహించిన సర్వేకు విరుద్ధంగా ప్రభుత్వ స్థలానికి చెందిన డొంక ప్రదేశాన్ని ఆక్రమించుకున్న రైతుకు మేలు జరిగేలా.నాకు అన్యాయం చేసేలా.నా వ్యవసాయ భూములోనే గల పొలం స్థలాన్ని దారికి ఇవ్వమని ఇబ్బంది పెట్టారు.ఈ విషయాన్ని మేము వ్యతిరేకించాం.మా భూమి మేము ఎందుకు ఇస్తాము. ఇది మా సొంత భూమి అని ఎస్ఐకి చెప్పి ఇంటికి వెళ్ళిపోయాం. 7/4/2026న మంగళవారం రోజున ప్రభుత్వ డొంక ప్రదేశాన్ని ఆక్రమించిన యలమడి శేఖర్ (సర్వేనెంబర్ 379), పోలంపల్లి ఉపేందర్ (సర్వేనెంబర్ 378), వీరికి అనుకూలంగా ఉన్న పెద్దమనుషులలో జటావ్లి వెంకన్న మళ్లీ ఈరోజు పంచాయతీకి రావాలని స్థానిక పంచాయతీ కార్యాలయానికి సర్పంచ్ దండా రంగయ్య సమక్షంలో పిలిపించారు. ఈ విషయంపై నేను, నా భార్య ఇద్దరం కలిసి గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు వెళ్లాం. ఎడి ఖమ్మం సర్వే ప్రకారం కుదరదు, అది తప్పు అని వారే సొంతంగా నిర్ణయిస్తూ మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేసేలా నీ వ్యవసాయ భూమికి ఎలా వెళ్తావు నీ సంగతి చూస్తా నీ అంత చూస్తా అంటూ బెదిరింపులకు పాల్పడి మాపై (నేను, నా భార్య) దాడులు చేశారు. మా కుటుంబంలో నేను, మా నాన్న, మా తమ్ముడు వికలాంగులం అవ్వడంతో సమాజంలో వెనుకబడి ఉండడం చేత మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారు. నన్ను ఒంటరిగా రమ్మని చెప్పడంతో నేను నా భార్యని తీసుకొని వెళ్ళాను. తీరా అక్కడికి వెళ్లేసరికి అవతల వైపు వ్యక్తులకు సంబంధించి 30 మంది దాకా వత్తాసుగా వచ్చారు. వీరందరూ కలిసి మమ్మల్ని బలవంతంగా ఒప్పందానికి ఒప్పుకోవాలి అంటూ అసభ్యకరమైన పదజాలం వాడుతూ నన్ను, నా భార్యను కొడుతూ ఇష్టానుసారంగా దౌర్జన్యం చేశారు. నన్ను చంపుతాను అంటూ బెదిరింపులకు పాల్పడుతూ మీది మీదికి వచ్చారు. ఈ విషయాలన్నీ పరిగణలోకి తీసుకొని ఎడి ఖమ్మం నిర్వహించిన సర్వే ప్రకారంగా క్షేత్రస్థాయిలో ఉండేలా చూస్తూ మాపై దాడి చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, మాకు వీరందరినీ నుంచి ప్రాణహాని ఉందని, వెంటనే మాకు ప్రాణ రక్షణ కల్పించాలని మీడియా ద్వారా కోరుతున్నామన్నారు.

# ఆరోగ్య పరిరక్షణలో ఆశా కార్యకర్తల సేవలు అమూల్యం







జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ప్రజారోగ్య పరిరక్షణలో ఆశా కార్యకర్తల సేవలు అమూల్యమైనవని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. మంగళవారం టేకుమట్ల మండలం వెలిశాల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆశా కార్యకర్తలకు ఆశా డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11వ తేదీ వరకు ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వాటిని పక్కడ్బందీగా అమలు చేయాలని వైద్య సిబ్బందికి ఆయన సూచించారు. ఆశా కార్యకర్తలు గ్రామ, మండల స్థాయిలో గర్భిణిలు సుఖ ప్రసవాలు జరిగేలా, ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ మాతా శిశు మరణాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి ఆసుపత్రిలో ఎంతమందికి వైద్య సేవలు అందిస్తున్నారు, ఏ ఏ ప్రాంతాల నుండి వైద్య సేవలకు వస్తున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు 70 మంది వరకు వైద్య సేవలకు వస్తున్నారని వైద్యులు తెలుపగా ఓపి సేవలు పెంచాలని సూచించారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పోషణ లోపం ఉన్న చిన్నారులు ఎంత మంది ఉన్నారు అని అడిగి తెలుసుకున్నారు. పోషణ లోపం ఉన్న చిన్నారులు లేరని తెలుపగా అభినందించారు. గ్రామం, మండలం వారిగా పోషణ లోపం ఉన్న చిన్నారుల జాబితా తయారు చేయాలని సూచించారు. బాల్యం నుండి ఆరోగ్యవంతమైన సమాజం తయారు కావాలని స్పష్టం చేసారు. ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగహన కల్పించాలని సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబొరేటరీని పరిశీలించి, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, పరీక్షల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ స్వరూప రాణి, ఎంపీడీవో అనిత, వైద్యులు డాక్టర్ నాగరాణి, హారిక, సర్పంచ్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలును పారదర్శకంగా చేపట్టాలి

జిల్లా కలెక్టర్ దీపక్ తివారి





**విజేత,వికారాబాద్ ప్రతినిధి ;** వరి ధాన్యం కొనుగోలును పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ తెలిపారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో యాసంగి (రబీ) 2025-26 ధాన్యం కొనుగోళ్లపై పౌర సరఫరా సంస్థ ఆధ్వర్యంలో సన్నాహక, శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేపట్టాలన్నారు. ఏ-గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాలుకు 2389 రూపాయలు, సాధారణ వరి ధాన్యానికి 2369 రూపాయల మద్దతు ధరను నిర్దేశించడం జరిగిందని అదే విధంగా సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ను ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ తెలిపారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని టెంట్లు, త్రాగు నీరు సమకూర్చాలని ఆయన తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో విద్యుత్తు సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ధాన్యం 17 శాతం కంటే తక్కువ తేమ ఉన్న రైతులకు టోకెన్ లు ఇచ్చి ధాన్యాన్ని సేకరించాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడా టార్పాలిన్లు, తూకం, తేమ, తూర్పార యంత్రాలు , గోనే సంచులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. దొడ్డు, సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రాలను గుర్తించే విధంగా ప్రత్యేకంగా ఫ్లెక్సీలు ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. దొడ్డు, సన్నరకం ధాన్యాన్ని తరలించేందుకు ప్రత్యేక వాహనాలను సమకూర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ఏవైనా పిర్యాదులు స్వీకరించే విధంగా హెల్ప్ లైన్ ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి, డిఆర్డీఓ శ్రీనివాస్, డిఎంసిఎస్ మోహన్ కృష్ణ, డిసిఎస్ఓ సుదర్శన్, డిసిఎస్ఓ నాగార్జున, డిఏఓ రాజా రత్నం, డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ శ్యామ్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి మహ్మద్ రియాజ్, అదనపు డీఆర్డిఓ నర్సింలు, డిపిఎం కొమురయ్య, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బాలేశ్వర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

సిద్దిపేట జిల్లా కబడ్డి అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సీ సంతోష్



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో కార్మికులుగా. విధులు, నిర్వహిస్తున్న మైస స్వామి నర్సింలు తండ్రి మైసయ్య అకాల మరణం చెందగా విషయం తెలుసుకున్న.బి ఆర్ ఎస్ యువ నాయకుడు సిద్దిపేట జిల్లా కబడ్డి అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సీ సంతోష్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించి తక్షణ సహకారంగా ఆర్థిక సహాయం అందజేశారు.

# మిరప దిగుబడి నాణ్యతను పెంచేందుకు సరైన పద్ధతిలో పంట అవశేషాల నిర్వహణ నేల ఆరోగ్య సంరక్షణ ఏరా ఎరువుల సమతుల్యత పై అవగాహన కార్యక్రమం

జిల్లా ఉద్యాన శాఖ శాస్త్రవేత్త

అట్లూరి ప్రశాంత్ కుమార్





**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జిల్లాలో మిరప తోటల సందర్శన -- రైతులకు శాస్త్రీయ యాజమాన్య పద్ధతులపై అవగాహన మహబూబాబాద్ జిల్లా, మల్యాల ఉద్యాన పరిశోధన స్థానం నుండి జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శాస్త్రవేత్త మరియు హెడ్ డా. ఏ. అట్లూరి ప్రశాంత్ కుమార్ గారు చిట్యాల మండలం గోపాలపురం గ్రామంలో సాగవుతున్న మిరప తోటలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా మిరప కోత అనంతరం చేపట్టాల్సిన సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు విపులంగా వివరించారు. మిరప పంటలో దిగుబడి మరియు నాణ్యతను పెంచేందుకు సరైన పద్ధతుల్లో పంట అవశేషాల నిర్వహణ, నేల ఆరోగ్య సంరక్షణ, ఎరువుల సమతుల్య వినియోగం, కీటక-వ్యాధి నియంత్రణ చర్యల ప్రాముఖ్యతను వివరించారు. రైతులు ఆధునిక పద్ధతులను అనుసరించడం ద్వారా ఖర్చులను తగ్గించి లాభాలను పెంచుకోవచ్చని సూచించారు. అనంతరం జిల్లా ఉద్యానవన శాఖ కార్యాలయంలో కూరగాయల వాలంటీర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో మెరుగైన సాగు పద్ధతులు, పంటల ఎంపిక, నీటి నిర్వహణ, మరియు పంటల రక్షణ అంశాలపై అవగాహన కల్పించారు. రాష్ట్రంలో కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అందిస్తున్న మార్గదర్శకాలను వివరించారు. ఈ సందర్భంగా రైతులకు కూరగాయల మినీ విత్తనాల ప్యాకెట్లను పంపిణీ చేసి, తోటల విస్తరణ చేపట్టాల్సిన సంరక్షణ చర్యలపై అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి ఏ. సునీల్ కుమార్, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస రెడ్డి, ఉద్యాన అధికారి మణి, ఉద్యాన విస్తరణ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈతకు వెళ్లి ఐదో తరగతి విద్యార్థి మృతి



**విజేత చిలకలూరిపేట ;** పట్టణంలో ఈత సరదా ఓ చిన్నారి ప్రాణాలను బలితీసుకుంది. స్థానిక వివరాల ప్రకారం పట్టణంలోని సుభాని నగర్ కు చెందిన చందు అనే ఐదో తరగతి విద్యార్థి, సరదాగా ఈత కొట్టేందుకు సుభాని నగర్ కు అనుకొని ఉన్న వాగు వద్దకు వెళ్లాడు. అయితే, నీటి లోతును అంచనా వేయలేక చందు ప్రమాదవశాత్తు అందులో మునిగిపోయాడు. సమాచారం అందుకున్న వెంటనే అర్బన్ ఎస్ఐ హజరత్తయ్య తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికుల సాయంతో గాలింపు చర్యలు చేపట్టి, నీటిలో మునిగి ఉన్న చందుని బయటకు తీయించారు. దురదృష్టవశాత్తు అప్పటికే బాలుడు మృతి చెందడం జరిగింది.

# ఒత్తిడి లేని జీవితం ఆరోగ్యానికి మూల కారణం




**విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి :** ఆరోగ్యానికి మూల కారణం ఒత్తిడి లేని జీవితం గడపడమే అని కాకినాడ జిల్లా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ ఎస్ ప్రశాంతి పిలుపునిచ్చారు.ఈ మేరకు ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వద్ద జే అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.ఈర్యాలీలో డిప్యూటీ డిఎంహెచ్ఓ ఎస్ ప్రశాంతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడిపేందుకు ఒత్తిడి లేకుండా తమ కుటుంబ సభ్యులతో గడపాలని ఆమె కోరారు. విజ్ఞానానికి అండగా నిలుద్దాం ఆరోగ్యం కోసం కలిసి పని చేద్దాం, మంచి అలవాట్లు ఆరోగ్యానికి సోపానం అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సురేష్, వైద్యులు బి శ్రీకాంత్, సి హెచ్ ఓ పి మాణిక్య కుమారి, హెల్త్ సూపర్వైజర్ కే దైవ కృప, హెల్త్ అసిస్టెంట్లు పి నాని బాబు,ఇ జగదీష్ ,ఎన్ రాజేంద్రప్రసాద్,డి రాజు,జి రవికుమార్, ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ పి లు, ఆశాలు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు నిత్యావసర సరుకులను సమయానికి,పారదర్శకంగా అందిస్తుంది ఎమ్మెల్యే గండ్రసత్య నారాయణ రావు..



**విజేత:శాయంపేట:** శాయంపేట మండలంలోని మాందారి పేట గ్రామంలో బడిగే అశోక్ కి చెందిన నూతన రేషన్ షాపును ప్రారంభించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు నిత్యావసర సరుకులను సమయానికి, పారదర్శకంగా అందిస్తుందని తెలిపారు.గ్రామ స్థాయిలో రేషన్ దుకాణాల ఏర్పాటు ద్వారా ప్రజలకు సులభంగా సరుకులు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఈ కొత్త రేషన్ షాప్ ద్వారా మాందారి పేట గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.ప్రజలు కూడా రేషన్ సరుకులను సద్వినియోగం చేసుకుని కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగు పర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ ,శాయంపేట మండలం ఎమ్మార్వో, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చింతల సాంగ్వీ గ్రామంలో కులదేవతలకు జలాభిషేకాలు ఘనంగా... ఆదివాసీ సంప్రదాయం వెలుగులోకి





**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం చింతల సాంగ్వీ గ్రామంలో ఆదివాసీలు తమ కులదేవతలకు ఐదు రోజుల పాటు భక్తి శ్రద్ధలతో జలాభిషేకాలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం చైత్రమాసం సందర్భంగా గిరిజన గోండు సంప్రదాయం ప్రకారం ఈ కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ ఐదు రోజులపాటు గ్రామానికి చెందిన కన్య బాలికలు ఉదయం, సాయంత్రం ప్రత్యేకంగా గ్రామ దేవతలకు నీటితో అభిషేకం చేస్తూ పూజలు నిర్వహించారు. గ్రామంలోని పెద్దలు, మహిళలు, యువత సభ్యులు కలిసి పూజల్లో పాల్గొని సంప్రదాయాన్ని కాపాడుతున్నారు. పూజల సమయంలో సంప్రదాయ గీతాలు, ఆచారాలు పాటిస్తూ గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. చివరి రోజున కోళ్లను, మేకలను బలి ఇచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గ్రామస్థులు అందరూ కలిసి సమూహిక భోజనాలు నిర్వహించి ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ జలాభిషేకాలు చేయడం వల్ల వేసవి కాలంలో గ్రామంలో శాంతి, సుఖసంతోషాలు నెలకొని, గ్రామ ప్రజలు, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ఆదివాసీలు విశ్వసిస్తున్నారు. పురాతన కాలం నుంచి వస్తున్న ఈ సంప్రదాయాన్ని నేటికీ గిరిజన గ్రామాలు కొనసాగించడం విశేషం. ఆధునిక కాలంలో కూడా తమ సంస్కృతి, ఆచారాలను కాపాడుతూ భక్తితో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఆదివాసీ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో పటేల్ భీంరావ్, దేవరి భుమన్న, మహజన్ హన్మంతు, సిడాం సుబాష్, జగదీష్, యాదవ్ తదితర గ్రామ పెద్దలు, మహిళలు, యువత సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గణపురం నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన అడ్లూరి రాజేశ్వరరావు




**విజేత ,గణపురం :** గణపురం మండలంలో నూతన తహసిల్దారుగా అట్లూరి రాజేశ్వరరావు పదవి బాధ్యతలు చేపట్టారు.గతంలో ఇక్కడ తహసిల్దారుగా పనిచేస్తున్న మధుకర్ సత్యనారాయణ స్వామి ఇటీవల బదిలీలలో భాగంగా మహాదేవపూర్ బదిలీ కాగా ఆయన స్థానంలో అట్లూరి లక్ష్మణరావు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు దేవేందర్ రహమద్ పాషా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 13న భద్రాచలంలో సామూహిక అఖిలపక్ష సమావేశం

టి జి ఓ అసోసియేషన్ ఖమ్మం జిల్లా



**విజేత ఖమ్మం జిల్లా ప్రతినిధి :** ఈ నెల 13 వ తేదీన భద్రాచలంలో ఉదయం 9 గంటల నుండి టీజీజాక్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆధ్వర్యములో భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి 5 పంచాయతీలను ఆ రాములు వారికి దానంగా ఇవ్వాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ-రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతుగా ఒక రోజు ఉమ్మడి రాజకీయ అఖిల పక్షాల పార్టీలు మరియు ఉమ్మడిఖమ్మం జిల్లా ఉద్యోగ జేఏసీ ,ప్రజా సంఘాలు , సకలజనులు భాగస్వామ్య తో సామూహిక అఖిల పక్ష సమావేశమును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఉన్న అన్నీ పార్టీల ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నారు. అదే విధంగా రాష్ట్ర టీజీజాక్ రాష్ట్ర చైర్మన్ మారం జగదీష్ మరియు రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మరియు అగ్ర నాయకులు పాల్గొంటున్నారు. కనుక టీజీవో జిల్లా కార్యవర్గ సభ్యులు వివిధ డిపార్ట్మెంట్స్ పోరమ్స్ అధ్యక్ష కార్యదర్శులు వారి కార్యవర్గ సభ్యులు మరియు టీజీవో మహిళ అధ్యక్ష కార్యదర్శి వారి కార్యవర్గ సభ్యులు టీజీవో హౌస్ బిల్డింగ్స్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు వారి కార్యవర్గ సభ్యులు మరియు జిల్లా గెజిటెడ్ అధికారుల అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.

అక్షర విజేత
బుధవారం-08-ఏప్రిల్-2026

# తడ్కల్‌లో రైతు బజార్ వేలంపాట పూర్తి



**విజేత, కంగ్టి :** కంగ్టి మండలంలోని తడ్కల్ గ్రామంలో రైతు బజార్‌కు సంబంధించిన వేలంపాట కార్యక్రమం మంగళవారం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ వేలంపాటలో రెడ్డి హన్మండ్లు రూ.2.66 లక్షలతో హక్కులను కైవసం చేసుకున్నారు. ఈ ఒప్పందం మార్చి 2027 వరకు అమల్లో ఉండనుంది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఎలిచల సుగుణ మల్లారెడ్డి అధ్యక్షత వహించగా, గ్రామ కార్యదర్శి జ్ఞాన్ దేవ్ పర్యవేక్షణలో నిర్వహించారు. వేలంపాటలో గ్రామ పెద్దలు, రైతులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతు బజార్ ద్వారా స్థానిక రైతులకు తమ పంటలను నేరుగా విక్రయించే అవకాశం లభిస్తుందని, మధ్యవర్తులు తగ్గడంతో రైతులకు మంచి లాభాలు వస్తాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని, రైతులకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమాన్ని అభినందించారు.

# కార్యకర్తలతో కాఫీ విత్ క్యాడర్

## నూతన ఒరవిడికి వడ్డీ శ్రీకారం



**విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ వడ్డి రఘురామ్ నాయుడు "కాఫీ విత్ క్యాడర్" అనే నూతన ఒరవడికి నాంది పలికారు. ఇందులో భాగంగా పట్టణంలోని 1, 5వార్డుల ఇంచార్జిలు కొర్రపాటి వెంకటేశ్వరరావు, కాకర్ల శ్రీనివాస్ ల నివాసాల వద్ద ఆయా వార్డులకు చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితుల గురించి పార్టీ క్యాడర్ తో చర్చించారు. తీసుకోవలసిన కార్యాచరణ అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా వడ్డి రఘురామ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు విసుగుచెందారని అన్నారు. ఇచ్చిన హామీలు అన్ని తుంగలో తొక్కి కాలయాపన చేస్తున్నారని గత ప్రభుత్వ పనితీరు ప్రస్తుత పనితీరు మధ్య వ్యత్యాసం పూర్తిగా ప్రజలకు అర్థమయ్యిం దన్నారు. మోసపూరిత హామీలు నమ్మి ప్రజలు మోసపోయారని అందుకు ఇప్పుడు బాధపడుతున్నారని చెప్పారు . ఎప్పుడు ఎన్నికలు వచ్చినా మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి పట్టం కడతారని, వైసీపీ ప్రభుత్వంతోనే రాష్ట్రం, ప్రజలు సుభిక్షంగా ఉంటాయని ధీమా వ్యక్తం చేశారు.అందుకే ఇప్పటి నుండే కార్యకర్తలు నాయకులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. వారికి ఎటువంటి అవసరం వచ్చినా తాను అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు మానుకొండ శ్రీను, యల్లా దిలీప్,గొల్ల మనిరాజ్ , బోగడపాటి సతీష్, దుర్గ ప్రసాద్, సతీష్. శ్రీను, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో పోలేరమ్మ, అంకమ్మ తల్లి తిరుణాళ్లు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రదాత మండలనేని చరణ్ తేజ



**అక్షర విజేత గణపవరం ;** నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలోని పడమర బజార్ వద్ద వేంచేసియున్న శ్రీ పోలేరమ్మ తల్లి మరియు అంకమ్మ తల్లి తిరుణాళ్లు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రదాత యువ నాయకులు మండలనేని చరణ్ తేజ హాజరయ్యారు. ముందుగా ఆలయానికి చేరుకున్న చరణ్ తేజకు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, ఆయన భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు చరణ్ తేజను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.గ్రామస్తులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనడంతో పడమర బజార్ ప్రాంతం ఆధ్యాత్మిక శోభతో సంతరించుకుంది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# బెల్లంపల్లి దాసరి

# బాణయ్యకు దళిత రత్న అవార్డు....



**విజేత బెల్లంపల్లి :** తెలంగాణ రాష్ట్ర ఎస్సి,ఎస్టి దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాదిగ ఆదేశాల మేరకు మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపకులు రేగుంట సునీల్ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్ర భారతిలో బాబు జగ్జీవన్ రామ్119వ జయంతి ఉత్సవాలలో ఉత్సవాల కమిటీ చైర్మన్ గుమ్మడి సుదర్శన్ బాబు,వైస్ చైర్మన్ మేతరి రోజారాణి మాదిగ ల చేతుల మీదుగా దళిత రత్న అవార్డు అందుకున్నారు.జిల్లాలో దళితుల అభ్యున్నతికి కృషి చేస్తు నిత్యం వారికి అందుబాటులో ఉంటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఆయనకు అవార్డు దక్కడం అభినందనీయమని తెలంగాణ దళిత సంఘాల ఐక్యవేదిక బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దళితరత్న కుంభాల రాజేష్,పలువురు ప్రత్యేకంగా అభినందించారు.ఆయనకు అరుదైన ఈ అవార్డు దక్కడం బెల్లంపల్లి పట్టణ ప్రజలకు గర్వకారణం అని పేర్కొన్నారు.తనకు ఈ అవార్డు దక్కడంతో తన సేవల పట్ల మరింత బాధ్యత పెరిగిందని దళితుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# నాయీ బ్రాహ్మణ సేవా

# సంఘు కార్య వర్గ ఎన్నిక ఏకగ్రీవం...

**విజేత,భీమవరం ;**



భీమవరం నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. మంగళవారం సర్కస్ గ్రౌండ్ సమీపాన ఉన్న సంఘ కార్యాలయంలో సంఘ సభ్యుల సమక్షంలో 2026-2028 మూడు సంవత్సరాలకు జరిగిన ఎన్నికలో అధ్యక్షుడిగా వేపాడ పెద్దిరాజు, ఉపా ధ్యక్షులుగా సారిక దుర్గారావు, తుంపాల సత్తిబాబు, చీపురుపల్లి దేవా, ప్రధాన కార్య దర్శిగా కోడూరి రామకృష్ణ, కోశాధికారిగా గూడపువలస వేణు, సహాయ కార్యదర్శు లుగా నడికూరి మనోహర్, తుంపాల చంద్రశేఖర్రావు, గూడపువలస యేసు, మల్లు వలస లక్ష్మణగణపతి, గౌరవాధ్యక్షులుగా మల్లువలస రఘుబాబు, అవత శ్రీను, తుంపాల వెంకట్రావు, మల్లువలస రాము, మల్లువలస పెద్దిరాజు, చీపురపల్లి సంగన్న, సభ్యులతో ప్రమాణ స్వీకారం సంఘ పెద్దల సమక్షంలో నిర్వహించారు.

# డయాబెటిస్ ఉన్నవారిలో పీరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ సమస్య వేగంగా పెరుగుతోంది....




**విజేత,భీమవరం :** పి.ఏ.డి అనేది కాళ్లకు, పాదాలకు వెళ్లే రక్తనాళాలు ఇరుకుగా లేదా మూసుకుపోవడం వల్ల రక్తప్రసరణ తగ్గిపోవడం అని, దయాబెటిస్ రోగుల్లో ఈ సమస్య తీవ్రంగా ఉండి, చిన్న గాయాలు కూడా మానకుండా పుండ్లుగా మారే ప్రమాదం ఉందని యశోద హాస్పిటల్స్(సికింద్రాబాద్ యూనిట్) అత్యవసర సీనియర్ కన్సల్టెంట్ వాస్క్యులర్ సర్జన్, ఎండోవాస్కులర్ సర్జన్ డా. డి.ప్రభాకర్ అన్నారు. దయాబెటిస్ రోగుల్లో కాళ్లకు రక్తప్రసరణ తగ్గడం (పి.ఏ.డి) పై అవగాహన మంగళవారం స్థానిక లీలా కృష్ణ గ్రాండ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దయాబెటిస్ ఉన్నవారిలో పీరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ (పి.ఏ.డి) సమస్య వేగంగా పెరుగుతోందని వివరించారు. నరాల సమస్య కారణంగా కొందరిలో నొప్పి కూడా తెలియకపోవచ్చని హెచ్చరించారు. నడిచేటప్పుడు కాళ్లలో నొప్పి, కాళ్లు త్వరగా అలసిపోవడం, పాదాలు చల్లగా ఉండటం, మానని గాయాలు, వేళ్లు నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సకాలంలో కాళ్ల రక్తపోటు పరీక్ష, డాప్లర్ స్కాన్ వంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను ముందే గుర్తించి చికిత్స చేయవచ్చన్నారు. దయాబెటిస్ రోగులు రక్త చక్కెరను కట్టుదిట్టంగా నియంత్రించుకోవాలని, పొగతాగడం పూర్తిగా మానాలని, అవసరమైతే మందులు లేదా యాంజియోప్లాస్టీ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి రోజు పాదాలను పరిశీలించడం, గాయాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సలహా తీసుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు. ముందస్తు అవగాహన, సకాలంలో చికిత్సతో కాలు కోల్పోయే ప్రమాదాన్ని పూర్తిగా నివారించవచ్చని డా.ప్రభాకర స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఉభయగోదావరి జిల్లావాసులకు ప్రతి నెల మొదటి మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు యశోద మెడికల్ సెంటర్, హర్ష దయాబెటిక్, ఎండోక్రైన్ క్లీనిక్ లో ఓపిడీలు నిర్వహించబడుతున్నా ఉభయగోదావరి ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మార్కెటింగ్ మేనేజర్ నల్లం బాల వీరబద్ర, భీమవరం మార్కెటింగ్ సహాయక మేనేజర్ లక్ష్మణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచాన్ని మార్చే శక్తివంతమైన సాధనం విద్య...

## 83 మంది విద్యార్థులకు రూ 6 లక్షల స్కాలర్ షిప్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే అంజిబాబు....

**విజేత,భీమవరం ;** ఈ ప్రపంచాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన సాధనం విద్య అని, విద్య ద్వారానే పేదరిక నిర్మూలన, అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం త్యాగరాజ భవనంలో మంగళవారం మలబార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 83 మంది విద్యార్థులకు రూ 6 లక్షల 70 వేల స్కాలర్ షిప్ చెక్కులను ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఈ ఏడాది భారతదేశ వ్యాప్తంగా 2800 మంది విద్యార్థులకు రూ 2.52 కోట్లను కేటాయించడం, వివిధ రాష్ట్రాల్లో 33 వేల స్కాలర్ షిప్‌లను పంపిణీ చేయడం గొప్ప విశేషమని అన్నారు. మలబార్ గ్రూపు లాభాలలో 5 శాతం విద్య, ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, పేదరిక నిర్మూలన వంటి సామాజిక సేవా కార్యక్రమాలకు ఉపయోగించడం అభినందనీయమన్నారు. డీఎస్పీ రఘువీర్ విష్ణు మాట్లాడుతూ ప్రతి




ఏడాది ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్ షిప్ లు అందించడం అద్వితీయమన్నారు. భీమవరంస్టోర్ హెడ్ ఇంతియాజ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో మలబార్ గోల్డ్ ఇప్పటి వరకు 15,626 స్కాలర్ షిప్ లకు మద్దతునందించగా దీని కోసం మొత్తం రూ 7 కోట్ల 96 లక్షల 47 వేలు ఖర్చు చేసిందని, ఈ ఏడాది 2,800 మంది విద్యార్థుల కోసం రూ 2.52 కోట్లను కేటాయించిందన్నారు. బాలికల విద్యపై దృష్టి సారించడం ద్వారా కేవలం వ్యక్తులను మాత్రమే కాకుండా



మొత్తం సమాజాన్ని ప్రగతి పథంలో నడిపించమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. భావి తరాలకు సామాజిక ఆర్థిక పురోగతికి సాధనాలు ఉండేలా కృషి చేస్తున్నామన్నారు. అనంతరం 83 మంది విద్యార్థులకు రూ 6 లక్షల 70 వేల స్కాలర్ షిప్ చెక్కులను అందించారు. కార్యక్రమంలో సిఐ కాళీ చరణ్, వబిలిశెట్టి రామకృష్ణ, దాయన చంద్రజీ, చల్లా రాము, కొప్పినిడి బాబీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రైతులకు పూర్తి సహకారం అందిస్తాం

## ఎమ్మెల్యే బొలిశెట్టి హామీ

**విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** కూటమి ప్రభుత్వం రైతులకు పూర్తి సహకారం అందిస్తుందని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం మండలం అప్పారావుపేట లో కృషి అమృత భారత్ ఎఫ్. పి. సి.లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రబీ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రంను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రైతులను అనేక ఇబ్బందులకు గురి చేసిందని విమర్శించారు. పండించిన ధాన్యం ఎక్కడ అమ్ముకోవాలో, ఏ మిల్లుకు వెళ్లాలో,డబ్బులు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి ఉండేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులకు పూర్తి సహకారం అందించే విధంగా చర్యలు చేపట్టారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమర్థవంతంగా పనిచేసి, రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారన్నా రు. ధాన్యం అమ్మిన 24 గంటల్లో సొమ్ము రైతు ఖాతాలో జమఅవుతుందని చెప్పారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీ యమన్నారు. రెండు సంవత్సరాలుగా ఎలాంటి అంతరాయాలు లేకుండా రైతులకు మేలు చేస్తున్న జేసీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అధికారులు తమ విధులను సమర్థంగా నిర్వహిస్తే నే ప్రభుత్వ ఆశయం ఎరవేరుతుందన్నారు. పండించిన ధాన్యం రైస్ మిల్లులకు చేరిన వెంటనే, సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నారని, గత రెండేళ్లుగా రైతులు, అధికారులు కలిసి పనిచేయడం వల్ల మంచి ఫలితాలు సాధ్యమయ్యాయని అన్నారు.రవాణా ఖర్చుల విషయంలో కూడా ప్రభుత్వం సహాయం చేస్తోందని, ఇప్పటికే నియోజకవర్గానికి సుమారు రూ.5 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం ద్వారా ధాన్యం అమ్మకానికి క్వింటాల్‌కు రూ.100 నుంచి రూ.150 వరకు అదనపు లాభం పొందే అవకాశం ఉందని తెలిపారు.రైతులు ఎవరికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని, జేసీ ఫోన్ నంబర్, కంట్రోల్ రూమ్ నంబర్ ద్వారా ఎలాంటి సమస్యలైనా వెంటనే తెలియజేయాలని సూచించారు. ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తోందని, రైతులు,రైస్ మిల్లర్లు కలిసి సహకరిస్తే సమస్యలు సులభంగా పరిష్కారమ వుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వానికి సహకరిస్తున్న రైస్ మిల్లర్ల అసోసియేషన్ కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, బిజెపి సమన్వయకర్త ఈతకోట తాతాజీ, కృషి అమృత భారత్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు , బిజెపి నాయకుడు కొండపల్లి నగేష్, ప్రభుత్వఅధికారులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.



# అమరావతికి చట్టబద్ధత ఆంధ్రప్రదేశ్ దీర్ఘకాలిక

# అభివృద్ధి, ఆర్థిక స్థిరత్వాలకు స్పష్టత : ప్రత్తిపాటి







**విజేత చిలకలూరిపేట :** రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతిని ప్రకటించడంపై తెలుగుజాతిలో హర్షాతిరేకాలు. హైకోర్టు న్యాయవాదుల విజయోత్సవ ర్యాలీలో మాజీమంత్రి ప్రత్తిపాటి. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ గెజిట్ విడుదల చేయడం పట్ల యావత్ తెలుగుజాతి హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తోందని, రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతికి కల్పించిన చట్టబద్ధత.. రాష్ట్ర అభివృద్ధికి స్థిరమైన స్పష్టతకు నాంది పలికిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి అధికారిక గుర్తింపు లభించడాన్ని స్వాగతిస్తూ, హైకోర్టు న్యాయవాదుల జేఏసీ కన్వీనర్, న్యాయవాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో హైకోర్టు లాయర్లు నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో శాసనమండలి మాజీ స్పీకర్ షరీఫ్, ఎమ్మెల్యేలు, చైర్మన్లు, కూటమి నాయకులతో కలిసి ప్రత్తిపాటి పాల్గొన్నారు. వెలగపూడిలోని హైకోర్టు సిబ్బంది క్వార్టర్స్ నుంచి హైకోర్టు ప్రాంగణం వరకు మంగళవారం జరిగిన ర్యాలీలో ప్రత్తిపాటి, రాజధాని రైతులు, మహిళలతో కలిసి ముందుకు సాగారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో కేక్ కటింగ్ చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏపీ రాజధానిగా అమరావతికి లభించిన చట్టపరమైన గుర్తింపు.. రాజధానికి దక్కిన హోదాతో ఏప్రిల్ 6కు ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు. కేంద్రం జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ(సవరణ) చట్టంతో 2024 జూన్ 2 నుంచే ఏపీ కొత్త రాజధానిగా, ప్రజా రాజధాని అమరావతి నిలిచిందన్నారు. రాష్ట్ర రాజధానిగా అమరావతికి లభించిన గుర్తింపుతో ఆంధ్రప్రదేశ్ దీర్ఘకాలిక అభివృద్ధి, స్థిరత్వాలకు స్పష్టత చేకూరిందన్నారు. పరిపాలనలో సౌలభ్యం, పెట్టుబడుల ఆకర్షణ, పెట్టుబడిదారులకు నమ్మకంతో కూడిన భరోసా లభించడంతో పాటు.. రాష్ట్ర ప్రధాన అభివృద్ధి కేంద్రంగా అమరావతి నిలవనుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. గత పాలకుల అమరావతి విధ్వంసమే లక్ష్యంగా సాగించిన కుట్రలకు వ్యతిరేకంగా నాడు న్యాయవాదులు ప్రత్యక్షంగా, పరోక్షంగా సాగించిన పోరాటానికి నేడు నిజమైన ఫలితం దక్కిందని ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతిని ప్రకటించడం వెనక ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ల నిరంతర కృషి, పట్టుదల, ప్రధాని మోదీ, కేంద్రప్రభుత్వ పెద్దల సహాయ సహకారాలు దాగి ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, తదితరులు పాల్గొన్నారు.



# బెల్లంపల్లి దాసరి

# బాణయ్యకు దళిత రత్న అవార్డు....

**విజేత బెల్లంపల్లి :** తెలంగాణ రాష్ట్ర ఎస్సి,ఎస్టి దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాదిగ ఆదేశాల మేరకు మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపకులు రేగుంట సునీల్ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్ర భారతిలో బాబు జగ్జీవన్ రామ్119వ జయంతి ఉత్సవాలలో ఉత్సవాల కమిటీ చైర్మన్ గుమ్మడి సుదర్శన్ బాబు,వైస్ చైర్మన్ మేతరి రోజారాణి మాదిగ ల చేతుల మీదుగా దళిత రత్న అవార్డు అందుకున్నారు.జిల్లాలో దళితుల అభ్యున్నతికి కృషి చేస్తు నిత్యం వారికి అందుబాటులో ఉంటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఆయనకు అవార్డు దక్కడం అభినందనీయమని తెలంగాణ దళిత సంఘాల ఐక్యవేదిక బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దళితరత్న కుంభాల రాజేష్,పలువురు ప్రత్యేకంగా అభినందించారు.ఆయనకు అరుదైన ఈ అవార్డు దక్కడం బెల్లంపల్లి పట్టణ ప్రజలకు గర్వకారణం అని పేర్కొన్నారు.తనకు ఈ అవార్డు దక్కడంతో తన సేవల పట్ల మరింత బాధ్యత పెరిగిందని దళితుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# మహిళల ముగ్గులతో మెరిసిన భీమవరం...

### అమరావతి రాజధాని ఆమోద వేడుకలు...

**విజేత,భీమవరం ;** అమరావతి రాజధానిగా అమోదం పొందడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని, ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్ర భవిష్యత్తుకు కొత్త దిశను నిర్దేశిస్తుందని తెలిపారు. మహిళలు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేయడం ఆనందకరమని, వారి ఉత్సాహం సమాజానికి ఆదర్శమని కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, పొలిట్ బ్యూరో సభ్యురాలు, భీమవరం టీడీపీ ఇంచార్జ్ తోట సీతారామలక్ష్మి సూచనలతో అమరావతి రాజధానిగా చట్టసభల్లో రాజధాని బిల్లు ఆమోదం పొందిన శుభ సందర్భంగా భీమవరం 10వ వార్డులో మహిళలు రంగవల్లులు (ముగ్గులు) వేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గంటా త్రిమూర్తులు మహిళలను ప్రోత్సహిస్తూ వారికి బహుమతులు అందజేశారు. టీడీపీ భీమవరం పట్టణ అధ్యక్షుడు మద్దుల రాము, కార్యదర్శి చల్లబోయిన గోవింద్ మాట్లాడుతూ, అమరావతి రాజధానిగా బిల్లు ఆమోదం ప్రతి



ఆంధ్రప్రదేశ్ ప్రజలకు గర్వకారణమని అన్నారు. ఇది రాష్ట్ర అభివృద్ధికి నాంది పలికే చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. అమరావతి నిర్మాణంతో రాష్ట్రానికి పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరిగి యువతకు మంచి భవిష్యత్తు ఏర్పడుతుందని తెలిపారు. భీమవరం 10వ వార్డు మహిళలు ముగ్గులు వేసి ఆనందం వ్యక్తం చేయడం ఎంతో సంతోషకరమని, ఈ కార్యక్రమం ప్రజల్లో ఉత్సాహాన్ని మరింత పెంచిందని అన్నారు. మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎమ్.డి. షబీనా మాట్లాడుతూ, అమరావతి రాజధానిగా ఏర్పడటం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన అభివృద్ధి అవకాశాలను తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రతి ఒక్కరికీ లాభదాయకమని, ముఖ్యంగా మైనారిటీల అభివృద్ధికి కూడా తోడ్పడుతుందని తెలిపారు. మహిళలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేయడం అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను మరింత బలపరుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మేరగాని నారాయణమ్మ, యలమంచిలి శ్రీనివాసరావు, మాదాసు కనకదుర్గ, గుణ్ణేశ్వరావు, చెరుకు తిరుపతిరావు, కాపా అమరబాబు, మరపట్ల శ్యాంబాబు, బొత్స వెంకట రమణ, గంధం రాధ, శ్రీలక్ష్మి, పాలా అబ్బులు, చల్లబోయిన జయరాజు, పాలా శ్రీరామదాసు, రమేష్, వీరవల్లి భార్గవ్, చింతపల్లి బాలాజీతో పాటు కూటమి నాయకులు, వార్డు నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మూడు రెట్లు లాభం ఆశచూపి మోసాలకు పాల్పడుతున్న నకిలీ నోట్ల ముఠా అరెస్ట్....

### రూ. 2 కోట్ల విలువైన డమ్మీ కరెన్సీ స్వాధీనం.....

**విజేత,భీమవరం;** పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ఐపీఎస్., ఆదేశాల మేరకు, భీమవరం డీఎస్పీ రఘువీర్ విష్ణు పర్యవేక్షణలో, భీమవరం వన్ టౌన్ పోలీసులు అత్యంత చాకచక్యంగా వ్యవహరించి అమాయక ప్రజలను మోసం చేస్తున్న ఒక నకిలీ నోట్ల ముఠాను పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను భీమవరం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం. నాగరాజు విలేకరుల సమావేశంలో వెల్లడించారు.నిందితులు అమాయక ప్రజలకు మూడు రెట్లు అధిక లాభం వస్తుందని ఆశ చూపి, 'చిల్డ్రన్ బ్యాంక్' అని ముద్రించిన డమ్మీ నోట్లను అసలైనవిగా నమ్మించి వంచించేవారు. ఈ క్రమంలో భీమవరానికి చెందిన ఒక వ్యక్తి నుండి రూ. 3 లక్షలు కాజేసేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో, ఏఎంసీ మార్కెట్ యార్డ్ గెస్ట్ హౌస్ సమీపంలో ఇన్స్పెక్టర్ ఎం. నాగరాజు, ఎస్సైలు బి.వై. కిరణ్ కుమార్, ఎస్.వి.వి.ఎస్. కృష్ణాజి మరియు సిబ్బందితో కలిసి నిందితులను వల పన్ని పట్టుకున్నారు. ఈ కేసులో అరెస్ట్ అయిన వారిలో బిక్కవోలు మండలానికి చెందిన కొవ్వూరి గోపి చంద్ర రెడ్డి (23), జంగారెడ్డి గూడెంకు చెందిన వేముల మోహన సాయి (26) మరియు బర్రె సుధీర్ ఉన్నారు.నిందితుల వద్ద నుండి సుమారు రూ. 2 కోట్ల విలువైన డమ్మీ కరెన్సీ (400 బండిల్స్), 18 డమ్మీ నోట్ల కట్టలు, ఎనిమిది 500 రూపాయల అసలు నోట్లు, నేరానికి ఉపయోగించిన కారు మరియు రెండు నకిలీ నంబర్ ప్లేట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై భీమవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో జతీ చీశీ: 81/2026, ఖ/ం 318(4), 179 దీచీ కింద కేసు నమోదు చేసి, నిందితులను కోర్టులో జరుపరచగా గౌరవ కోర్టు వారికి 15 రోజుల రిమాండ్ విధించింది.తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు




సంపాదించాలనే ప్రలోభాలకు లోనై ప్రజలు మోసపోవద్దని, ఇటువంటి అనుమానాస్పద వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే తక్షణమే పోలీసులకు తెలియజేయాలని ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఎం. నాగరాజు గారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రామసముద్రం మండల ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి బదిలీ



**విజేత రామసముద్రం :** రామసముద్రం మండలంలో విధులు నిర్వహిస్తున్న ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి బదిలీ అయ్యారు. మంగళవారం అన్నమయ్య జిల్లా ఎస్పీ దీరజ్ కునిబిల్లి ఉత్తర్వులు జారీ చేశారు.ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి తం బళ్లపల్లె నియోజకవర్గం మొలకలచెరువు పోలీస్ స్టేషన్ కి బదిలీ అయ్యారు. కడప పోలీస్ కార్యాలయంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న మండలానికి హృషికేశవ రెడ్డి బదిలీ పై రానున్నారు. ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నాకు సహాయ సహకారాలు అందించిన సిబ్బందికి, ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్న నాపై మీరు చూపిన ఆదర అభిమానాన్ని మరువనన్నారు.

# కె సి పల్లె గ్రామపంచాయతీ లోని చెత్త సంపద తయారీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపిడిఓ లతీఫ్

**విజేతరామసముద్రం :** మండలంలోని కె సిపల్లె గ్రామపంచాయతీలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని మంగళవారం మండల మండల పరిషత్ అభివృద్ధి అధికారి లతీఫ్ ఖాన్ ఆకస్మిక తనిఖీ చేసారు. గ్రామ పరిధిలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రమును తనిఖీ చేసి వర్మీ కంపోస్టు తొట్టెలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.కార్మికులతో మాట్లాడుతూ పై అధికారులు ఐ వి ఆర్ఎస్ ఫోన్ కాల్ పట్ల అప్రమత్తంగా ఉండి గ్రామపంచాయతీ పరిధిలో ఇంటింటా చెత్త సేకరణ జరుగుతుందా అనే ప్రశ్నకు ఒకటి నొక్కాలని దీనిపట్ల ప్రజలందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా ఎంపిడివో లతీఫ్ ఖాన్, పంచాయతీ ఇంజనీరింగ్ అసిస్టెంట్ చైతన్య,స్వర్ణ గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆత్మహత్యకు పాల్పడ్డ వ్యక్తిని కాపాడిన పెట్రోలింగ్ పోలీసులు


### ఒక నిండు ప్రాణాన్ని కాపాడినందుకు అభినందనలు తెలిపిన సిఐ రవికుమార్.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఆత్మహత్యకు పాల్పడ్డ వ్యక్తిని పెట్రోలింగ్ సిబ్బంది సమయానికి చేరుకొని ఆస్పత్రిలో చేర్పించి ప్రాణాన్ని కాపాడారు. పోలీసుల వివరాల ప్రకారం మంగళవారం ఆదిభట్లకు 100 కాల్ రావడంతో ఆ కాల్ లో ఒక వ్యక్తి సూసైడ్ చేసుకుంటున్నాడు అని అతని పేరు రవిరాజ్ అని కాపాడమని కాల్ చేశాడు. ఆ టైంలో పెట్రోలింగ్ వెహికల్ లో విధులు నిర్వహిస్తున్నటువంటి హెడ్ కానిస్టేబుల్ బి.బాలరాజు డ్రైవర్ ఏఆర్పిసి రాజేందర్ ఆ కాల్ అటెండ్ అయినారు. ఆ వ్యక్తి భార్య ఫోన్ తో సూసైడ్ వ్యక్తికి కాల్ చేసి మాట్లాడాడు. ఆయన అతని ఆచూకీ చెప్పడానికి నిరాకరించాడు. ఈ విషయాన్ని ఉన్నత అధికారులు అయినా ఆదిభట్ల సీఐ రవికుమార్ కి, ఎస్సై డి.వెంకటేష్ కి తెలిపారు. వారు అతని యొక్క లైవ్ లొకేషన్ పెట్టారు. ఆ ప్రదేశానికి వెళుతూ ఏవీఎస్ హాస్పిటల్ కి సంబంధించిన మొబైల్ కి సమాచారాన్ని తెలియజేసి ఇబ్రహీంపట్నం లిమిట్స్ లో ఉన్న సాయి గూడెం గ్రామంలో ఆ వ్యక్తి సూసైడ్ చేసుకొని అపస్మారక స్థితిలో వ్యక్తి తన బట్టలలో బాత్రూం పోవడం జరిగింది. అయినా వెనుకడుగు వేయకుండా అట్టి వ్యక్తిని ఆదిభట్ల పెట్రోల్ వన్ వాహనంలో ఎక్కించుకొని సాయి గూడెం గ్రామం దగ్గరలో అంబులెన్స్ లో వెక్కించి ఏవీఎస్ హాస్పిటల్ కు పంపారు. అప్పటికి ఆ వ్యక్తిని మాట్లాడించుకుంటూ వారి కుటుంబ సభ్యులని అతనితోపాటు ఏవీఎస్ హాస్పిటల్ కు పంపించడం జరిగింది. ఒక నిండు ప్రాణాన్ని కాపాడినందుకు ఆదిభట్ల సీఐ రవికుమార్ పెట్రోల్ మొబైల్ స్టాఫ్ ని అభినందించారు.

# భద్రాచలం నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా గాజర్ల అశోక్ అలియాస్ ఐతు నియామకం

### బూత్ లెవల్ ఏజెంట్ల నియామకంపై టీపీసీసీ దృష్టి"



**విజేత,జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ ఏ) నియామక ప్రక్రియను వేగవంతం చేసేందుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కీలక నిర్ణయాలు తీసుకుంటోంది.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రత్యేక కోఆర్డినేటర్లను నియమిస్తూ పార్టీ బలపరిచే దిశగా చర్యలు చేపట్టింది.ఈ నేపథ్యంలో ఐ119-భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా గాజర్ల అశోక్ ను నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలు జారీ చేశారు.గాజర్ల అశోక్ గతంలో టీపీసీసీ అధికార ప్రతినిధిగా పనిచేయడంతో పాటు,రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించారు.మేడ్చల్ జిల్లా డీసీసీ కమిటీల ఇన్‌చార్జ్‌గా, డోర్నకల్ మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీకి ఎనలేని సేవలందించారు.ప్రస్తుతం ఆయనకు భద్రాచలం నియోజకవర్గంలో బూత్ లెవల్ ఆఫీసర్ల నియామక బాధ్యతలను అప్పగించడం పార్టీ ఆయనపై ఉంచిన నమ్మకాన్ని ఎంతగానో సూచిస్తుంది.భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన మాజీ మావోయిస్ట్ నేత గాజర్ల అశోక్ గత సాదారణ ఎన్నికల ముందు పరకాల టికెట్ ఆశిస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరారు, అనంతరం పార్టీ పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించడంతో,రాష్ట్ర స్థాయిలో పార్టీ చేపట్టే అనేక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు.పార్టీ వర్గాల అభిప్రాయం ప్రకారం,ఈ నియామకం ద్వారా భద్రాచలం నియోజకవర్గంలో బూత్ స్థాయి వ్యవస్థ మరింత బలపడడంతో పాటు,రాబోయే ఎన్నికల దిశగా పార్టీకి మద్దతు పెరుగుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది అని పలువురు పలు రకాలుగా ఆశా తెలియజేస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా బూతు లెవల్ ఏజెంట్లు (బిఎల్ఎ) నియామక ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేస్తాడని నమ్మకంతో భద్రాచలం119 అసెంబ్లీ నియోజకవర్గం కోఆర్డినేటర్ గా గాజర్ల అశోక్ (ఐతు)నియామకంపై జయశంకర్ జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు, అభిమానులు,స్నేహితులు, మేధావులు, విద్యావంతులు, బంధుమిత్రులు, గాజర్ల అశోక్ నియామకంపై టిపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞ అభినందనలు తెలియజేశారు.

# బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి!

### జిల్లా అధికార ప్రతినిధి బండారి గంగాధర్!!



**విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామానికి చెందిన బోయిని కొమరమ్మ కుటుంబానికి 46 వేల 500 రూపాయల చెక్కులను పంపిణీ చేసిన మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి,మెదక్ జిల్లా అధికార ప్రతినిధి బండారి గంగాధర్ నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట్ మండల్ గూడూరు గ్రామంలో బోయిని కొమరమ్మ కుటుంబానికి 46500 రూపాయల చెక్కును అందజేశారు.ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదల అయినా సందర్భంగా చిలుముల సుహాసిని రెడ్డి,బండారి గంగాధర్ మాట్లాడుతూ అనారోగ్యం, ప్రమాదాలు తదితర కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ ఎఫ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రభుత్వం వైద్య చికిత్సల కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేయలేని నిరుపేదలకు ప్రభుత్వం అండగా నిలబడడం ప్రభుత్వం అండగాఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాధాకృష్ణ .శ్రీశైలం యాదవ్, దడిగ నరేష్ , కొండి దుర్గేష్, శ్రీనివాస్ రెడ్డి. శంకర్ గౌడ్,చందు,చిన్న యాదవ్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు బెతేస్తా మినిస్ట్రీస్ వారు చిరు సహాయం



**విజేత జీలుగుమిల్లి :** ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం కట్టుకురూ పంచాయతీ పరిధిలోని చిగురుమామిడి గ్రామంలో కొద్దిరోజుల క్రితం జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధిత కుటుంబాలకు తమకు తోచిన చిన్న సహాయం బెతేస్తా మినిస్ట్రీస్ సంఘ సభ్యులు దైవజనురాలు మరియ నక్షత్రం ఆధ్వర్యంలో సంఘ సభ్యులు బాధిత కుటుంబాలను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పడంతో పాటు తక్షణ అవసరాల కోసం చిరు ఆర్థిక సహాయం అందజేశారు. అగ్ని ప్రమాదంలో తమ ఆస్తులు, గృహోపకరణాలు కోల్పోయిన కుటుంబాలకు ఈ సహాయం కొంత ఊరటనిచ్చిందని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# 48వ డివిజన్ లో కోతులను బోనులో బంధించి ఫారెస్ట్ కు తరలించిన కార్పొరేషన్ సిబ్బంది



**విజేత ఖమ్మం జిల్లా ప్రతినిధి :-** స్థానిక 48వ డివిజన్లో గత కొంతకాలంగా కోతుల బెడద విపరీతంగా పెరిగి స్థానికంగా మహిళలు వృద్ధులు, చిన్నపిల్లలు, భయభ్రాంతులకు గురి అవుతూ వారి రోజువారి పనికి అటంకంగా ఏర్పడి మనోవేదన చెందుతున్నారు. ఈ విషయాన్ని డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు గారికీ తెలిపిన వెను వెంటనే స్పందించి,సంబంధిత కార్పొరేషన్ అధికార్లకు తెలియ పరిచి మంగళవారం కార్పొరేషన్ సిబ్బందిచే బోనులో 200 కోతులను బంధించి ఫారెస్ట్ ప్రాంతంలోనికి తరలించడం జరిగింది.సమాచారాన్ని తెలియజేసిన వెను వెంటనే స్పందించి కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు కోతుల బెడద నుంచి విముక్తి కలిగించటం పై సర్వత్ర హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ జవాన్ మరియు సిబ్బంది ప్రాంత నాయకులు విరమణ, తోకల ప్రభాకర్,వీరస్వామి,ఆర్టీసీ బాబు,రాము,రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.



# పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ తరగతులను ప్రారంభించిన బిజెపి జిల్లా అధ్యక్షులు!

### వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్!!





**విజేత,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ శివ్వంపేట మండల అధ్యక్షులు పెద్దపులి రవి అధ్యర్యంలో పండిత్ దిన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ 2026 తరగతుల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసంగ్ నుండి మొదలుకొని భారతీయ జనతా పార్టీగా పేర్కొని భారత ప్రధాని అవ్వడం మన పార్టీకి గర్వకారణం. అదేవిధంగా పార్టీ కోసం ఎందరో మహనీయుల గొప్ప పనులను గుర్తు చేసుకోవాసిన సమయమిది అని అన్నారు.మన ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ఎన్నో పథకాల ద్వారా గ్రామాల నుండి దేశ వ్యాప్తంగా అభివృధి జరుగుతుంది అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్, జిల్లా కార్యదర్శి సాధుల అశోక్, భిక్షపతి, అల్లీపూర్ సర్పంచ్ కుమార్,వార్డు సభ్యులు బోధనం రమేష్, బీజేపీ నాయకులు సద్గుల నర్సారెడ్డి,వినోద్,సంజీవ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి




**విజేతరామసముద్రం :** రామసముద్రం మండలంలోని కేసీ పల్లె గ్రామపంచాయతీ ఎంబాడీ గ్రామంలో సైబర్, క్రైమ్ నేరాలు, ట్రాఫిక్ పై ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి మంగళవారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై ప్రజలతో మాట్లాడుతూ క్రైమ్,, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు జిల్లా ఎస్పీ దీరజ్ కునిబలి ఆదేశాలమేరకు గ్రామంలో పర్యటించి గ్రామస్థులతో ముచ్చటించి వివిధ నేరాలపై భద్రత ప్రమాణాలపై ప్రజలకు క్లుప్తంగా వివరించారు. సైబర్ నేరగాళ్లు ప్రజలను ఏదోవిధంగా మోసాలు చేస్తూ డబ్బులు దోచుకుంటున్నారని వీరి పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరచిత వ్యక్తులు కాల్ చేసి మీకు ఓ టి పి వస్తుందని మీరు చెప్పాలని అడుగుతారని మీరు ఓటీపీ చెప్పకండన్నారు.భూసమస్యలపై గొడవలు పడకండి ఏవైనా భూ సమస్యలు ఉంటే రెవిన్యూ సిబ్బంది మాతో సంప్రదించండన్నారు. ఇంటిలో బంగారం ఎక్కువగా ఉంచుకోకండి బంగారం విపరీతంగా పెరుగుపోవడం వల్ల దొంగ తనాలు జరిగేందుకు ఆస్కారం ఉంటుందని, ప్రతి గ్రామ నడిబొడ్డున, ప్రతిఇంటిలో సీసీ కెమెరాలు పెట్టుకోవాలని, మీగ్రామంలో ఎవ్వరైనా అపరచివ్యక్తులు సంచారం చేస్తే అటువంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని,వారిపై అనుమానం వస్తే పోలీసుల కు తెలియపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, ప్రజలు హాజరయ్యారు.

# బుద్వేల్ గ్రామంలో అనుమతి లేని నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు కొరడా ఝుళిపించారు



**విజేత రాజేంద్రనగర్ :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ గ్రామం టీచర్స్ కాలనీలో అక్రమ నిర్మాణాలపై జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు చేపట్టారు. రాజేంద్రనగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్లో అనుమతులు లేకుండా నిర్మించిన అదనపు అంతస్తులను గుర్తించి కూల్చివేతలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన భవన యజమానులకు ముందుగా నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో అధికారులు కూల్చివేతలు నిర్వహించారు

# నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలి

రోగులకు సరైన వైద్యం అందాలి

భూ భారతి,ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్లో ఉండొద్దు

జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**విజేత , మాసాయిపేట :** జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ రామాయంపేట మండలంలో,నిజాంపేట మండలంలో విస్తృతంగా పర్యటించారు.రామాయంపేట ప్రభుత్వ పాఠశాలలో, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా జరగాలని, విద్యార్థులకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.రామాయంపేట ఎంఎల్ఎస్ పాయింట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నాణ్యమైన బియ్యం పంపిణీ చేయాలన్నారు. స్టాక్ వివరాలను అడిగితెలుసుకున్నారు. నిజాంపేట్ పిహెచ్సి నీ పరిశీలించి రోగులకు మంచి వైద్యం అందాలన్నారు. రోగులకు ఉచితంగా పరీక్షలు అందించాలని వైద్యులకు సూచనలు అందించారు. నిజాంపేట తహసిల్దార్ కార్యాలయన్నీ తనిఖీ చేశారు భూ భారతి దరఖాస్తులను, ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్లో ఉండొద్దు అన్నారు. భూ సర్వే ,ఇసుక సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితురాలికి ఆత్మీయ పరామర్శ

మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి

ఘనంగా నివాళులర్పిస్తున్న వేముల మహేందర్ గౌడ్



**విజేత:మొగుళ్ళపల్లి :** ఇటీవల అనారోగ్యంతో మరణించిన స్నేహితురాలు తండ్రి ఎడ్ల అంజిరెడ్డి కుటుంబ సభ్యులను బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ ఆత్మీయంగా పరామర్శించారు. మృతి చెందిన ఎడ్ల అంజిరెడ్డి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయనకు స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విజన్ 2047 పది సూత్రాలపై సామూహిక చర్చ



**విజేత పోలవరం :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రవేశపెట్టిన విజన్ 2047 డాక్యుమెంట్ లోని పది సూత్రాలపై సామూహిక చర్చ కార్యక్రమం జరిగింది. మంగళవారం పోలవరం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీ సిహెచ్ శ్రీనివాస బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విజన్ 2047 పది సూత్రాలను క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లాలని సూచించారు. పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, స్కిల్ డెవలప్మెంట్, ఇంధన వ్యయ నియంత్రణ వంటి వాటితోనే అభివృద్ధి సాధ్యమని అవుతుందని అన్నారు. ఇలాంటి చర్చ కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త పట్టిసీమ పంచాయతీ కార్యదర్శి కోట ప్రసాద్ చర్చలో ఇంటింటికి నీటి భద్రత అంశంపై మాట్లాడారు. కొండ్రుకోట పంచాయతీ కార్యదర్శి దుర్గా ప్రసాద్ పేదరికం అంశంపై చర్చలో పాల్గొన్నారు. పాత పట్టిసీమ పంచాయతీ కార్యదర్శి యు. రాజారావు పది అంశాలపై మాట్లాడారు. కోరుటూరు పంచాయతీ కార్యదర్శి బి. వెంకటేశ్వర్లు ఇంధన వ్యయ నియంత్రణపై చర్చించారు. ఈ కార్యక్రమానికి యంగ్ ప్రొఫెషనల్ జె. జగదీశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ టి. విజయకుమారి, ఉపాధి హామీ ఏపివో జి. వెంకటేశ్వరావు, పంచాయతీ కార్యదర్శులు, సివిఏపీ యూనిట్ సభ్యులు, ఎంపీడీఓ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను కలిసిన పోలవరం నాయకులు




**విజేత . బుట్టాయగూడెం :** హైదరాబాద్ లోని ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ ను పలువురు కీలక నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొయ్యలగూడెం మండలం లోని వివిధ ప్రాంతాలలో నెలకొని ఉన్న స్థానిక సమస్యలను మరియు అభివృద్ధి ప్రణాళికలను ఎంపీ మహేష్ కుమార్ కు వివరించడం జరిగింది. సమస్యలను సావధానంగా విన్న ఆయన సమస్యలను పరిష్కరించేందుకు మరియు వివిధ అభివృద్ధి పనులకు తన సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని ఎంపీ భరోసా ఇచ్చారు. ఎంపీ ని కలసిన వారిలో పోలవరం ూవీజ చైర్మన్ పొట్టా రామారావు, యూనిట్ ఇంచార్జ్ నాయకులు పసుమర్తి భీమేశ్వరరావు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి బొబ్బర చినరాజు,మండల కార్మిక శాఖ అధ్యక్షులు ఉప్పాడ పెద్దిరెడ్డి, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మనల్లి బాలు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఏసీబీ అధికారులు దాడులు

రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ అసోసియేట్ డీన్ మంతటి గోవర్ధన్





Press Note No. 49 Dated 07.04.2026

ASSOCIATE DEAN, AGRONOMY, COLLEGE OF AGRICULTURE, PROF. JAYASHANKER TELANGANA AGRICULTURE UNIVERSITY, RAJENDRA NAGAR, HYDERABAD IN ACB NET.

possession of the AO at his instance. Fingers of left hand of AO tested positive in chemical test. Thus, the AO performed his duty improperly and dishonestly to obtain undue advantage.

Therefore, the AO is being arrested and produced before the Hon'ble Principal Special Judge for SPE & ACB cases, Nampally for judicial remand. The case is under investigation. The details of complainant are withheld for security reasons.

CELL PHONE NUMBER -1064 (TOLL FREE NUMBER):

In case of demand of bribe by any Public Servant, the public are requested to contact Toll Free Number of ACB i.e., 1064 for taking action as per Law. ACB Telangana can also be contacted through social media platforms WhatsApp (9440446106), Facebook (Telangana ACB), X/formerly twitter (@Telangana ACB). The QR Code of ACB is displayed in all Government offices and prominent public to contact ACB, Telangana. The name and details of the victim/complainant will be kept secret.

Joint Director, Central Zone, Anti-Corruption Bureau, TG, Hyderabad.

**విజేత రాజేంద్రనగర్ :** రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఏసీబీ అధికారులు దాడులు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ అసోసియేట్ డీన్ మంతటి గోవర్ధన్.. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి ఇంకా బహిరంగంగానే కొనసాగుతోందని మరోసారి బయటపడింది. ఫెర్టిలైజర్ లైసెన్స్ మంజూరు చేస్తానంటూ భారీ లంచం డిమాండ్ చేసిన అగ్రికల్చర్ యూనివర్సిటీ అసోసియేట్ డీన్ మంతటి గోవర్ధన్ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు, ఫెర్టిలైజర్ లైసెన్స్ ఇవ్వడానికి గోవర్ధన్ మొత్తం రూ.1 లక్ష 25 వేల లంచం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే బాధితుడు రూ.25 వేలను యూపీఐ ద్వారా ట్రాన్స్ఫర్ చేసినట్లు అధికారులు గుర్తించారు. మిగిలిన రూ.1 లక్ష కోసం గోవర్ధన్ పలుమార్లు ఫోన్ చేసి ఒత్తిడి తెచ్చినట్లు విచారణలో వెల్లడైంది. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు పన్నిన ఉచ్చులో గోవర్ధన్ చిక్కాడు. లంచంగా రూ.1 లక్ష స్వీకరిస్తున్న సమయంలోనే అధికారులు అతన్ని పట్టుకుని అరెస్ట్ చేశారు. పట్టుబడ్డ గోవర్ధన్ను అధికారులు ప్రస్తుతం విచారిస్తున్నారు. మరోవైపు ఎల్బీనగర్లోని అతని నివాసంలో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. ఈ దాడుల్లో కీలక పత్రాలు, నగదు లావాదేవీలకు సంబంధించిన ఆధారాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ గంగసాని శ్రీధర్ మాట్లాడుతూ, లంచం తీసుకుంటూ అధికారిని పట్టుకున్నామని, కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సేవల కోసం లంచాలు డిమాండ్ చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ ఘటనతో రాజేంద్రనగర్ ప్రాంతంలో కలకలం రేగింది. ప్రజలు అధికారుల అవినీతిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# సి.సి.పి.ఎల్ సీజన్ 4 క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్..




**విజేత:చిట్యాల :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న సి.సి.పి.ఎల్ సీజన్--4 క్రికెట్ పోటీలను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ బట్టు కరుణాకర్ తో కలిసి గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు లి గండ్ర సత్యనారాయణ రావు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని శారీరకంగా, మానసికంగా దృఢంగా మారాలని సూచించారు.క్రీడలు కేవలం వినోదానికి మాత్రమే కాకుండా క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు.గ్రామీణ స్థాయిలో ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి వస్తారని అన్నారు. ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని,యువత తమ ప్రతిభను ప్రదర్శించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి గుమ్మడి శ్రీదేవి, ,స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,క్రీడాకారులు,యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మారుతి జిమ్నీ కోసం ఐదు సంవత్సరాల రుణానికి నెలవారీ EMI ఎంత?




మీరు వాహనాన్ని రుణంపై కూడా కొనుగోలు చేయవచ్చు. మీరు ప్రారంభంలో చిన్న డౌన్ పేమెంట్ చేయాలి. అలాగే మిగిలిన మొత్తం ఈఎంఐలుగా మారుతుంది. వీటిని మీరు రుణ వ్యవధి అంతటా నెలవారీగా చెల్లించవచ్చు. మారుతి సుజుకి జిమ్నీలో అత్యధికంగా.. మారుతి జిమ్నీ ఒక విలాసవంతమైన 5-సీట్ల ఆఫ్-రోడ్ %ూఖు%. ఈ మారుతి సుజుకి కారు ఎక్స్-షోరూమ్ ధర రూ.12.32 లక్షల నుండి ప్రారంభమై రూ.14.45 లక్షల వరకు ఉంటుంది. ఈ ఆఫ్-రోడ్ ఎస్యూవీని కొనుగోలు చేయడానికి ఒకేసారి పూర్తి చెల్లింపు చేయవలసిన అవసరం లేదు. మీరు వాహనాన్ని రుణంపై కూడా కొనుగోలు చేయవచ్చు. మీరు ప్రారంభంలో చిన్న డౌన్ పేమెంట్ చేయాలి. అలాగే మిగిలిన మొత్తం ఈఎంఐలుగా మారుతుంది. వీటిని మీరు రుణ వ్యవధి అంతటా నెలవారీగా చెల్లించవచ్చు.

**5 సంవత్సరాల రుణానికి ఎంత %జువీ×% చెల్లించాలి?**

మారుతి సుజుకి జిమ్నీలో అత్యధికంగా అమ్ముడైన మోడల్ ఆల్ఫా (పెట్రోల్). ఈ మోడల్ ధర రూ.13.23 లక్షలు. మీరు ఈ జిమ్నీ మోడల్ను కొనుగోలు చేయడానికి ఐదు సంవత్సరాల రుణం తీసుకుంటే 9% వడ్డీ రేటుతో మీరు నెలకు సుమారు రూ.24,700 %జువీ×% చెల్లించాలి. లోన్ తీసుకున్న తర్వాత వచ్చే 60 నెలల పాటు ఈ వాయిదా చెల్లించాల్సి ఉంటుంది. మీరు ప్రతి నెలా రూ.30,000 వరకు %జువీ×%లు చెల్లించగలిగితే మీరు ఈ రుణాన్ని నాలుగు సంవత్సరాలలో కూడా పూర్తి చేయవచ్చు. ఈ మారుతి కారు కోసం నాలుగు సంవత్సరాల రుణానికి నెలవారీ %జువీ×% చెల్లింపు 9 శాతం వడ్డీతో రూ.29,700 చెల్లించాలి. మీరు జిమ్నీని కొనడానికి తక్కువ %జువీ×% మొత్తాన్ని చెల్లించాలనుకుంటే, మీరు 9 శాతం వడ్డీ రేటుతో ప్రతి నెలా దాదాపు రూ. 21,500 వాయిదాను డిపాజిట్ చేయాలి. మీరు మారుతి జిమ్నీని కొనడానికి ఏడు సంవత్సరాలు రుణం తీసుకుంటే, రుణం తీసుకున్న తర్వాత మీరు 84 నెలల పాటు ప్రతి నెలా దాదాపు రూ. 19,200 ఈఎంఐ చెల్లించాల్సి ఉంటుంది. మారుతి జిమ్నీ లేదా మరేదైనా కారు కోసం రుణం కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు అన్ని పత్రాలను జాగ్రత్తగా చదవడం ముఖ్యం. కార్ కంపెనీలు, బ్యాంకుల మధ్య వేర్వేరు పాలసీల కారణంగా మొత్తం, గణాంకాలు మారవచ్చని గుర్తించకోండి. ఎందుకంటే వడ్డీ రేట్లలో మార్పులు, కారు ధరలో మార్పు తదితర కారణంగా మీరు చెల్లించే నెలవారి మొత్తం పెరగవచ్చు.. లేదా తగ్గవచ్చు.

# రష్యా అధ్యక్షుడు పుతిన్ ఎలోన్ మస్క్.. ఇందులో ఎవరికి ఎక్కువ సంపద ఉంది?



పుతిన్ సంపద గురించి రాజకీయ విమర్శకుడు బోరిస్ నెమ్ట్సోవ్ మాట్లాడుతూ.. పుతిన్ వద్ద 7,000 కార్లు, 43 విమానాలు, 15 హెలికాప్టర్లు ఉన్నాయని, వాటిలో ఒక లగ్జరీ ప్రైవేట్ జెట్ కూడా ఉందని పేర్కొన్నారు. పుతిన్ ప్రైవేట్ జెట్లో 5 మిలియన్ల.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటనకు సంబంధించి వార్తల్లో నిలిచారు. ఇంతలో ఎలోన్ మస్క్ ప్రపంచంలోని అత్యంత ధనవంతుల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నారు. అందుకే మీరు వ్లాదిమిర్ పుతిన్ ధనవంతుడా లేక టెస్లా యజమాని ఎలోన్ మస్క్ అనే డౌట్ రావచ్చు. ఎవరి దగ్గర ఎక్కువ సంపద ఉందో తెలుసుకుందాం.


**ఎలోన్ మస్క్ సంపద**

ముందుగా ఎలోన్ మస్క్ సంపద గురించి తెలుసుకుందాం. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం.. ఎలోన్ మస్క్ నికర ఆస్తుల విలువ దాదాపు %వి%500 బిలియన్లు (సుమారు రూ. 45 లక్షల కోట్లు). టెస్లాతో సహా ఏడు కంపెనీలకు ఎలోన్ మస్క్ సహ వ్యవస్థాపకుడు. టెస్లాతో పాటు మస్క్ రాకెట్ తయారీ సంస్థ స్పేస్ఎక్స్ను కూడా కలిగి ఉన్నారు. ఆయన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంపెనీ వ్యవస్థాపకుడు. నికర విలువ పరంగా మస్క్ ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడు. అయితే పుతిన్ అపారమైన సంపద కలిగి ఉన్నారని, ఆయన కంటే కూడా ధనవంతుడని మస్క్ స్వయంగా చెప్పిన సందర్భాలు చాలా ఉన్నాయి. అందుకే పుతిన్ ఎంత సంపద కలిగి ఉన్నారో తెలుసుకుందాం. ది వీక్ ప్రకారం.. రష్యన్ అధ్యక్షుడి వార్షిక ఆదాయం కేవలం %వి%140,000 (సుమారు రూ.12.6 మిలియన్లు). అతని ఆస్తులలో 800 చదరపు అడుగుల చిన్న అపార్ట్మెంట్, ఒక ట్రైలర్, మూడు కార్లు ఉన్నాయి. అయితే, కథ మరొక వైపు చాలా దిగ్భ్రాంతికరంగా ఉంది. ఆర్థిక దిగ్గజం, రష్యాలో ప్రధాన పెట్టుబడిదారుడు బిల్ బ్రౌడర్ పుతిన్ నిజమైన నికర ఆస్తుల విలువ దాదాపు %వి%200 బిలియన్లు (సుమారు రూ.18,000 బిలియన్లు) ఉండవచ్చని పేర్కొన్నారు. బ్రౌడర్ ప్రకారం.. 2003లో రష్యన్ బిలియనీర్ మిఖాయిల్ ఖోడోర్కోవ్స్కీ జైలు పాలైనప్పుడు పుతిన్ అపారమైన సంపద పేరుకుపోవడం ప్రారంభమైంది.

**7 వేల కార్ల యజమాని:**

పుతిన్ సంపద గురించి రాజకీయ విమర్శకుడు బోరిస్ నెమ్ట్సోవ్ మాట్లాడుతూ.. పుతిన్ వద్ద 7,000 కార్లు, 43 విమానాలు, 15 హెలికాప్టర్లు ఉన్నాయని, వాటిలో ఒక లగ్జరీ ప్రైవేట్ జెట్ కూడా ఉందని పేర్కొన్నారు. పుతిన్ ప్రైవేట్ జెట్లో 5 మిలియన్ల రూపాయల విలువైన బంగారు టాయిలెట్ ఉందని చెబుతారు. ఇంకా పుతిన్ ఖరీదైన గడియారాల సంపదను కూడా కలిగి ఉన్నారు. అతని గడియారాల సేకరణ విలువ 50 మిలియన్ రూపాయలు. పుతిన్ వద్ద 7 బిలియన్ రూపాయల విలువైన సూపర్యాచ్ట్ ఉంది. అయితే ఎక్కువగా చర్చలో ఉన్న ఆస్తి నల్ల సముద్రం తీరంలో ఉన్న పుతిన్ రహస్య భవనం. దీని విలువ 100 బిలియన్ రూపాయలు అని నివేదికలు చెబుతున్నాయి.

# వారిని గుర్తించాం.. అన్క్లెయిమ్డ్ డిపాజిట్స్పై కేంద్రం కీలక ప్రకటన..!




ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రజలు మరచిపోయిన డబ్బును వారికి తిరిగి ఇవ్వవచ్చని తెలియజేయడానికి ఒక జాతీయ ప్రచారాన్ని ప్రారంభించారు. వారు చేయాల్సిందల్లా దానిని గుర్తించడం. ఈ ప్రచారం దేశవ్యాప్తంగా అవగాహనను వ్యాపింపజేస్తుంది. అలాగే బ్యాంకులు, బీమా లేదా.. భారతదేశంలో లక్షలాది మంది ప్రజలు క్లెయిమ్ చేయని డిపాజిట్స్ ఎన్నో ఉన్నాయి. ఇప్పటికే ఆ డబ్బులు బ్యాంకుల్లో ఉండిపోయాయి. క్లెయిమ్ చేయని డిపాజిట్స్ను కూడా వారి కుటుంబాలు తెలుసుకోలేకపోయాయి.వారి కుటుంబాలు కూడా వాటిని తెలుసుకోలేరు. పాత బ్యాంకు ఖాతాలు, మరచిపోయిన లు, మూసివేసిన ఖాతాలు, మెచ్యూరిటీ డిపాజిట్లు, పాత షేర్లు కలిపి, బ్యాంకులు, ఆర్థిక సంస్థలలో క్లెయిమ్ చేయని మొత్తం సుమారు 67,000 కోట్లు (సుమారు 67 బిలియన్లు). కానీ ఇప్పుడు ప్రభుత్వం, ఆర్బీఐ ఈ క్లెయిమ్ చేయని మొత్తాన్ని దాని నిజమైన యజమానులకు తిరిగి ఇవ్వడానికి ఒక ప్రధాన ప్రచారాన్ని ప్రారంభించాయి. ఇప్పటివరకు ఈ క్లెయిమ్ చేయని మొత్తంలో రూ.10,000 కోట్లకు పైగా (సుమారు 10 బిలియన్లు) దాని నిజమైన యజమానులకు తిరిగి అందించినట్లు కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది. గత మూడు సంవత్సరాలలో బ్యాంకులు రూ.10,297 కోట్లను చాలా కాలంగా మరచిపోయిన లేదా నిష్క్రియాత్మక ఖాతాల్లో ఉన్న వ్యక్తులకు తిరిగి ఇచ్చాయని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు . ఏప్రిల్ 2022 నుండి నవంబర్ 2025 వరకు, 3.3 మిలియన్లకు పైగా నిలిచిపోయిన ఖాతాలు తిరిగి యాక్టివ్ చేసినట్లు తెలిపారు. క్లెయిమ్ చేయని డిపాజిట్లలో రూ.10,297 కోట్ల మొత్తాన్ని నిజమైన యజమానులకు లేదా వారి వారసులకు తిరిగి ఇచ్చినట్లు తెలిపారు.

**ప్రభుత్వ ప్రచారం: 'మీ డబ్బు, మీ హక్కు'**

2025 అక్టోబర్లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రజలు మరచిపోయిన డబ్బును వారికి తిరిగి ఇవ్వవచ్చని తెలియజేయడానికి ఒక జాతీయ ప్రచారాన్ని ప్రారంభించారు. వారు చేయాల్సిందల్లా దానిని గుర్తించడం. ఈ ప్రచారం దేశవ్యాప్తంగా అవగాహనను వ్యాపింపజేస్తుంది. అలాగే బ్యాంకులు, బీమా లేదా ఇతర ఆర్థిక సంస్థలలో ఉన్న క్లెయిమ్ చేయని డబ్బును ఎలా తిరిగి పొందాలో ప్రజలకు తెలియజేస్తుంది. అదనంగా క్లెయిమ్ చేయని బ్యాంకు డిపాజిట్లను కనుగొని క్లెయిమ్ చేసే ప్రక్రియను సులభతరం చేయడానికి ఆర్బీఐ ఒక ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది.

# ఒంటరిగా ఉన్నప్పుడు గుండెపోటు..
# ఇలా చేస్తే సెకన్లలోనే ప్రాణాలు సేఫ్



ఒంటరిగా ఉన్నప్పుడు గుండెపోటు వస్తే భయపడకుండా కొన్ని తక్షణ చర్యలు తీసుకోవడం ప్రాణాపాయం నుండి బయటపడటానికి సహాయపడుతుంది. వెంటనే అంబులెన్స్‌కు కాల్ చేసి, ఆస్ప్రిన్ టాబ్లెట్ వేసుకోవడం మర్చిపోవద్దు. ప్రశాంతంగా ఉండి, నెమ్మదిగా శ్వాస తీసుకోవడం ముఖ్యం. ఇలా మరికొన్ని జాగ్రత్తలు తీసుకుని ప్రాణాలను కాపాడుకోవచ్చు. అవేంటో తెలుసుకుందాం.. ఈ మధ్యకాలంలో గుండెపోటు అందరినీ భయపెడుతుంది. ఏజ్‌తో సంబంధం లేకుండా చిన్న నుంచి పెద్ద వరకు అందరినీ ఇది కబళిస్తుంది. ముఖ్యంగా గుండెపోటుతో యువత ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కలిగిస్తుంది. గుండెపోటుకు తక్షణ వైద్య సహాయం అవసరం. ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు గుండెపోటు వస్తే తట్టుకోవడం మరింత కష్టం. కానీ భయపడకుండా, సరైన సలహాలను పాటిస్తే ప్రాణాపాయం నుండి బయటపడవచ్చు. గుండెపోటు సమయంలో ఆందోళన, భయం కలగడం సహజమే అయినప్పటికీ.. జాగ్రత్తగా వ్యవహరించడం చాలా ముఖ్యం.

### అతి ముఖ్యమైన మొదటి అడుగులు

మీకు గుండెపోటు వచ్చిందని అనిపిస్తే వెంటనే అంబులెన్స్‌కు కాల్ చేయండి. ఆ తర్వాత మీకు ఆస్ప్రిన్ అలర్జీ లేకపోతే ఆస్ప్రిన్ ట్యాబ్లెట్ వేసుకోండి. ఇది మీకు రిలీఫ్ ఇస్తుంది. ఈ సమయంలో ఆందోళన పడకుండా ప్రశాంతంగా ఉండటం ముఖ్యం. విశ్రాంతి తీసుకుని, సౌకర్యవంతమైన స్థితిలో కూర్చోండి. మీకు ఇప్పటికే గుండె సమస్య ఉంటే మీ అత్యవసర మందులను దగ్గరలో ఉంచుకోవడం మంచిది. రక్తంలో ఆక్సిజన్‌ను నిర్వహించడానికి నెమ్మదిగా శ్వాస తీసుకోండి. ఈ సమయంలో ఎలాంటి శారీరక శ్రమ చేయకూడదు. పరిస్థితి మరింత క్లిష్టతరం కాకుండా ఉండటానికి ఏదైనా తినడానికి లేదా త్రాగడానికి ప్రయత్నించవద్దు.

### గుండెపోటు అంటే ఏమిటి?

గుండెపోటు లేదా మైయోకార్డియల్ ఇన్ఫార్క్షన్ అనేది చాలా ప్రమాదకరమైన పరిస్థితి. మీ గుండె కండరాల భాగాలకు తగినంత రక్త ప్రవాహం లేనప్పుడు ఇది సంభవిస్తుంది. ఇది సాధారణంగా గుండెలోని ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ధమనులలో అడ్డంకి కారణంగా జరుగుతుంది. రక్త ప్రసరణ లేకపోతే ప్రభావితమైన గుండె కండరం చనిపోవడం ప్రారంభమవుతుంది. రక్త ప్రసరణ త్వరగా పునరుద్ధరించకపోతే అది మరణానికి దారితీస్తుంది.

### గుండెపోటు సంకేతాలు లక్షణాలు

ఛాతీలో అసౌకర్యం: ఛాతీ మధ్యలో కొన్ని నిమిషాల కంటే ఎక్కువసేపు ఉండే లేదా వచ్చి వెళ్ళిపోయే అసౌకర్యం. ఇది బరువుగా, నిండుగా, పిండడం లేదా నొప్పిగా అనిపించవచ్చు. శరీరంలో అసౌకర్యం: చేతులు, వీపు, మెడ, దవడ లేదా కడుపు వంటి పై శరీరంలో నొప్పి లేదా సాధారణ అసౌకర్యం. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది: ఇది ఛాతీలో అసౌకర్యంతో లేదా లేకుండా రావచ్చు. అసాధారణ అనుభూతులు: చల్లని చెమటలు, వికారం, వాంతులు లేదా తలతిరగడం వంటివి కలగడం. పురుషుల కంటే స్త్రీలు ఈ లక్షణాలను అనుభవించే అవకాశం ఎక్కువగా ఉందని వైద్యులు అంటున్నారు.

# ఈ పండును నారింజ కంటే బెస్ట్ అని ఎందుకంటారో తెలుసా?.. ప్రయోజనాలు తెలిస్తే షాకే!




కివి పండు చిన్నగా, చూడటానికి ఆకర్షణీయంగా కనిపించినా, ఇది ఆరోగ్య ప్రయోజనాల పవర్‌హౌస్‌గా చెప్పవచ్చు. ఇందులో విటమిన్ సి, ఫైబర్ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది కేవలం రుచికి మాత్రమే కాదు, మన శరీరంలోని ప్రతి భాగానికి మేలు చేస్తుంది. ప్రతిరోజూ కివి పండు తినడం అలవాటు చేసుకుంటే మీ జీవితంలో ఎలాంటి అద్భుతమైన ఆరోగ్య మార్పులు జరుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం. అనేక విదేశీ పండ్లలో కివి ఒకటి. దీని బయటి భాగం కొద్దిగా గరుకుగా ఉన్నా, లోపల ఆకుపచ్చని రంగు, నల్లటి గింజలతో అద్భుతమైన రుచిని, పోషకాలను అందిస్తుంది. వైద్యులు కూడా డెంగ్యూ వంటి రోగాల సమయంలో ప్లేట్‌లెట్స్‌ను పెంచడానికి కివి తినమని సిఫార్సు చేస్తుంటారు. విటమిన్ సి యొక్క అపారమైన మూలమైన కివిని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం వలన, మీ నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది, జీర్ణ సమస్యలు మటుమాయమవుతాయి మరియు గుండె జబ్బుల నుండి రక్షణ లభిస్తుంది. ఈ పండు అందించే టాప్ 10 ఆరోగ్య ప్రయోజనాల జాబితాను వివరంగా చూద్దాం.

### కివి పండు తినడం వలన కలిగే 10 ప్రధాన ప్రయోజనాలు

1. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది

కివి పండు రక్తపోటును తగ్గించడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇందులో ఉండే పొటాషియం రక్త నాళాలను సడలించి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది.

2. రోగనిరోధక శక్తిని పెంచుతుంది

కివి పండులో నారింజ పండు కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. ఇది మీ రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేసి, జలుబు, ఫ్లూ వంటి సాధారణ అంటువ్యాధుల నుండి రక్షిస్తుంది.

3. జీర్ణక్రియకు సహాయపడుతుంది

కివి పండులో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. దీనిలోని 'యాక్టినిడైన్' అనే ఎంజైమ్ ఆహారంలోని ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయడంలో సహాయపడుతుంది, తద్వారా అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి.

4. నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది

నిద్రలేమితో బాధపడేవారు రోజూ నిద్రపోయే ముందు ఒకటి లేదా రెండు కివి పండ్లను తింటే మంచిది. కివిలో సెరోటోనిన్ యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి నిద్రను ప్రేరేపించే హార్మోన్లను పెంచి, నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తాయి.

5. చర్మ ఆరోగ్యం యవ్వనం

కివిలో ఉండే విటమిన్ సి మరియు యాంటీఆక్సిడెంట్లు కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. ఇది చర్మాన్ని యవ్వనంగా, మృదువుగా ఉంచడంలో సహాయపడుతుంది మరియు ముడతలను తగ్గిస్తుంది.

6. కంటి చూపును మెరుగుపరుస్తుంది

కివిలో లుటిన్ జియాక్సంతిన్ అనే రెండు శక్తివంతమైన సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి వయస్సు సంబంధిత మస్క్యులర్ డిజెనరేషన్ నుండి కళ్ళను రక్షించడంలో సహాయపడతాయి.

7. రక్తంలో చక్కెర నియంత్రణ

కివి పండు గ్లైసెమిక్ ఇండెక్స్ (%+×%) తక్కువగా ఉన్న పండు. దీనిని తినడం వలన రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా విడుదలవుతాయి, ఇది డయాబెటిస్ ఉన్నవారికి లేదా రక్తంలో చక్కెరను నియంత్రించాలనుకునే వారికి మంచిది.

8. రక్తం గడ్డకట్టడాన్ని నిరోధిస్తుంది

కివి పండులో రక్తం గడ్డకట్టడాన్ని నిరోధించే లక్షణాలు ఉన్నాయి. రోజూ కివి తినడం వల్ల రక్తంలో కొవ్వు (ట్రైగ్లిజరైడ్స్) స్థాయిలు తగ్గుతాయి మరియు రక్తం పల్చగా ఉండటానికి సహాయపడుతుంది.

9. వాపు తగ్గిస్తుంది

దీర్ఘకాలిక వాపును తగ్గించడంలో కివి సహాయపడుతుంది. దీనిలోని యాంటీఆక్సిడెంట్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు శరీరంలో ఏర్పడే వాపును, నొప్పిని తగ్గిస్తాయి.

10. గర్భధారణ సమయంలో ప్రయోజనకరం

కివిలో ఫోలేట్ అధికంగా ఉంటుంది. ఇది గర్భిణీ స్త్రీలకు చాలా ముఖ్యం, ఎందుకంటే ఇది పిండం మెదడు నాడీ వ్యవస్థ అభివృద్ధికి తోడ్పడుతుంది ఏదైనా ఆహార అలవాటును ప్రారంభించే ముందు లేదా మీకు ఏదైనా వైద్యపరమైన సమస్య ఉంటే, వైద్య నిపుణుడిని సంప్రదించడం మంచిది.

# 2 వారాల పాటు మెంతులు తీసుకుంటే ఏమవుతుందో తెలుసా?



మెంతి గింజల్లో అధికంగా ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అలాగే కడుపులో చికాకు, మలబద్ధకం తదితర సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుంది. అందుకే మెంతిగింజలు తీసుకోవడం వల్ల మంచి ప్రయోజనం లభిస్తుంది. ఒక టేబుల్ స్పూన్ మెంతులు గింజలను.. మెంతులు ఆరోగ్యానికి మంచిదనే విషయం అందరికీ తెలిసిందే. మెంతుల్లోని ఫైబర్, ప్రోటీన్, ఐరన్, కాల్షియం, సోడియం, పొటాషియం, విటమిన్-డి, విటమిన్- సి తదితర పోషకాలు ఉంటాయని, మెంతులో ఆరోగ్యానికి ఎంతో మంచివని నిపుణులు సూచిస్తున్నారు. అయితే అయితే వరుసగా రెండు వారాల పాటు మెంతులు తింటే ఏమవుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

**రక్తహీనతను తొలగిస్తుంది:** మెంతి గింజలు శరీరంలోని రక్తహీనతను తొలగించడంలో బాగా పని చేస్తాయి. ఇందులో కరిగే ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిని స్థిరంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది: డయాబెటిస్ ఉన్నవారికి ఇది మంచి ఔషధమని నిపుణులు చెబుతున్నారు. మెంతులు పేగుల్లో కొలెస్ట్రాల్‌ను తగ్గించేందుకు పని చేస్తుంది. అలాగే కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉండడం వల్ల గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది. అలాగే రక్త ప్రసరణ మెరుగుపడుతుంది.

**జీర్ణక్రియ:** మెంతి గింజల్లో అధికంగా ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అలాగే కడుపులో చికాకు, మలబద్ధకం తదితర సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుంది. అందుకే మెంతిగింజలు తీసుకోవడం వల్ల మంచి ప్రయోజనం లభిస్తుంది. ఒక టేబుల్ స్పూన్ మెంతులు గింజలను రాత్రంతా నీటిలో నానబెట్టి. మరుసటి రోజు ఉదయం ఖాళీ కడుపుతో వాటిని తింటే అద్భుతమైన ప్రయోజనాలు ఉంటాయంటున్నారు.

**అధికం తీసుకుంటే కూడా ప్రమాదమేనట:** మెంతులను అధిక మొత్తంలో తీసుకోవడం వల్ల కొన్నిసార్లు అలెర్జీ వంటి సమస్యలు తలెత్తవచ్చు. కొంతమందిలో విరోచనాలు, వికారం, తల తిరగడం వంటి సమస్యలు కనిపించవచ్చు.

**అలర్జీ ఉన్నవారు:** అలెర్జీలు ఉన్న వారు మెంతి గింజలు తినే ముందు వైద్యుడిని సంప్రదించి సలహాలు తీసుకోవడం ఉత్తమమని వైద్యులు సూచిస్తున్నారు. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించాలని సూచిస్తున్నాము.

# చలికి దుప్పటి నిండా కప్పుకుని నిద్రపోతున్నారా.. ఈ విషయం తెలిస్తే మళ్లీ ఆ తప్పు చెయ్యరు..



### ఇన్ఫెక్షన్ గుండెపై ప్రభావం

ఈ అలవాటు కేవలం నిద్ర నాణ్యతను తగ్గించడమే కాకుండా, కొన్ని ఇతర ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది.

**అలెర్జీలు, ఇన్ఫెక్షన్లు:** నోటి నుండి వచ్చే తేమ దుప్పటి లోపల చిక్కుకుపోయి, అక్కడ వెచ్చని, తేమతో కూడిన వాతావరణాన్ని సృష్టిస్తుంది. ఇది బూజు పెరుగుదలకు, అలెర్జీ కారకాలకు అనుకూలమైన వాతావరణాన్ని ఇస్తుంది. ఫలితంగా శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, అలెర్జీల ప్రమాదం పెరుగుతుంది.

**నిద్ర నాణ్యత:** ఆక్సిజన్ లేకపోవడం వల్ల మెదడు రాత్రంతా విశ్రాంతి లేకుండా ఉండి గాఢ నిద్రకు ఆటంకం కలుగుతుంది. ఇది రోజంతా బద్ధకాన్ని పెంచుతుంది.

**గుండెపై ఒత్తిడి:** అధికంగా పీల్చుకోవడం వల్ల రక్త నాళాలపై ఒత్తిడి పెరిగి, హృదయ స్పందన రేటు, రక్తపోటు ప్రభావితమవుతాయి.

### చలిలో నిద్రించడానికి సరైన మార్గం

సురక్షితమైన, ఆరోగ్యకరమైన నిద్ర కోసం మీ ముఖం కప్పుకునే అలవాటును పూర్తిగా మానుకోవాలి. దీనికి బదులుగా ఈ సరైన పద్ధతులను పాటించండి.

**వెచ్చని వస్త్రాలు:** చలిని నివారించడానికి వెచ్చని బట్టలు, టోపీ, సాక్స్ ధరించి నిద్రపోండి. ఎందుకంటే శరీరంలోని వేడి ప్రధానంగా తల, కాళ్ళ ద్వారా విడుదలవుతుంది.

దుప్పటి స్థానం: దుప్పటిని మీ మెడ వరకు మాత్రమే ఉంచండి, ముఖానికి దూరంగా ఉంచండి.

**హీటర్ వాడకం:** పడుకునే ముందు గదిని వెచ్చగా చేయడానికి హీటర్‌ను ఉపయోగించండి. కానీ నిద్రించే ముందు దాన్ని తప్పకుండా ఆపివేయండి. ఆరోగ్యకరమైన నిద్ర కోసం, చలికాలంలో సరైన జాగ్రత్తలు తీసుకోవడం అత్యవసరం.

చలికాలంలో దుప్పటితో ముఖం కప్పుకుని నిద్రపోవడం వలన శ్వాస వ్యవస్థకు, ఆరోగ్యానికి ప్రమాదం. ఇది ఆక్సిజన్ తగ్గి, కార్బన్ డయాక్సైడ్ పెంచి మెదడు, గుండెపై ఒత్తిడి పెంచుతుంది. ఇన్ఫెక్షన్లు, నిద్రలేమి, అలసటకు దారితీస్తుంది. ముఖాన్ని కప్పుకుండా వెచ్చని దుస్తులు ధరించి, దుప్పటిని మెడ వరకు మాత్రమే ఉంచి, హీటర్‌ను జాగ్రత్తగా వాడటం ద్వారా సురక్షితమైన నిద్రను పొందవచ్చు. చలికాలం వచ్చిందంటే చాలా మంది చలి నుండి రక్షణ కోసం దుప్పటి లేదా బెడ్‌షీట్‌తో ముఖం మొత్తం కప్పుకుని వెచ్చగా నిద్రపోవడానికి ఇష్టపడతారు. ఆ సమయంలో అది సౌకర్యంగా అనిపించినప్పటికీ ఈ అలవాటు మీ శ్వాస వ్యవస్థకు, మొత్తం ఆరోగ్యానికి చాలా హానికరం. ఈ పద్ధతి మీ ఊపిరితిత్తులకు అందే తాజా గాలి పరిమాణాన్ని తగ్గిస్తుంది. ఇది అనేక తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది.

### ఆక్సిజన్ తగ్గి కార్బన్ డయాక్సైడ్ పెరుగుదల

మీరు మీ ముఖాన్ని దుప్పటితో కప్పుకున్నప్పుడు, మీరు వదిలేసిన గాలి దుప్పటి లోపల చిక్కుకుపోతుంది. తదుపరి శ్వాస తీసుకున్నప్పుడు మీరు కార్బన్ డయాక్సైడ్ అధికంగా ఉన్న గాలినే మళ్ళీ పీల్చుకుంటారు. శరీరంలో ఆక్సిజన్ కొరత ఏర్పడటం వల్ల మీ మెదడు, గుండెపై తీవ్ర ఒత్తిడి పడుతుంది. ఆక్సిజన్ తక్కువగా ఉండి ఎక్కువగా ఉన్న గాలిలో నిద్రపోవడం వల్ల ఉదయం తలనొప్పి, అలసట, నోరు ఎండిపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. 12 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో ఈ ప్రమాదం మరింత అధికంగా ఉంటుంది.

# బేకింగ్ సోడాను బెడ్ కింద పెడితే ఏమవుతుంది.. ఈ రహస్యం తెలిస్తే అవాక్కే..



బేకింగ్ సోడా వంటతో పాటు ఇప్పుడు మీ నిద్ర నాణ్యత, గది గాలి శుభ్రతను మెరుగుపరచడానికి కొత్త ట్రెండ్‌గా మారింది. సోడియం బైకార్బోనేట్ దుర్వాసనలను గ్రహించి, గాలిని తాజాగా మారుస్తుంది. ఇది పడకగదిలో శ్వాస సమస్యలను తగ్గించి, నిద్రను మెరుగుపరుస్తుంది. దీనిని ఎలా ఉపయోగించాలి అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. వంటగదిలో కేకులు, అప్పాలు చేయడానికి లేదా కొన్ని మొండి మరకలను తొలగించడానికి మాత్రమే ఉపయోగించే బేకింగ్ సోడా ఇప్పుడు కొత్త ట్రెండ్‌గా మారింది. ఈ రోజుల్లో చాలా మంది ప్రజలు తమ నిద్ర నాణ్యత, గదిలోని గాలి శుభ్రత గురించి ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్యకు బేకింగ్ సోడా చాలా చవకైన, ప్రభావవంతమైన పరిష్కారం అని నిపుణులు, సోషల్ మీడియా వినియోగదారులు చెబుతున్నారు.

### బేకింగ్ సోడా రహస్యం ఏమిటి?

బేకింగ్ సోడాలో ఉండే సోడియం బైకార్బోనేట్ అనేది తేలికపాటి ఆల్కలీన్ స్వభావం కలది. దీని ముఖ్యమైన లక్షణం ఏమిటంటే.. ఇది గాలిలోని దుర్వాసనలను గ్రహించే అద్భుతమైన సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.

### గాలి నాణ్యత మెరుగుదల

బేకింగ్ సోడా గదిని పరిమళభరితంగా చేయకపోయినా దుర్వాసనను తొలగించి గాలిని తాజాగా మారుస్తుంది. పడకగదిలోని కాలుష్యం లేదా దుమ్ము కారణంగా మీకు ఊపిరాడనట్లు అనిపించినప్పుడు, బేకింగ్ సోడా ఉపయోగపడుతుంది.

### నిద్ర సమస్యలకు పరిష్కారం

రాత్రిపూట ముక్కు మూసుకుపోవడం లేదా ఊపిరాడకపోవడం వల్ల నిద్ర పట్టడంలో ఇబ్బంది పడేవారికి బేకింగ్ సోడా ఒక చవకైన ఉపశమన మార్గం. ఇది చిన్నపాటి శ్వాస సమస్యలను ఎదుర్కోవడంలో సహాయపడుతుంది. ముఖ్య గమనిక: తీవ్రమైన అలెర్జీలు లేదా శ్వాస సమస్యలు ఉన్నవారికి బేకింగ్ సోడా ఎయిర్ ప్యూరిఫైయర్‌కు లేదా డాక్టరు సలహాకు ప్రత్యామ్నాయం కాదు.

### బేకింగ్ సోడాను ఎలా ఉపయోగించాలి?

మీరు పడకగదిలో గాలి నాణ్యతను మెరుగుపరచడానికి బేకింగ్ సోడాను ఉపయోగించాలనుకుంటే.. ఈ సాధారణ పద్ధతిని అనుసరించండి.. గిన్నె ఎంచుకోండి: శుభ్రమైన గాజు పింగాణీ లేదా మందపాటి ప్లాస్టిక్ కప్పు లేదా చిన్న గిన్నెను తీసుకోండి.

**పొడిని చల్లండి:** ఈ గిన్నెలో బేకింగ్ సోడా పొడిని చదునైన ఉపరితలంపై పడేలా తేలికగా చల్లండి.

**ఉంచాల్సిన స్థలం:** ఆ గిన్నెను ఎవరూ తన్నకుండా లేదా నెట్టకుండా సురక్షితంగా మంచం కింద ఉంచండి. చాలా మంది దీనిని మంచం మధ్యలో ఛాతీకి దగ్గరగా ఉన్న ప్రాంతాన్ని ప్రభావితం చేయడానికి ఉంచుతారు. గాలి నాణ్యతను మెరుగ్గా ఉంచడానికి ప్రతి 3 నుండి 4 వారాలకు ఒకసారి ఆ పాత పొడిని తీసివేసి, కొత్త బేకింగ్ సోడాను మార్చడం చాలా ముఖ్యం. వంటకు మించి ఇంటి వాతావరణాన్ని మెరుగుపరచడంలో బేకింగ్ సోడా చూపించే ప్రభావం దానిపై మీ దృక్పథాన్ని ఖచ్చితంగా మారుస్తుంది.

# తరచూ దురద ఇబ్బంది పెడుతుందా.. లైట్ తీసుకోవద్దు.. ఆ విటమిన్ లోపాలకు సంకేతం కావచ్చు..



కొన్ని సార్లు మనకు ఊరికే దురదపెడుతుంది. దాన్ని గోర్లతో గీరడం ద్వారా అది మరింత తీవ్రం అవుతుంది. అయితే ఇది సాధారణ సమస్య అనుకొని లైట్ తీసుకుంటే పెద్ద పొరపాటే. ఎందుకంటే ఇది దీర్ఘ కాలంలో తీవ్రమైన అనారోగ్యానికి లేదా శరీరంలో పోషకాహార లోపానికి సంకేతం కూడా కావచ్చు. కాబట్టి ఏ విటమిన్ లోపం కారణంగా ఇలాంటి సమస్య వస్తుందో తెలుసుకుందాం పదండి. చాలా మంది తరచూ దురదపెట్టడం అనే సమస్యను ఎదుర్కొంటారు. చాలా మంది ఇది సాధారణ సమస్య, అలర్జీల కారణంగా వస్తుందని అనుకుంటారు. అలా అనుకుంటే పొరపాటే. ఎందుకంటే ఇది దీర్ఘకాలంలో తీవ్ర అనారోగ్యానికి దారి తీయవచ్చు, ఇది శరీరంలోని పోషకాహార లోపానికి సంకేతం కావచ్చు. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, శరీరంలో కొన్ని విటమిన్ల లోపం ఉన్నప్పుడు ఇలాంటి దురద పెడుతుందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి ఏ విటమిన్ లోపం కారణంగా ఇలాంటి సమస్య వస్తుందో ఇక్కడ తెలుసుకుందాం.

శరీరంలో దురద పెంచేందుకు కారణమయ్యే విటమిన్ లోపాలు ఇవే

**విటమిన్ ఎ:** ఎవరికైనా ఏ విటమిన్ లోపం ఉంటే వారికి తరచూ దరుద పెడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ విటమిన్ లోపం వల్ల శరీరం పొరిబారడం, దురద పెట్టడం జరుగుతుందని చెబుతున్నారు. చలికాలంలో ఈ సమస్య మరింత తీవ్రతరం అవుతుందని.. ఎవరైనా ఇలాంటి సమస్య బారీన పడితే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

**విటమిన్ బి12:** విటమిన్ బి12 లోపం వల్ల కూడా శరీరంలో దురద సమస్య ఏర్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ లోపం వల్ల చేతులు, కాళ్లలో ఎక్కువ దురద పెడుతుంది. ఇదే కాకుండా విటమిన్ బి3 లోపం వల్ల కూడా దురద పెడుతుంది. ఈ విటమిన్ లోపాన్ని నియాసిన్ అని కూడా అంటారు.విటమిన్ ఈ, సి: మీకు తెలుసా?

## ఏసీలు కూడా పనికిరావు..

## ఇలా చేస్తే 8 నిమిషాల్లో ఇల్లంతా కూల్.. కూల్‌గా.!



నిజామాబాద్ జిల్లాకు చెందిన ప్రమోద్ అనే ఏసీ టెక్నీషియన్ తక్కువ ధరలో ఏసీ కుండను ఆవిష్కరించాడు. ఇది విద్యుత్ రహితంగా చల్లదనాన్ని అందిస్తూ, పర్యావరణానికి మేలు చేస్తుంది. అంతేకాకుండా, అతడు తయారుచేసిన తక్కువ ఖర్చుతో కూడిన ఆల్కలైన్ వాటర్ అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఎండాకాలం వచ్చిందంటే చాలు.. వేడి, ఉక్కపోతతో జనాలు కొట్టుమిట్టాడుతుంటారు. చల్లని గాలి కోసం వెతుకులాట ప్రారంభిస్తారు. ఫ్యాన్, ఏసీ, కూలర్ ఇలా ఏది దొరికితే దాని కింద చల్లదనాన్ని ఆస్వాదిస్తారు. వివరాల్లోకి వెళ్తే..! నిజామాబాద్ జిల్లా చెక్‌పేట్ గ్రామానికి చెందిన ప్రమోద్ అనే ఏసీ టెక్నీషియన్.. సామాన్య ప్రజల కష్టాలను తీర్చేందుకు తన మేధస్సుకు పదును పెట్టి రెండు అద్భుతమైన ఆవిష్కరణలు చేశాడు. 'ఏసీ కుండ', 'ఆల్కలైన్ వాటర్' పరికరాన్ని రూపొందించాడు. మార్కెట్లో లభించే ఖరీదైన ఏసీలు సామాన్యులకు భారంగా మారిన తరుణంలో, కేవలం మట్టి కుండ, కూలింగ్ ప్యాడ్లు, వట్టివేర్ల సాయంతో తక్కువ విద్యుత్ ఖర్చుతో పనిచేసే ఏసీ కుండను అతడు అందుబాటులోకి తెచ్చారు. ఇది నీటి బాష్పీభవన సూత్రంపై పనిచేస్తూ, వర్షం పడినప్పుడు వచ్చే చల్లదనాన్ని గదిలో నింపుతుంది. మట్టి సహజంగా కార్బన్ డయాక్సైడ్ లాంటి విషవాయువులను పీల్చుకుంటుంది కాబట్టి, ఇది పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుంది. సుమారు 18 కిలోల బరువుండే ఈ కుండలో 35 లీటర్ల నీటిని నింపవచ్చు. దీనివల్ల వచ్చే వట్టివేర్ల సువాసన రక్తపోటు వంటి సమస్యలను తగ్గించడానికి దోహదపడుతుంది. అలాగే తక్కువ ఖర్చుతో కూడిన ఆల్కలైన్ వాటర్ పరికరం. నేటి కాలంలో కలుషిత నీటి వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని గుర్తించాడు. మట్టి పాత్రల ద్వారా సహజ సిద్ధమైన ఆల్కలైన్ నీటిని అందించే మార్గాన్ని కనిపెట్టాడు. మట్టిలో ఉండే స్వతహా సిద్ధమైన గుణాలు నీటిలోని 18 రకాల సూక్ష్మపోషకాలను రక్షిస్తాయి. శరీరంలోని రక్తం జూం స్థాయిని సమతుల్యం చేయడం ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందని నిరూపించాడు. ముఖ్యంగా థైరాయిడ్, షుగర్, బీపీ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి ఈ నీరు ఎంతో మేలు చేస్తుందని ఆయన ల్యాబ్ రిపోర్టుల ద్వారా ధృవీకరించాడు. పక్షవాతంతో బాధపడుతున్న పలువురు పేదలకు ఈ నీటిని ఉచితంగా అందించి, వారి ఆరోగ్యంలో గొప్ప మార్పును చూశాడు. ఆరోగ్యం అనేది కేవలం మందుల మీదనే కాకుండా మనం తాగే నీరు, తినే ఆహారం, ఆలోచనలపై కూడా ఆధారపడి ఉంటుందని అంటున్నాడు.

## బంగారం ధరించి ఎండల్లో తిరుగుతున్నారా?


## అయితే ఈ విషయం తెలుసుకోండి!



వేసవిలో బంగారం కరుగుతుందనే భయం అక్కర్లేదు. సాధారణ ఎండ వేడికి బంగారం కరగదు, దాని ద్రవీభవన స్థానం 1064లీజ. భూమిపై సాధారణ ఉష్ణోగ్రతలు చాలా తక్కువ. ఎండలో ఆభరణాలు వేడిగా అనిపించినా, అది కేవలం ఉష్ణ వాహకత్వం వల్లనే. బంగారం ధరించడం పూర్తి సురక్షితం, కరిగే ప్రమాదం లేదు. వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ఎండల్లో బంగారం ధరించడం సురక్షితమేనా అనే సందేహం చాలా మందిలో కనిపిస్తోంది. ముఖ్యంగా అధిక ఉష్ణోగ్రతల్లో బంగారం కరుగుతుందా అనే ప్రశ్న తరచుగా వినిపిస్తోంది. అయితే నిపుణులు చెబుతున్న దాని ప్రకారం, సాధారణ ఎండ వేడికి బంగారం కరగడం అసంభవమని స్పష్టం చేస్తున్నారు. శాస్త్రీయంగా చూస్తే బంగారం కరుగడానికి సుమారు 1064 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత అవసరం. కానీ భూమిపై సహజంగా నమోదయ్యే అత్యధిక ఉష్ణోగ్రతలు కూడా సాధారణంగా 50 డిగ్రీల సెల్సియస్ పరిధిని మాత్రమే తాకుతాయి. అంటే మనం అనుభవించే ఎండ వేడి బంగారం కరుగడానికి అవసరమైన స్థాయికి చాలా దూరంగా ఉంటుంది. అందువల్ల ఎండల్లో తిరిగినా, బంగారం కరుగుతుందనే భయం అవసరం లేదు. అయితే ఒక విషయం గమనించాల్సి ఉంది. బంగారం మంచి హీట్ కండక్టర్ కావడంతో, అది త్వరగా వేడిని గ్రహిస్తుంది. దీని వల్ల ఎండలో ఎక్కువసేపు ఉండే సమయంలో బంగారు ఆభరణాలు వేడిగా అనిపించవచ్చు. కొన్ని సందర్భాల్లో చర్మానికి స్వల్ప అసౌకర్యం కలిగించవచ్చు, కానీ అది కరుగుదలకు సంబంధించినది కాదు. ఇంకా చాలా ఆభరణాలు స్వచ్ఛమైన బంగారం కాకుండా ఇతర లోహాలతో కలిపి తయారు చేస్తారు. ఈ మిశ్రమాలు కూడా అధిక ఉష్ణోగ్రతల్లో మాత్రమే ప్రభావితమవుతాయి. సాధారణ వాతావరణ పరిస్థితుల్లో వీటికి ఎలాంటి నష్టం ఉండదు. మొత్తంగా చూస్తే ఎండల్లో బంగారం ధరించడం సురక్షితమే. కేవలం వేడి వల్ల ఆభరణాలు కొద్దిగా వేడిగా అనిపించవచ్చు కానీ అవి కరుగుతాయనే భయం అవసరం లేదు. నిపుణుల మాటలో చెప్పాలంటే, బంగారం కరుగడానికి ఎండ వేడి సరిపోదు. అందుకు పరిశ్రమల స్థాయి అధిక ఉష్ణోగ్రతలు అవసరం.

## నేడు లాస్ట్ డే..

## ఈ పొరపాట్లు చేసి ఉంటే సరిదిద్దుకోండి!




పన్ను రిటర్న్ లోపాలను సరిదిద్దడానికి లేదా చూపని ఆదాయాన్ని ప్రకటించడానికి ITR-U (అప్‌డేటెడ్ ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్) సౌకర్యం ఉంది. మార్చి 31 గడువు సమీపిస్తున్న నేపథ్యంలో పన్ను చెల్లింపుదారులు తమ రిటర్న్‌లను సమీక్షించుకోవడం మంచిది. సెక్షన్ 139(8ూ) కింద గరిష్టంగా 48 నెలల్లోపు ITR-U దాఖలు చేయవచ్చు. పన్ను రిటర్న్ దాఖలు సమయంలో కొన్ని ఆదాయాలను మర్చిపోవడం లేదా పొరపాట్లు చేయడం సాధారణమే. అయితే అలాంటి లోపాలను సరిదిద్దుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అందించిన ITR-U (Updated Income Tax Return) విధానం ఇంకా అందుబాటులో ఉంది. మార్చి 31 గడువు సమీపిస్తున్న నేపథ్యంలో పన్ను చెల్లింపుదారులు తమ రిటర్న్‌లను పునఃసమీక్షించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. సెక్షన్ 139(8ూ) కింద అందుబాటులో ఉన్న ఈ సౌకర్యం ద్వారా, పన్ను చెల్లింపుదారులు గతంలో దాఖలు చేసిన రిటర్న్‌లోని పొరపాట్లను సరిచేయవచ్చు లేదా చూపని ఆదాయాన్ని ప్రకటించవచ్చు. అంతేకాకుండా ఇంతకు ముందు రిటర్న్ దాఖలు చేయని వారు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. సంబంధిత అసెస్‌మెంట్ సంవత్సరం ముగిసిన తర్వాత గరిష్టంగా 48 నెలలలోపు ×ు=-ఖ దాఖలు చేయడానికి అనుమతి ఉంది. ఉదాహరణకు ూ్ 2021--22కు గడువు మార్చి 31, 2026 కాగా, ూ్ 2025--26కు ఈ గడువు 2030 వరకు ఉంటుంది. ఈ సౌకర్యం ప్రతి పన్ను చెల్లింపుదారుకు అందుబాటులో ఉన్నప్పటికీ, కొన్ని పరిమితులు ఉన్నాయి. నిల్ లేదా లాస్ రిటర్న్‌ల కోసం ×ు=-ఖ ఉపయోగించలేరు. అలాగే ఇది పన్ను బాధ్యతను తగ్గించే లేదా అధిక రీఫండ్ పొందే విధంగా ఉండకూడదు. సోదాలు, స్వాధీనం లేదా విచారణలు ఇప్పటికే ప్రారంభమైన కేసుల్లో కూడా ఈ ఎంపిక అందుబాటులో ఉండదు. గమనించాల్సిన విషయం ఏమిటంటే ×ు=-ఖ దాఖలు చేయడానికి సాధారణ పన్ను, వడ్డీతో పాటు అదనపు పన్ను కూడా చెల్లించాల్సి ఉంటుంది. ఆలస్యాన్ని బట్టి ఈ అదనపు పన్ను 25 శాతం నుంచి 70 శాతం వరకు పెరుగుతుంది. మొదటి 12 నెలల్లో ఫైల్ చేస్తే 25 శాతం, 24 నెలల్లో 50 శాతం, 36 నెలల్లో 60 శాతం, 48 నెలల లోపు అయితే 70 శాతం వరకు అదనపు భారం పడుతుంది. మొత్తంగా పన్ను చెల్లింపుదారులు తమ రిటర్న్‌లను సమీక్షించి, తప్పులు ఉంటే వెంటనే సరిదిద్దుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఆలస్యం చేస్తే అధిక పన్ను భారం లేదా చట్టపరమైన ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముంది.

# 5 కేజీల సిలిండర్ వచ్చేసింది..

# బుకింగ్ అవసరం లేదు.. ఎక్కడైనా, ఎప్పుడైనా రీఫిల్..




గ్యాస్ వినియోగదారులకు భారీ గుడ్ న్యూస్. 5 కేజీల సిలిండర్‌ను ఇండేన్ సంస్థ తీసుకొచ్చింది. ఈ గ్యాస్ తీసుకోవడానికి ఎలాంటి డాక్యుమెంట్స్ సమర్పించాల్సిన అవసరం లేదు. నేరుగా గ్యాస్ ఏజెన్సీ కార్యాలయానికి వెళ్లి తీసుకోవచ్చు. ఇక గ్యాస్ రీఫిల్ ఎక్కడైనా చేసుకోవచ్చు. గ్యాస్ కోసం ఏజెన్సీల వద్ద గంటల కొద్ది వేచి ఉండాల్సిన అవసరం లేదు. ఇక గ్యాస్ బుకింగ్ చేసుకున్నా కూడా డెలివరీ ఇంకా ఇంటికి రాలేదని ఆందోళన పడాల్సిన పని ఉండదు. నేరుగా గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి నిమిషాల్లోనే గ్యాస్ సిలిండర్ తీసుకోవచ్చు. గ్యాస్ ముందుగానే బుకింగ్ చేసుకోవాల్సిన అవసరం కూడా లేదు. గ్యాస్ లేక వంటిట్లో గృహిణులు బాధ పడకూడదనే ఉద్దేశంతో ప్రముఖ ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ కీలక నిర్ణయం తీసుకుంది.

### 5 కేజీల సిలిండర్ వచ్చేసింది

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వంటిట్లో గ్యాస్ కష్టాలను తీర్చేందుకు ఊరట కలిగించింది. 5 కేజీల చిన్న సిలిండర్‌ను మార్కెట్లోకి తీసుకొచ్చింది. తక్షణమే ఈ సిలిండర్ అందుబాటులో ఉంటుందని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో తెలిపింది. ఈ సిలిండర్‌ను నేరుగా సమీపంలోని ఏజెన్సీ కార్యాలయానికి వెళ్లి తీసుకోవచ్చు. ఇందుకు ముందుగా ఎలాంటి బుకింగ్ అవసరం లేదని, గ్యాస్ ఏజెన్సీ వద్ద ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరం కూడా ఉందని తెలిపింది. గ్యాస్ కొరత క్రమంలో కేంద్రం త్వరలో 10 కేజీల సిలిండర్ తీసుకురానుందనే వార్తలు ఇటీవల వినిపించాయి. అయితే ఆ వార్తలను కేంద్రం కొట్టివేసింది. 14.2 కిలోల సిలిండర్‌లో 10 కేజీల గ్యాస్ మాత్రమే నింపుతారనే వార్తలు వచ్చాయి. కానీ కేంద్రం ఆ పుకార్లకు చెక్ పెట్టింది. అయితే ఈ సిలిండర్ రాకతో ఎల్పీజీ సిలిండర్ ఇంటికి ఎప్పుడు డెలివరీ అవుతుందా అని వేచి ఉండాల్సిన అవసరం లేదు. గ్యాస్ లేకపోతే వంటిల్లో పని ఆగిపోతుందనే భయం కూడా ఉండదు. గ్యాస్ కొరత క్రమంలో ఈ చిన్న సిలిండర్ తీసుకురావడం హాట్ టాపిక్‌గా మారింది.

### ప్రత్యేకత ఏంటంటే..?

ఈ చోటు సిలిండర్ ఫ్రీ ట్రేడ్ ఎల్పీజీ కేటగిరి కిందకు వస్తుంది. ఈ సిలిండర్ కొనుగోలు చేసేందుకకు జస్ట్ గుర్తింపు రుజువును అందిస్తే సరిపోతుంది. అడ్రస్ ప్రూఫ్ కూడా అవసరం లేదు. అలాగే ఇంట్లో ఉపయోగించే ఎల్పీజీ సిలిండర్‌కు వర్తించే నిబంధనలు దీనికి వర్తించవు. ఇక ఈ సిలిండర్ రీఫిల్ కోసం ఒకే పంపిణీదారుడి వద్దకు వెళ్లాల్సిన అవసరం కూడా లేదు. అంటే మీరు రీఫిల్ ఎక్కడైనా చేసుకోవచ్చు. కిరాణా దుకాణాల్ల, ఇండేన్ డిస్ట్రిబ్యూటర్లు, ఆథీకృత అవుట్ లెట్లలో ఎప్పుడైనా రీఫిల్ చేసుకోవచ్చు. ప్రజలు ఎల్పీజీ అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ చోటు సిలిండర్ తీసుకోచ్చినట్లు కంపెనీ వర్గాలు స్పష్టం చేశాయి.

# సోషల్ మీడియా యూజర్స్‌కి బిగ్ అలర్ట్..

# మారుతున్న డిజిటల్ ఫ్లాట్‌పామ్ రూల్స్.. బీకేర్‌ఫుల్..!



ప్రధాన డిజిటల్ సంస్థలపై కేంద్ర ప్రభుత్వం తన పట్టును బిగించడానికి సిద్ధమవుతోంది. ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, ఐటీ రూల్స్ 2021కి కొత్త, కఠినమైన నిబంధనలను జోడించింది. దీని ద్వారా సోషల్ మీడియా, టెక్నాలజీ, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు ఇకపై ఇష్టానుసారంగా వ్యవహరించలేవని స్పష్టంగా సంకేతాలు ఇచ్చింది. ప్రధాన డిజిటల్ సంస్థలపై కేంద్ర ప్రభుత్వం తన పట్టును బిగించడానికి సిద్ధమవుతోంది. ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, ఐటీ రూల్స్ 2021కి కొత్త, కఠినమైన నిబంధనలను జోడించింది. దీని ద్వారా సోషల్ మీడియా, టెక్నాలజీ, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు ఇకపై ఇష్టానుసారంగా వ్యవహరించలేవని స్పష్టంగా సంకేతాలు ఇచ్చింది. ఈ మార్పులు ప్రత్యేకంగా మధ్యవర్తి కంపెనీలను, అంటే వినియోగదారులకు మరియు కంటెంట్‌కు మధ్యవర్తులుగా వ్యవహరించే కంపెనీలే లక్ష్యంగా కొత్త రూల్స్ తీసుకొస్తోంది కేంద్రం. సులభంగా చెప్పాలంటే, మధ్యవర్తులు అంటే మీరు ఏదైనా పోస్ట్ చేసినప్పుడు అది ఇతరులకు చేరే వేదికలు. వాట్సాప్, టెలిగ్రామ్ వంటి మెసేజింగ్ యాప్‌లు, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, గూగుల్, యూట్యూబ్ వంటి సెర్చ్, వీడియో ప్లాట్‌ఫారమ్‌లు, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు, నెట్‌ఫ్లిక్స్, ప్రైమ్ వంటి ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లు అన్నీ ఈ వర్గంలోకి వస్తాయి. మీరు ఆన్‌లైన్‌లో చురుకుగా ఉండే దాదాపు ఏ ప్రదేశమైనా ఈ నియమం పరిధిలోకి వస్తుంది. వినియోగదారుల డేటా విషయంలో ఎలాంటి సడలింపు ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది. గతంలో నిబంధనలు కొంత అస్పష్టంగా ఉండేవి, కానీ ఇప్పుడు ఏ చట్టం కిందనైనా డేటాను సురక్షితంగా ఉంచి, నిర్దిష్ట కాలం పాటు భద్రపరచాలని స్పష్టం చేసింది. కంపెనీలు ఇకపై డేటాను తొలగించడం లేదా విస్మరించడం ద్వారా తప్పించుకోలేవు. ఈ సవరణలో అత్యంత ముఖ్యమైన భాగం మొత్తం స్వరూపాన్నే మార్చేస్తుంది. ఇకపై, మంత్రిత్వ శాఖ ఏదైనా మధ్యవర్తికి ఏవైనా సూచనలు, సలహాలు, ప్రామాణిక కార్యాచరణ విధానం (ఉూ) లేదా మార్గదర్శకాలను జారీ చేస్తే, వాటిని తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. గతంలో, కంపెనీలు దీనిని ఒక సలహా అని చెప్పి తప్పించుకోవడానికి ప్రయత్నించేవి, కానీ ఇప్పుడు అది పనిచేయదు. ప్రతి ఆదేశం రాతపూర్వకంగా ఉండేలా, దాని చట్టపరమైన ఆధారాన్ని స్పష్టంగా పేర్కొనేలా, అది ఎవరికి, ఎలా వర్తిస్తుందో కూడా వివరించేలా చూసుకోవాల్సిన బాధ్యతను ప్రభుత్వానికి కూడా అప్పగించడం జరిగింది. అన్నింటికన్నా ముఖ్యంగా, ఈ ఆదేశాలను పాటించడం ఇప్పుడు సముచిత శ్రద్ధలో ఒక భాగంగా ఉంటుంది. అంటే, ఒకవేళ కంపెనీ ఈ ఆదేశాన్ని పాటించకపోతే, ఐటీ చట్టంలోని సెక్షన్ 79 కింద అందించిన "సేఫ్ హార్బర్" రక్షణ ప్రమాదంలో పడవచ్చు. ఇప్పుడు, వినియోగదారుడు పోస్ట్ చేస్తే అది తమ బాధ్యత కాదని ప్లాట్‌ఫారమ్‌లు చెప్పలేవు. నిబంధన 8కి మరో ప్రధాన మార్పు చేయడం జరిగింది. దీని ప్రకారం వార్తలు, సమకాలీన విషయాల కంటెంట్ ఇకపై కఠినమైన పరిశీలనకు లోబడి ఉంటుంది. ఈ నిబంధనలు ఇకపై వార్తా ప్రచురణకర్తలకు మాత్రమే పరిమితం కావు, సాధారణ వినియోగదారులు అటువంటి కంటెంట్‌ను పంచుకునే ప్లాట్‌ఫారమ్‌లకు కూడా వర్తిస్తాయి. అంటే, ఒక వినియోగదారు వాట్సాప్‌లో వార్తలను ఫార్వార్డ్ చేసినా లేదా ఫేస్‌బుక్‌లో ఒక కథనాన్ని షేర్ చేసినా, ఆ ప్లాట్‌ఫామ్ కూడా జవాబుదారీగా ఉంటుంది. ప్రభుత్వం ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను కూడా బలోపేతం చేసింది. నైతిక నియమావళిని ఉల్లంఘించిన లేదా సకాలంలో నిర్ణయం తీసుకోని కేసులను విచారించడానికి ఇప్పుడు ఒక కమిటీ క్రమం తప్పకుండా సమావేశమవుతుంది. అంతేకాకుండా, మంత్రిత్వ శాఖ స్వయంగా ఈ కమిటీకి కేసులను సిఫార్సు చేయవచ్చు. మరో ముఖ్యమైన మార్పు ఏమిటంటే, ఈ కమిటీ ఫిర్యాదులను ఆమోదించడం లేదా తిరస్కరించడమే కాకుండా, నేరుగా మంత్రిత్వ శాఖకు సిఫార్సులు కూడా చేస్తుంది. ఈ నిబంధనల ప్రభావం కేవలం కంపెనీలకే పరిమితం కాదు, సాధారణ వినియోగదారుల డిజిటల్ జీవితాలను కూడా మార్చివేస్తుంది. ప్లాట్‌ఫారమ్‌లపై పెరిగిన బాధ్యత అంటే కంటెంట్‌పై కఠినమైన పరిశీలన అని అర్థం. కాబట్టి, ప్రజలు ఇకపై సోషల్ మీడియాలో ఏదైనా పంచుకునే ముందు మరింత జాగ్రత్తగా ఆలోచిస్తారు. ఐటీ నియమాలు 2021కి చేసిన మరో ప్రధాన నవీకరణ అయిన ఈ సవరణ, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను నేరుగా నియంత్రించే అధికారాన్ని ప్రభుత్వానికి కల్పిస్తుంది. ప్రభుత్వం దీనిని నకిలీ వార్తలు, విద్వేషపూరిత ప్రసంగాలు, భద్రతతో ముడిపెడుతుండగా, ఇది ప్రభుత్వ ప్రత్యక్ష నియంత్రణను పెంచి, కార్పొరేట్ స్వాతంత్ర్యాన్ని తగ్గిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. మెటా, గూగుల్, ఎక్స్ వంటి కంపెనీలకు, ముఖ్యంగా భారతదేశం వంటి పెద్ద మార్కెట్‌లో, ఇది కేవలం ఒక నియమం మాత్రమే కాదు, ఒక కొత్త సవాలు కూడా..!

## రెండు రోజుల్లో రూ.18.6 లక్షల కోట్లు ఆవిరి..!

## పెట్టుబడిదారుల కన్నీళ్లు..



పశ్చిమ ఆసియా ఉద్రిక్తతలు, అమెరికా-ఇరాన్ ఘర్షణల కారణంగా భారత స్టాక్ మార్కెట్ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ముడిచమురు ధరల పెరుగుదల, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల (ఖీ××) భారీ నిధుల ఉపసంహరణతో సెన్సెక్స్ భారీగా పతనమైంది. మార్చి నెలలో రూ.51 లక్షల కోట్లకు పైగా పెట్టుబడిదారులు నష్టపోయారు. షన్లలో జరిగిన భారీ అమ్మకాల కారణంగా ఈక్విటీ ఇన్వెస్టర్లు దాదాపు రూ.18.60 లక్షల కోట్లు నష్టపోయారు. మార్చి నెల మొత్తం నష్టాన్ని పరిగణనలోకి తీసుకుంటే, ఇది రూ.51 లక్షల కోట్లను దాటడం మార్కెట్‌లో ఉన్న అనిశ్చితిని స్పష్టంగా ప్రతిబింబిస్తోంది. దీూజు సెనెక్స్ వరుసగా రెండు రోజులు 4 శాతానికి పైగా పతనమవడం గమనార్హం. గత రెండు సెషన్లలో సూచీ 3,325 పాయింట్లకు పైగా లేదా 4.41 శాతం పడిపోయింది. మొత్తం మార్చి నెలలో సెన్సెక్స్ సుమారు 9,339 పాయింట్లు లేదా 11.48 శాతం క్షీణించింది. సోమవారం ట్రేడింగ్‌లో మాత్రమే 1,635 పాయింట్లు పడిపోయి 71,947 స్థాయిలో ముగిసింది. మార్కెట్‌లో ఈ పతనానికి ప్రధాన కారణంగా పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న అమెరికా--ఇరాన్ ఘర్షణను నిపుణులు సూచిస్తున్నారు. ఈ సంఘర్షణ కారణంగా ముడి చమురు ధరలు గణనీయంగా పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 115 డాలర్లను దాటడం ఇంధన దిగుమతులపై ఆధారపడే భారత్‌కు ప్రతికూల సంకేతంగా మారింది. ఇదే సమయంలో విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (ఖీ××లు) భారీగా నిధులను ఉపసంహరించుకోవడం మార్కెట్‌ను మరింత కుదిపేసింది. మార్చి నెలలోనే లక్ష కోట్ల రూపాయలకు పైగా విదేశీ పెట్టుబడులు దేశీయ ఈక్విటీ మార్కెట్ నుంచి బయటకు వెళ్లినట్లు అంచనా. ఇది పెట్టుబడిదారుల్లో రిస్క్‌ను తగ్గించే ధోరణి పెరిగిందని సూచిస్తోంది. మార్కెట్ క్షీణత అన్ని రంగాలపై ప్రభావం చూపింది. ముఖ్యంగా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, రియల్టీ, ఆటో, ఎఫ్‌ఎంసీజీ రంగాలు 2--4 శాతం వరకు పడిపోయాయి. 30 సెన్సెక్స్ కంపెనీలలో బజాజ్ ఫైనాన్స్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్ వంటి ప్రధాన షేర్లు ఎక్కువ నష్టాలను చవిచూశాయి. రెండు రోజుల వ్యవధిలోనే బీఎస్ఈలో నమోదైన కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.18.6 లక్షల కోట్లకు పైగా తగ్గి, మొత్తం విలువ గణనీయంగా పడిపోయింది. మార్కెట్‌లో నమోదైన షేర్లలో అధిక భాగం నష్టాల్లో ముగియడం పెట్టుబడిదారుల నమ్మకం దెబ్బతిన్నదనే సంకేతం. ప్రస్తుతం పరిస్థితులను పరిశీలిస్తే, గ్లోబల్ అనిశ్చితి, పెరుగుతున్న చమురు ధరలు, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ వంటి అంశాలు సమీప కాలంలో మార్కెట్‌పై ఒత్తిడిని కొనసాగించే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## వార్ ఎఫెక్ట్.. పెరగనున్న మెడిసిన్ ధరలు?

## కేంద్ర ప్రభుత్వ కీలక నిర్ణయం?



పశ్చిమ ఆసియాలో భౌగోళిక ఉద్రిక్తతలు భారత ఫార్మా రంగాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. బల్క్ డ్రగ్స్, ఘా×ల సరఫరాకు ఆటంకాలు ఏర్పడి ధరలు అసాధారణంగా పెరిగాయి. కొన్ని ముడి పదార్థాల ధరలు 200-300 శాతం పెరిగాయి. ప్రభుత్వం 'నిత్యావసర వస్తువుల చట్టం' అమలును పరిశీలిస్తోంది. పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న భౌగోళిక ఉద్రిక్తతల నేపథ్యంలో భారత ఫార్మాస్యూటికల్ రంగంపై ఒత్తిడి పెరుగుతోంది. ముఖ్యంగా బల్క్ డ్రగ్స్ లేదా యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్స్ (ఘా×ం) సరఫరాలో అంతరాయాలు ఏర్పడటంతో పాటు ధరలు విపరీతంగా పెరగడం ప్రభుత్వాన్ని అప్రమత్తం చేసింది. ఈ పరిస్థితుల్లో నిల్వలు, నల్లబజారును అరికట్టేందుకు 'నిత్యావసర వస్తువుల చట్టం'ను అమలు చేయాలా అనే అంశంపై కేంద్రం సీరియస్‌గా పరిశీలిస్తోంది. దీనిపై స్పష్టమైన అంచనాకు రావడానికి ప్రభుత్వం పరిశ్రమ ప్రతినిధులతో వరుస సమావేశాలు నిర్వహిస్తోంది. ఫార్మెక్సిల్ చైర్మన్ నమిత్ జోషి తెలిపిన వివరాల ప్రకారం.. ప్రస్తుత పరిస్థితుల్లో సరఫరా గొలుసు తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ, త్వరలోనే స్థిరపడుతుందని పరిశ్రమ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. అయితే ప్రస్తుతం ఎదురవుతున్న ధరల పెరుగుదల మాత్రం అసాధారణ స్థాయిలో ఉందని ఆయన పేర్కొన్నారు. పరిశ్రమ వర్గాల అంచనాల ప్రకారం, కొన్ని కీలక ముడి పదార్థాల ధరలు 200 నుంచి 300 శాతం వరకు పెరిగాయి. కేవలం గత కొన్ని వారాల్లోనే ఘా×ం ధరలు సగటున 30 నుంచి 35 శాతం పెరగగా, గ్లిజరిన్ ధర 64 శాతం, పారాసెటమాల్ 25 శాతం, సిప్రోఫ్లోక్సాసిన్ 30 శాతం పెరిగినట్లు సమాచారం. ఇదిలా ఉండగా ప్యాకేజింగ్ రంగం కూడా ఈ ప్రభావానికి అతీతంగా లేదు. పాలీవినైల్ క్లోరైడ్ (ూఎజ), అల్యూమినియం ఫాయిల్ వంటి పదార్థాల ధరలు సుమారు 40 శాతం వరకు పెరగడం తయారీ ఖర్చులను మరింత పెంచుతోంది. పీఎన్‌జీ కొరత, కంటైనర్ల లభ్యతలో సమస్యలు రవాణా వ్యవస్థపై అదనపు ఒత్తిడిని సృష్టిస్తున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించేందుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ పెట్రోలియం అండ్ నేచ్యురల్ గ్యాస్‌తో కలిసి పరిశ్రమ ప్రతినిధులు చర్చలు జరుపుతున్నారు. గ్లిజరిన్, ప్రొపైలిన్ గ్లైకాల్ వంటి ద్రవ ఔషధాల తయారీలో కీలకమైన పదార్థాల ధరలు పెరగడంతో సిరప్‌లు, ఓరల్ డ్రాప్స్, స్టైరైల్ మందుల తయారీ ఖర్చులు గణనీయంగా పెరిగాయి. ఇది ఫార్మాస్యూటికల్ కంపెనీలు మాత్రమే కాకుండా ప్యాకేజింగ్ సరఫరాదారులపై కూడా ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలో కోవిడ్-19 సమయంలో అమలు చేసిన ప్రత్యేక మినహాయింపులను తిరిగి అమలు చేయాలని పరిశ్రమ కోరుతోంది. రవాణా రాయితీలు, లాజిస్టిక్స్ మద్దతు వంటి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తోంది.

## సూర్యవంశీ vs బుమ్రా- IPLలో

## ఇంట్రెస్టింగ్ సీన్- అందరి కళ్లూ ఈ ఇద్దరి ఫైట్ పైనే!

**ముంబయి ఇండియన్స్- రాజస్థాన్ రాయల్స్ పోరు- మ్యాచ్ లో ఆ ఆసక్తికర సన్నివేశాన్ని చూస్తామా**




15 ఏళ్ల కుర్రాడికి ప్రస్తుతం 10వ తరగతి బోర్డు పరీక్షలే అతిపెద్ద పరీక్ష. కానీ అంతే వయసున్న వైభవ్ సూర్యవంశీది మాత్రం భిన్నమైన పరిస్థితి. అతడికి మరికొన్ని గంటల్లో అత్యంత కఠినమైన సవాల్ ఎదురుకానుంది. అదేంటో కాదు, ముంబయి ఇండియన్స్ తో మ్యాచ్ లో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాను ఎదుర్కోవడమే! మంగళవారం గువాహటి వేదికగా ముంబయి- రాజస్థాన్ మ్యాచ్ జరగనుంది. ఇందులో బుమ్రా- వైభవ్ పోరు ఎలా ఉండనుందో అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. బుమ్రా జం సూర్యవంశీ గతేడాది ఐపీఎల్ లో అరంగేట్రం చేసినప్పటి నుంచి వైభవ్ క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారాడు. ఆ తర్వాత ఆడిన అండర్ 19 ఆసియా కప్, విజయ్ హజారే ట్రోఫీ, సయ్యద్ ముస్తాక్ అలీ, అండర్ 19 వరల్డ్ కప్ లో సత్తా చాటుకున్నాడు. ఇక ప్రస్తుత ఐపీఎల్ లోనూ ఒక హాఫ్ సెంచరీ సాధించి ఊపుమీదున్నాడు. ఈ క్రమంలో ముంబయితో మ్యాచ్ లో ఇవాళ ఎలా ఆడతాడనేది చర్చనీయాంశంగా మారింది. ఇప్పటిదాకా ఎదుర్కోలేదు! ప్రపంచ అత్యుత్తమ బౌలర్లలో బుమ్రా ఒకడు. ఇందులో ఎలాంటి సందేహం లేదు. ఫార్మాట్ ఏదైనా ప్రత్యర్థి ఎవరైనా వాళ్లను ఒత్తిడిలోకి నెట్టి వికెట్లు తీయడమే బుమ్రా పని. అతడి బౌలింగ్ ను ఎదుర్కోవాలంటే ఎంతటి స్టార్ బ్యాటర్ కైనా కఠిన పరీక్షే. బుమ్రా సంధించే యార్కర్లకు ఒక్కోసారి బ్యాటర్ల దగ్గర సమాధానం ఉండదు. అలాంటిది ఇప్పటిదాకా వైభవ్ , బుమ్రా బౌలింగ్ ఆడలేదు. ఈ క్రమంలో ఇప్పుడు యువ బ్యాటరైన వైభవ్- బుమ్రాను ఎలా ఎదుర్కొంటాడనేది ఆసక్తికరంగా మారింది. ఈ ఇద్దరి ముఖాముఖి పోరు కోసం ఫ్యాన్స్ ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. అప్పుడు మిస్ వాస్తవానికి గతేడాదే వైభవ్, బుమ్రా బౌలింగ్ ను ఎదుర్కోవాల్సింది. 2025 మే 01న జైపూర్ వేదికగా ముంబయి- రాజస్థాన్ మ్యాచ్ జరిగింది. అయితే ఈ మ్యాచ్ లో వైభవ్ రెండు బంతులు ఆడి డకౌట్ గా పెవిలియన్ కు చేరాడు. అతడు తొలి ఓవర్ నాలుగో బంతికే దీపర్ చాహర్ బౌలింగ్ లో ఔటయ్యాడు. దీంతో బుమ్రాను ఎదుర్కొనే ఛాన్స్ అప్పుడు వైభవ్ కు రాలేదు. అయితే ఈ మ్యాచ్ లో వైభవ్ క్రీజులో ఉండగా బుమ్రా అతడి బౌలింగ్ చేస్తే చూడాలని క్రికెట్ అభిమానులు ఆశిస్తున్నారు. వైభవ్ ఇంటర్నేషనల్ కెరీర్ ప్రారంభం కానందున నెట్స్ లోనూ బుమ్రాను ఎప్పుడూ ఎదుర్కోలేదు. అవకాశం ఉంటే ఇవాళ నేరుగా మ్యాచ్ లోనే అతడికి బౌలింగ్ చేసే ఛాన్స్ ఉంది. అదే జరిగితే తన ప్రొఫెషనల్ క్రికెట్ లో బుమ్రాను ఎదుర్కోవడం ఇదే తొలిసారి కానుంది. మరి తన అలవాటుగానే హిట్టింగ్ చేస్తాడా లేదా అందరిలాగే బుమ్రాకు సరెండర్ అవుతాడా? అసలు ఏం జరుగుతుందో చూడాలి! ఇదొక గొప్ప అవకాశం కెరీర్ లో ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న వైభవ్ కు బుమ్రాలాంటి మేటి బౌలర్ ను ఎదుర్కోవాల్సి రావడం మంచి అవకాశం అని మాజీ క్రికెటర్ కెవిన్ పీటర్సన్ అన్నాడు. 'అత్యుత్తమ ఆటగాళ్లతో తలపడి నిన్ను నువ్వు పరీక్షించుకోవడానికి ఇదొక గొప్ప అవకాశం. అలాంటి అత్యుత్తమ బౌలర్ ను వైభవ్ ఎదుర్కోనున్నాడు. ప్రపంచ క్రికెట్ లో మిగతా బౌలర్లతో పోలిస్తే బుమ్రా బౌలింగ్ స్టైల్ డిఫరెంట్ గా ఉంటుంది. ఒక యువకుడిగా, అతడికి ఇది ఒక సువర్ణావకాశం. 15 ఏళ్ల వయసులోనే అతను అత్యుత్తమ ఆటగాళ్లతో ఆడే అవకాశం దక్కించుకున్నాడు. అతను కేవలం తన స్థానాన్ని నిలబెట్టుకోవడమే కాదు, ఎవరూ ఊహించని దానికంటే ఎంతో మెరుగ్గా రాణిస్తున్నాడు. వైభవ్ కు అభినందనలు' అని స్టార్ స్పోర్ట్స్‌లో రీసెంట్ గా కెవిన్ పీటర్సన్ వ్యాఖ్యానించాడు.

## వరల్డ్ కప్ హీరో.. ఐపీఎల్‌లో జీరో.. తనను ఆ పాత అలవాట్లే

## కొంపముంచుతున్నాయి.. తల పట్టుకుంటున్న ఫ్యాన్స్

**టీ20 ప్రపంచకప్ హీరో సంజూ శాంసన్ ఐపీఎల్ 2026లో సీఎస్‌కే తరఫున వరుసగా విఫలమవుతున్నాడు. మూడు మ్యాచ్‌ల్లో కేవలం 22 పరుగులు మాత్రమే చేసి అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేశాడు. తన పాత బలహీనతలతో వికెట్లు పారేసుకుంటూ విమర్శల పాలవుతున్నాడు.**




టీ20 ప్రపంచకప్ 2026లో టీమిండియాను తన అద్భుత బ్యాటింగ్‌తో గెలిపించి, ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచిన సంజూ శాంసన్.. ఐపీఎల్ 2026లో మాత్రం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్నాడు. రాజస్థాన్ రాయల్స్ నుండి చెన్నై సూపర్ కింగ్స్ (జూఖ) జట్టులోకి మారిన తర్వాత, తన కొత్త హోమ్ గ్రౌండ్ చెపాక్‌లో సంజూ మ్యాజిక్ చేస్తాడని ఆశించిన అభిమానులకు తీవ్ర నిరాశే ఎదురవుతోంది. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో విఫలమవడమే కాకుండా, తన పాత బలహీనతలతో వికెట్లు పారేసుకుంటూ విమర్శల పాలవుతున్నాడు. కొద్దిరోజుల క్రితమే ముగిసిన టీ20 ప్రపంచకప్‌లో సంజూ శాంసన్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. జింబాబ్వే, వెస్టిండీస్, న్యూజిలాండ్ వంటి జట్లపై వరుసగా 97 నాటౌట్, 89, 89 పరుగులు చేసి భారత్‌ను విజేతగా నిలబెట్టాడు. ఆ ఫామ్‌తోనే చెన్నై సూపర్ కింగ్స్‌లో అడుగుపెట్టిన సంజూపై భారీ అంచనాలు నెలకొన్నాయి. కేరళకు చెందిన వాడు కావడంతో తమిళనాడు అభిమానులు అతడిని తమ సొంత బిడ్డలా భావించి చెపాక్ స్టేడియంలో సంజూ.. సంజూ.. అంటూ హోరెత్తించారు. కానీ, ఐపీఎల్ మొదలైన పది రోజుల్లోనే సీన్ రివర్స్ అయింది. సీఎస్‌కే తరపున ఆడిన మొదటి మూడు ఇన్నింగ్స్‌ల్లో సంజూ వరుసగా 6, 7, 9 పరుగులు మాత్రమే చేశాడు. అంటే మూడు మ్యాచ్‌ల్లో కలిపి కేవలం 22 పరుగులు. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌తో కలిసి పవర్ ప్లేలో మెరుపులు మెరిపిస్తాడనుకుంటే, అనవసరమైన షాట్లకు ప్రయత్నిస్తూ వికెట్ పారేసుకుంటున్నాడు. కేవలం బ్యాటింగ్‌లోనే కాదు, వికెట్ కీపింగ్‌లో కూడా సంజూ తడబడుతున్నాడు. ధోనీ గైర్హాజరీలో కీపింగ్ బాధ్యతలు చేపట్టిన శాంసన్, సులభమైన బంతులను కూడా అందుకోవడంలో ఇబ్బంది పడుతున్నట్లు కనిపిస్తోంది. ప్రపంచకప్‌లో ఎంతో ప్రశాంతంగా బ్యాటింగ్ చేసిన సంజూ, ఐపీఎల్‌లో మాత్రం తీవ్ర ఒత్తిడికి గురవుతున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. సీఎస్‌కే అభిమానుల విపరీతమైన ప్రేమను చూసి, మొదటి మ్యాచ్‌లోనే ఏదో చేసేయాలనే ఆరాటంలో అతిగా ప్రయత్నించి తప్పులు చేస్తున్నాడని ఆర్. కౌశిక్ తన విశ్లేషణలో పేర్కొన్నారు. బంతిని దాని మెరిట్ ప్రకారం ఆడకుండా, బలవంతంగా ఆఫ్‌సైడ్ దిశగా రూమ్ చేసుకుని షాట్లు కొట్టబోయి అవుట్ అవుతున్నాడు. తన సహజ సిద్ధమైన ఆటను మరిచిపోయి, అంచనాల భారంతో సతమతమవుతున్నట్లు స్పష్టమవుతోంది. సంజూ ఫామ్ కోల్పోయినప్పటికీ, సీఎస్‌కే మేనేజ్మెంట్ మాత్రం అతడికి పూర్తి మద్దతుగా నిలుస్తోంది. కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ మాట్లాడుతూ.. "చాలా కాలం ఒకే ఫ్రాంచైజీ (రాజస్థాన్)లో ఉండి కొత్త టీమ్‌లోకి వచ్చినప్పుడు ఇలాంటి ఇబ్బందులు సహజం. సంజూ జట్టులో బాగా కలిసిపోయాడు, పరుగులు చేయాలనే కసి అతడిలో ఉంది. అతడిపై మాకు పూర్తి నమ్మకం ఉంది, త్వరలోనే శాంసన్ మళ్ళీ ఫామ్ లోకి వస్తాడు" అని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే మ్యాచ్‌ల్లో సంజూ తన పాత ప్రపంచకప్ వీడియోలను చూసి, ఆ ప్రశాంతతను మళ్ళీ తెచ్చుకుంటేనే సీఎస్‌కే కష్టాలు తీరుతాయి.

## ఐపీఎల్ హిస్టరీకే పిచ్చెక్కించిన ప్లేయర్లు.. టాప్ 5 లిస్ట్‌లో నలుగురు మనోళ్లే..!

**ఐపీఎల్ చరిత్రలో అత్యధికం వికెట్లు సాధించిన బౌలర్ల జాబితా ఎప్పుడూ ఆసక్తికరంగా ఉంటుంది. ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్న యుజ్వేంద్ర చహల్ ఈ జాబితాలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. చహల్ తో పాటు టాప్ 5 లో నిలిచిన ఇతర బౌలర్ల వివరాలను ఓసారి పరిశీలిద్దాం..**




ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రారంభం నుంచి ఎంతోమంది దిగ్గజ బౌలర్లు తమ సత్తా చాటారు. అందులో యుజ్వేంద్ర చహల్ తన లెగ్ స్పిన్ బౌలింగ్ ద్వారా ఎంతోమంది బౌలర్లను తలదన్ని అగ్రస్థానానికి చేరుకున్నాడు. చహల్ ఇప్పటి వరకు 174 మ్యాచ్‌లలో 224 వికెట్లను సాధించాడు. ఇది ఐపీఎల్ చరిత్రలోనే అత్యధికంగా నిలిచింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రారంభం నుంచి ఎంతోమంది దిగ్గజ బౌలర్లు తమ సత్తా చాటారు. అందులో యుజ్వేంద్ర చహల్ తన లెగ్ స్పిన్ బౌలింగ్ ద్వారా ఎంతోమంది బౌలర్లను తలదన్ని అగ్రస్థానానికి చేరుకున్నాడు. చహల్ ఇప్పటి వరకు 174 మ్యాచ్‌లలో 224 వికెట్లను సాధించాడు. ఇది ఐపీఎల్ చరిత్రలోనే అత్యధికంగా నిలిచింది. చహల్ తర్వాత ఈ జాబితాలో భువనేశ్వర్ కుమార్ రెండవ స్థానంలో ఉన్నాడు. సన్ రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడుతున్న భువనేశ్వర్ కుమార్ 192 మ్యాచ్‌లలో 202 వికెట్లను సాధించాడు. స్వింగ్ బౌలింగ్ ద్వారా ఎంతోమంది బ్యాటర్లను తలదన్నిన భువనేశ్వర్ కుమార్ రెండవ స్థానంలో నిలవడం విశేషం. చహల్ తర్వాత ఈ జాబితాలో భువనేశ్వర్ కుమార్ రెండవ స్థానంలో ఉన్నాడు. సన్ రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడుతున్న భువనేశ్వర్ కుమార్ 192 మ్యాచ్‌లలో 202 వికెట్లను సాధించాడు. స్వింగ్ బౌలింగ్ ద్వారా ఎంతోమంది బ్యాటర్లను తలదన్నిన భువనేశ్వర్ కుమార్ రెండవ స్థానంలో నిలవడం విశేషం. వెస్టండీస్ బౌలర్ సునీల్ నరైన్ మూడవ స్థానంలో ఉన్నాడు. కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆడుతున్న నరైన్ 189 మ్యాచ్‌లలో 193 వికెట్లను సాధించాడు. అప్పుడప్పుడు స్పిన్ బౌలింగ్ తో పాటు బ్యాటింగ్ లో కూడా తన ప్రతిభను చాటుకున్న నరైన్ ఐపీఎల్ లో ఓ కీలక ప్లేయర్. వెస్టండీస్ బౌలర్ సునీల్ నరైన్ మూడవ స్థానంలో ఉన్నాడు. కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆడుతున్న నరైన్ 189 మ్యాచ్‌లలో 193 వికెట్లను సాధించాడు. అప్పుడప్పుడు స్పిన్ బౌలింగ్ తో పాటు బ్యాటింగ్ లో కూడా తన ప్రతిభను చాటుకున్న నరైన్ ఐపీఎల్ లో ఓ కీలక ప్లేయర్. లెగ్ స్పిన్ బౌలర్ పీయూష్ చావ్లా నాల్గవ స్థానంలో ఉన్నాడు. ముంబై ఇండియన్స్ తోపాటు పలు ఫ్రాంచైజీల తరపున ఆడిన చావ్లా 191 మ్యాచ్‌లలో 192 వికెట్లను సాధించాడు. లెగ్ స్పిన్ బౌలర్ పీయూష్ చావ్లా నాల్గవ స్థానంలో ఉన్నాడు. ముంబై ఇండియన్స్ తోపాటు పలు ఫ్రాంచైజీల తరపున ఆడిన చావ్లా 191 మ్యాచ్‌లలో 192 వికెట్లను సాధించాడు. రవిచంద్రన్ అశ్విన్, జస్ప్రీత్ బుమ్రా ఐదవ స్థానంలో ఉన్నాడు. అశ్విన్ 217 మ్యాచ్‌లలో 187 వికెట్లు సాధించగా, బుమ్రా 147 మ్యాచ్‌లలో 183 వికెట్లను సాధించాడు. ఇద్దరూ వేర్వేరు బౌలింగ్ శైలి ద్వారా ఐపీఎల్ లో తమదైన ముద్ర వేశారు. రవిచంద్రన్ అశ్విన్, జస్ప్రీత్ బుమ్రా ఐదవ స్థానంలో ఉన్నాడు. అశ్విన్ 217 మ్యాచ్‌లలో 187 వికెట్లు సాధించగా, బుమ్రా 147 మ్యాచ్‌లలో 183 వికెట్లను సాధించాడు. ఇద్దరూ వేర్వేరు బౌలింగ్ శైలి ద్వారా ఐపీఎల్ లో తమదైన ముద్ర వేశారు.

## మ్యాచ్ ఫిక్సింగ్ కలకలం.. ఏకంగా ఏడుగురు ఆటగాళ్లపై నిషేధం..



బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు వరుస వివాదాలతో సతమతమవుతోంది. రాజకీయ అస్థిరత, అంతర్గత పోరుతో ఇప్పటికే కుదేలైన ఆ దేశ క్రికెట్‌ను తాజాగా మ్యాచ్ ఫిక్సింగ్ భూతం నీడలా వెంటాడుతోంది. తాజాగా జరిగిన సి.జె.కె.ఎస్ టాలెంట్ కప్ పోటీల్లో ఫిక్సింగ్‌కు పాల్పడిన ఏడుగురు ఆటగాళ్లతో పాటు కోచ్‌పై అధికారులు కఠిన చర్యలు తీసుకోవడం క్రీడాలోకంలో పెద్ద చర్చకు దారితీసింది.

ఛటోగ్రామ్ జిల్లా క్రీడా సంస్థ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన టాలెంట్ కప్ టీ20 టోర్నమెంట్‌లో ఈ అక్రమాలు వెలుగుచూశాయి. ఏప్రిల్ 3న బాకలియా ఏకాదశ్, క్రెసెంట్ క్లబ్ మధ్య జరిగిన మ్యాచ్‌లో బాకలియా జట్టుకు చెందిన ఏడుగురు ఆటగాళ్లు కావాలనే వికెట్లను పారేసుకున్నారు. వీరి ఆటతీరు అత్యంత అనుమానాస్పదంగా ఉండటంతో అప్రమత్తమైన అధికారులు విచారణ చేపట్టారు. ఈ విచారణలో సకిబ్ హుస్సేన్, ఒబైదుల్ ఆలం, ఒమర్ ఫరూక్, టిన్ ధర్, మాహిర్ అన్వర్, మహమ్మద్ ఇక్బాల్, నాజ్ముల్ ఇస్లాంలు ఫిక్సింగ్‌కు పాల్పడినట్లు తేలింది. వీరందరిపై క్రీడా స్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తించినందుకు గానూ నిషేధం విధించారు.

కోచ్‌పై ఐదేళ్ల నిషేధం..

కేవలం ఆటగాళ్లే కాకుండా, ఈ కుట్రలో కీలక పాత్ర పోషించిన జట్టు కోచ్ అమీనుల్ హక్‌పై కూడా అధికారులు కొరడా ఝుళిపించారు. క్రమశిక్షణారాహి, అవినీతికి పాల్పడినందుకు ఆయనను ఐదేళ్ల పాటు అన్ని రకాల క్రికెట్ కార్యకలాపాల నుంచి బహిష్కరించారు. ఈ నిషేధాన్ని దేశంలోని అన్ని దేశీవాళీ లీగ్‌లలోనూ అమలు చేయాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు సి.జె.కె.ఎస్ అధికారికంగా విజ్ఞప్తి చేసింది.

కొనసాగుతున్న వివాదాల పరంపర..

బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు ఇటువంటి వివాదాలు కొత్తేమీ కాదు. గతంలో జరిగిన బంగ్లాదేశ్ ప్రిమియర్ లీగ్ (బీపీఎల్) లో కూడా బోర్డు డైరెక్టర్ ముఖ్లేసూర్ రెహమాన్ షమీమ్ ఫిక్సింగ్ చర్చల్లో పాల్గొన్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఒక స్థానిక విలేకరి నిర్వహించిన పరిశోధనలో షమీమ్ ఒక హోటల్‌లో బుకీలతో సమావేశమైనట్లు ఆధారాలు లభించాయి. అలాగే 2025 బీపీఎల్ సీజన్‌లో ఏకంగా పదిమంది క్రికెటర్లు అవినీతి నిరోధక విభాగం నిఘాలో ఉండటం గమనార్హం.

కొత్త ఆశలతో ముందుకు..

గత కొన్ని నెలలుగా బంగ్లాదేశ్ క్రికెట్ క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది. భారత క్రికెట్ బోర్డుతో విభేదాలు, ముస్తాఫిజుర్ రెహమాన్ ఐపీఎల్ నుంచి దూరం కావడం వంటి పరిణామాలు ఆ దేశ క్రికెట్‌ను దెబ్బతీశాయి. అయినప్పటికీ, ఇటీవల పాకిస్థాన్‌పై సాధించిన వన్డే సిరీస్ విజయం వారికి కొంత ఊరటనిచ్చింది. రానున్న 12 నెలల్లో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా వంటి జట్లతో జరిగే సిరీస్‌ల ద్వారా మళ్లీ పుంజుకోవాలని బంగ్లాదేశ్ భావిస్తోంది. అలాగే మహిళా ప్రిమియర్ లీగ్ ద్వారా భారత క్రీడాకారిణులను ఆహ్వానించి, బీసీసీఐతో సంబంధాలను మెరుగుపరుచుకోవాలని ప్రణాళికలు రచిస్తోంది.

## IPL వల్ల నేను నా కెరీర్ కోల్పోయాను'- కెవిన్ పీటర్సన్ సెన్సేషనల్ కామెంట్స్




**పై ఇంగ్లాండ్ మాజీ స్టార్ కెవిన్ పీటర్సన్ సంచలన వ్యాఖ్యలు – లేదంటే 150 టెస్టులు ఆడేవాడినని వ్యాఖ్య!**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఏ క్రికెటర్‌కైనా ఇంటర్నేషనల్ లెవెల్ లో గుర్తింపును ఇస్తుంది. ఈ క్యాష్ రిచ్ లీగ్ లో ఆడి తమ టాలెంట్ ను ప్రపంచానికి పరిచయం చేస్తే, అంతర్జాతీయ కెరీర్‌కు మార్గం సుగమం అవుతుందని భావిస్తుంటారు. కానీ ఇంగ్లాండ్ మాజీ క్రికెట్ కెవిన్ పీటర్సన్ మాత్రం ఇందుకు భిన్నంగా మాట్లాడాడు. ఐపీఎల్ కు ప్రాధాన్యత ఇచ్చి ఇందులో ఆడడం వల్లే తన అంతర్జాతీయ కెరీర్ నాశనం అయ్యిందని సంచలన వ్యాఖ్యలు చేశాడు. రీసెంట్ గా ఓ యూట్యూబ్ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పీటర్సన్ ఈ మేరకు మాట్లాడాడు. 'ఇంగ్లాండ్ సెంట్రల్ కాంట్రాక్ట్ లు ఉన్న ఆటగాళ్లు ఐపీఎల్ ఆడేందుకు తొలుత ఇంగ్లాండ్ బోర్డు అనుమతించలేదు. ఈ విషయంలో నాకు- బోర్డుకు విభేదాలు వచ్చాయి. ఈ వ్యవహారం చాలా దూరం వెళ్లింది. బోర్డులో ప్రతీ మెంబర్ నన్ను వ్యతిరేకించారు. ఈసీబీ నన్ను టార్గెట్ చేసింది. ఇప్పుడు ఈ విషయంలో లోతుగా నేను వెళ్లదలుచుకోలేదు. కానీ ఐపీఎల్ ఆడే విషయంలో నేను అనేక త్యాగాలు చేశాను. చివరికి నా కెరీర్ ను కూడా కోల్పోయాను' 'కెరీర్ చివరి దశ ఈ వివాదాలతోనే సరిపోయింది. నేను రిటైర్మెంట్ ఇచ్చే నాటికి నా వయసు 33ఏళ్లు. అప్పటికి నేను 104 టెస్టులు ఆడాను. కానీ నేను 150-160 టెస్టు మ్యాచ్ లు ఆడాల్సింది. 12 నుంచి 13 వేల పరుగులు చేసి ఉండాల్సింది. అదే నేను సాధించాలనుకున్నది. అప్పుడు నేను చేసిన త్యాగ ఫలితం వల్లే, ఇప్పుడు అనేకమంది ఇంగ్లాండ్ ప్లేయర్లు ఐపీఎల్ లో ఆడుతున్నారు. ఇటీవల బట్లర్ ను ఇంటర్వ్యూ చేశాను. ఈ విషయంలో అతడు నాకు థాంక్స్ చెప్పాడు. నేను చేసిన త్యాగాల ఫలాలు ఇప్పటి క్రికెటర్లు అందుకుంటున్నారు' అని పీటర్సన్ చెప్పాడు. ఇదీ సంగతి! ఐపీఎల్ ప్రారంభమైన 2008లో సెంట్రల్ కాంట్రాక్ట్ లో ఉన్న తమ ఆటగాళ్లు ఈ లీగ్ లో పాల్గొనేందుకు ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు అనుమతి ఇవ్వలేదు. అయితే తరువాతి ఏడాది 2009లో తొలిసారి మూడు వారాలు పాల్గొనేందుకు ఈసీబీ అనుమతి ఇచ్చింది. ఆ సీజన్ లో పీటర్సన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు ఆడాడు. అయితే అప్పుడు ఇంగ్లాండ్ కు ఇంటర్నేషనల్ మ్యాచ్ లు ఉన్న సమయంలో పీటర్సన్ ఐపీఎల్ కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం అతడికి ఈసీబీ మెంబర్లతో వివాదం తలెత్తింది. అప్పట్లో ఇది చర్చనీయాంశంగా మారింది. వివాదం కాస్త ముదిరింది. దీంతో ఈ విషయంలో తాను టార్గెట్ చేశారని, తనను నిందించేందుకు 'ది టెలిగ్రాఫ్ ' మీడియాను వాడుకుందని పీటర్సన్ ఆరోపించాడు. అయితే ఇప్పుడు తాను ఎంతో సంతోషకరమైన, ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతున్నానని పీటర్సన్ పేర్కొన్నాడు. అలాగే ఇప్పుడు ఇంగ్లాండ్ క్రికెటర్లు ఐపీఎల్ లో ఆడేందుకు కారణం తానేనని ఈ ఇంటర్వ్యూలో ప్రస్తావించాడు. కాగా, 2009లో పీటర్సన్ ఐపీఎల్ లో అరంగేట్రం చేశాడు. ఈ లీగ్ లో ఆర్సీబీ, ఢిల్లీ క్యాపిటల్స్, రైజింగ్ పుణె సూపర్ జెయింట్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. 36 మ్యాచ్ ల్లో 1001 పరుగులు చేశాడు. ఇందులో 1 సెంచరీ, 4 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. బౌలింగ్ లో 7 వికెట్లు కూడా పడగొట్టాడు. ఇక 2016 సీజన్ తర్వాత ఐపీఎల్ కు గుడ్ బై చెప్పేశాడు. ఇక ఇంటర్నేషనల్ కెరీర్ విషయానికొస్తే, పీటర్సన్ ఇంగ్లాండ్ జట్టులో కీలక ప్లేయర్ గా ఎదిగాడు. అంతర్జాతీయ మ్యాచ్ ల్లో తమ జట్టుకు కెప్టెన్ గానూ వ్యవహరించాడు. 104 టెస్టుల్లో 8181 పరుగులు చేశాడు. ఇక 136 వన్డేల్లో 4440 రన్స్ , అలాగే 37 టీ20ల్లో 1176 పరుగులు నమోదు చేశాడు. ఓవరాల్‌గా ఇంటర్నేషనల్ కెరీర్ లో 32 సెంచరీలు (23 టెస్టు, 9 వన్డే) సాధించాడు. ఇక పలు కారణాల వల్ల 2014లో అనూహ్యంగా కెరీర్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com